Pubilshed from Tirupathi

PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




తిరుపతి TIRUPATHI | సంపుటి : 01 | సంచిక : 239 | శనివారం | మే 16, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 01 | Issue No : 239 | Saturday | 16 MAY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## సర్ ఆర్థర్ కాటన్ జయంతి

» వైఎస్.జగన్ నివాళి

ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి (గుంటూరు) : నేడు సర్ ఆర్థర్ కాటన్ జయంతిని పురస్కరించుకొని ... వైసిపి అధినేత వైఎస్ జగన్.. సర్ ఆర్థర్ కాటన్‌కు నివాళి అర్పించారు. ఈ క్రమంలో వ్యవసాయ, నీటిపారుదల రంగానికి ఆయన చేసిన కృషిని ఎప్పటికీ మరువలేమని కొనియాడారు. 'గోదావరి జిల్లాలు నేడు పచ్చని పంట పొలాలతో అలరారుతున్నాయంటే అందుకు కారణం సర్ ఆర్థర్ కాటన్.

- మిగతా 2లో..

## రాయలసీమ నుంచే 5వ జనరేషన్

# ఫైటర్ జెట్లు



### ఆత్మనిర్భర్ లక్ష్యంలో ఆమ్కా ప్రాజెక్టు ముందడుగు

- 36 రోజుల్లో జెట్ స్పీడ్ లో ఈ ప్రాజెక్టుకు అనుమతులు
- ప్రధాని మోదీ ఇచ్చిన పొదుపు ఉద్యమానికి ఏపీ సారధ్యం
- త్వరలో బంగారం ఉత్పత్తికి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్
- కేంద్ర మంత్రి రాజ్ నాథ్‌సింగ్‌తో కలిసి ఆమ్కా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు
- ఏపీ అంటే అడ్వాన్స్‌ప్రదేశ్ : రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కితాబు

2 లో

ప్రజాభూమి ప్రతినిధి,పుట్టపర్తి : అడ్వాన్స్ మీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ ప్రాజెక్టు సహా వివిధ డిఫెన్సు యూనిట్లతో దేశానికి రక్షణ కవచంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ ఆధ్వర్యంలోని ఆమ్కా ప్రాజెక్టుతో ప్రధాని మోదీ ఆశిస్తున్న ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని సాధించే అవకాశం ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ఆమ్కా ప్రాజెక్టు సహా ఇతర రక్షణ రంగ ప్రాజెక్టులకు కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. డీఆర్డీఓలో భాగమైన ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ ఆధ్వర్యంలోని అడ్వాన్స్ మీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్, ఫ్లైట్ టెస్టింగ్ ప్రాజెక్టు శిలాఫలకాన్ని ఇరువురు నేతలు ఆవిష్కరించారు.

త్రివిధ దళాలకు రక్షణ ఉత్పత్తులను తయారు చేయనున్న కల్యాణీ స్ట్రాటజిక్ సిస్టమ్స్ ఆధ్వర్యంలోని ఆగ్నేయాస్త్ర ఎనర్జిటిక్స్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్, హెచ్ఎఫ్ సీఎల్ ప్రాజెక్టుల శిలాఫలకాలను కేంద్ర మంత్రితో కలిసి సీఎం ప్రారంభించారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లులోని డ్రోన్ సిటీలో ఏర్పాటు కానున్న 5 డ్రోన్ తయారీ, టెక్నాలజీ కంపెనీలను కూడా వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."సత్యసాయి బాబా బోధనలతో ఈ ప్రాంతం నుంచి విశ్వ శాంతికి బాటలు పడ్డాయి. ఇప్పుడు పుట్టపర్తిలో ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఏజెనీ



## ఆత్మహత్యలు కావు.. వ్యవస్థలు చేసిన హత్యలు

- నీట్ విద్యార్థుల ఆత్మహత్యపై రాహుల్ ఆందోళన
- ప్రభుత్వం ఎప్పుడు కళ్లు తెరుస్తుందని ప్రశ్న

న్యూఢిల్లీ : నీట్ పరీక్షల రద్దుతో ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థులవి వ్యవస్థలు చేసిన హత్యలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నీట్ పరీక్షలకు సంబంధించిన ఆత్మహత్య ఘటనలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల కుంభకోణాలు, అవినీతి కారణంగా విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతోందని ఆరోపించారు. సోషల్ మీడియా వేదికగా రాహుల్ గాంధీ పోస్టు పెట్టారు. లఖింపూర్ ఖేరీకి చెందిన 22 ఏళ్ల హృతిక్ మిశ్రా చివరిసారిగా 'నేను ఇకపై పోటీ పరీక్షలు రాయను' అని చెప్పిన మాటలను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ భావోద్వేగానికి గురయ్యారు.

2 పేజీలో..



## మే 26నే కేరళకు రుతుపవనాలు !

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా భానుడి భగభగలకు, తీవ్రమైన ఎండలతో అల్లాడుతున్న ప్రజలకు భారత వాతావరణ శాఖ (ఐఎండి)చల్లని కబురు అందించింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముం దస్తుగానే దేశాన్ని పలకరిం చనున్నట్లు శు క్రవారం ఒక ప్రకటనలో వెల్లడిం చింది. మే 26వ తేదీన రుతుపవ నాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది.

వివరాలు 2లో..

## ఉన్నత విద్యారంగం బలోపేతానికి చర్యలు



- యూనివర్సిటీల్లో 1,523 ఫ్యాకల్టీ పోస్టులు భర్తీ
- విద్యాశాఖ మంత్రి నారాలోకేశ్ వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యారంగం బలోపేతానికి ప్రభుత్వం మరో ముందడుగు వేస్తుందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు.

రాష్ట్రంలోని 19 యూనివర్సిటీలు, ఆర్జీయూకేటీ వర్సిటీల్లో 1,523 ఫ్యాకల్టీ పోస్టులు భర్తీ చేయనున్నట్లు ఆయన వివరించారు. అందుకు సంబంధించిన నియామకాల నోటిఫికేషన్ ఈ రోజు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు 1,020.. అసోసియేట్ ప్రొఫెసర్లు 334 పోస్టులు.. ప్రొఫెసర్లు 63, లెక్చరర్లు 104 సహా 279 బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేస్తున్నట్లు వివరించారు. ఈ నియామకాల్లో కాంట్రాక్ట్ ఫ్యాకల్టీకి అదనపు వెయిటేజ్ వర్తింప చేస్తామని లోకేశ్ తెలిపారు. మే 18వ తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు.

2 పేజీలో..

## గ్లోబల్ డిఫెన్స్ మ్యాప్‌లో ఏపీ.. పవన్ కల్యాణ్ ప్రశంసలు



- పుట్టపర్తిలో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమకు శంకుస్థాపన
- చారిత్రాత్మక ఘట్టమన్న పవన్ కల్యాణ్
- పారిశ్రామికంగా ఏపీ వేగంగా అభివృద్ధి చెందుతోందని వ్యాఖ్య

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ డిఫెన్స్ మ్యాప్‌లో నిలిపే దిశగా రూ. 15,803 కోట్ల భారీ పెట్టుబడితో కూటమి ప్రభుత్వం చేపట్టిన మెగా ప్రాజెక్టులపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఏపీ పారిశ్రామిక చరిత్రలోనే ఇదొక చారిత్రాత్మక ఘట్టమని ఆయన అభివర్ణించారు.

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో 650 ఎకరాల్లో ఏర్పాటు కాబోతున్న 'ఎయిర్‌క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్ అండ్ ఫ్లైట్ టెస్ట్ సెంటర్' దేశ రక్షణలో కీలకం కానుంది. స్వదేశీ సాంకేతికతతో తయారవుతున్న ఐదో తరం స్టెల్త్ యుద్ధ విమానం 'ఆమ్కా' ప్రాజెక్టులో ఏపీ భాగస్వామ్యం

2 పేజీలో..



## అంతర్జాతీయ సమస్యలపై ఇరువురు నేతల విస్తృత చర్చలు

బీజింగ్ : చైనా అధ్యక్షుడు జిన్ పింగ్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరు దేశాలకు, అంతర్జాతీయంగా ప్రధాన అంశాలపై విస్తృతంగా చర్చలు జరిపారని, ఉమ్మడి అవగాహనకు వచ్చారని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు రోజుల పర్యటన కోసం ట్రంప్ బుధవారం చైనా చేరుకున్న సంగతి తెలిసిందే. గురువారం ఆయన జిన్ పింగ్ తో రెండు సార్లు సమావేశమై పలు ద్వైపాక్షిక, అంతర్జాతీయ సమస్యలపై చర్చించారని అన్నారు. రానున్న మూడేళ్లు, ఆ తర్వాత ద్వైపాక్షిక సంబంధాలకు వ్యూహాత్మక మార్గదర్శకత్వం అందించడానికి, వ్యూహాత్మక స్థిరత్వంతో కూడిన నిర్మాణాత్మక

- మిగతా 2లో..

## 2034 వరకు నేనే ముఖ్యమంత్రిని

### ఆ తరవాత జాతీయ రాజకీయాల్లోకి వెళతా

- రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తా
- రాహుల్ తరవాత సెకండ్ ప్లేస్ ఆక్రమిస్తా
- సిఎం రేవంత్ రెడ్డి మరోమార్ సంచలన వ్యాఖ్యలు



ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ : తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 2034లో రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించి జాతీయ రాజకీయాల్లోకి వెళ్తానని చెప్పారు. అప్పటి వరకు తానే సీఎంగా ఉంటానన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే తన లక్ష్యమని చెప్పారు. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లి రాహుల్ తర్వాతి స్థానంలో ఉంటానని వ్యాఖ్యానించారు.

దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే రాహుల్ గాంధీ లక్ష్యమన్నారు. ఆయనకు ప్రధాని కావాలనే కోరిక లేదని.. ఆ పదవికి పోటీ పడాలని తాను ఒప్పించానని రేవంత్ చెప్పారు. గాంధీ కుటుంబానికి దేశం పట్ల విశ్వాసం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తనకు చాలా చొరవ ఉందని పేర్కొన్నారు. తన గీత తాను దాటనని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ వేదికగా సీఎం మాట్లాడారు. టీడీపీలో పదేళ్లు పనిచేశానని.. సీఎం చంద్రబాబు ఇప్పటికి తనను గౌరవిస్తారని ప్రస్తావించారు.

- మిగతా 2లో..



# రాయలసీమ నుంచే 5వ జనరేషన్ ఫైటర్ జెట్లు

...ఆధ్వర్యంలో అడ్వాన్స్డ్ మీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ ప్రాజెక్టు రావటం ఎంతో కీలకంగా మారింది. దేశం గర్వించే వ్యూహాత్మకమైన రక్షణ కేంద్రంగా పుట్టపర్తి మారుతుంది. ఆమ్కా ప్రాజెక్టుతో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యసాధనలో ఏపీ ముఖ్యపాత్ర పోషిస్తుంది. భారత రక్షణ రంగాన్ని ఆధునీకరించటంతో పాటు బలోపేతం చేయటంపై ప్రధాని దృష్టి సారించారు. ఆధునిక తరం స్టెల్త్ యుద్ధ విమానాలను తయారు చేసేలా ఇలాంటి ప్రాజెక్టు ఏర్పాటు అవుతోంది. భారత రక్షణ శక్తిని ప్రపంచానికి చాటటంలో ఆపరేషన్ సింధూర్ ఓ ప్రత్యక్ష ఉదాహరణ. ఆపరేషన్ సింధూర్ లో వినియోగించిన డ్రోన్లు ఏపీలోనే తయారై, టెస్ట్ చేశారు. ఇలాంటి ప్రాజెక్టును ఏపీకి కేటాయించినందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ధన్యవాదాలు. రూ.15 వేల కోట్లకు పైగా పెట్టుబడితో 7,500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రాజెక్టు వస్తుంది. ఫైటర్ జెట్ ఇంటిగ్రేషన్ తో పాటు ఫ్లైట్ టెస్టింగ్ కేంద్రంగా పుట్టపర్తి మారుతుంది. అత్యంత వేగంగా ఈ ప్రాజెక్టును సాకారం చేయటంలో రక్షణ శాఖ, కేంద్ర ప్రభుత్వ సహకారం అందించాయి." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**రోజుల వ్యవధిలోనే అమ్కా ప్రాజెక్టు సాకారం**

"కేవలం 36 రోజుల్లోనే ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయగలిగామని.. జెట్ స్పీడ్‌తో అనుమతులిచ్చామని సీఎం వివరించారు. ఏరోస్పేస్ రంగంలో కీలకమైన ఈ ప్రాజెక్టుతో పాటు మరికొన్ని డిఫెన్సు ప్రాజెక్టులు కూడా వస్తున్నాయి. భారత్ ఫోర్జ్, హెచ్ఎఫ్ సీఎల్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్, కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీలకు శంకుస్థాపన చేశాం. ఇటీవల యుద్ధాల్లో డ్రోన్లే కీలకంగా మారాయి. వ్యవసాయం నుంచి చాలా రంగాల్లో డ్రోన్ల వినియోగం పెరిగింది. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేసి ఉత్పత్తి చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. శ్రీహరికోట అంతరిక్ష శక్తి, నాగాయలంకలో క్షిపణిశక్తి, పుట్టపర్తి రక్షణ శక్తి, విశాఖ నుంచి నౌకాదళ శక్తితో మొత్తం దేశానికే రక్షణ కవచంగా ఏపీ నిలుస్తుంది. కూటమి అధికారంలోకి వచ్చాకే రాయలసీమకు నీరిచ్చి లక్ష కోట్లతో హార్టికల్చర్ హబ్ గా మారుస్తున్నాం. రాయలసీమలో ఇనుప ఖనిజం, సున్నపురాయి లాంటి ఖనిజ వనరుల్ని సమర్ధంగా వినియోగించుకుంటాం. కడప స్టీల్ ప్లాంటు 2027 డిసెంబరు నాటికి పూర్తి చేస్తాం. స్టీల్, సిమెంట్ ప్లాంట్లు, సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు సీమ కేంద్రంగా మారుతుంది. డిఫెన్స్, స్పేస్ , ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్ లాంటి పరిశ్రమలతో రాయలసీమ రతనాల సీమగా మారుస్తాం. కొప్పర్తి పారిశ్రామిక నోడ్ ఎలక్ట్రానిక్స్ తయారీ హబ్‌గా మారుతుంది. తిరుపతిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ ప్లాంట్, శ్రీహరి కోట సమీపంలో స్పేస్ సిటీ ఏర్పాటు చేస్తాం. కియా పరిశ్రమ ఏటా 18 లక్షల కార్లు తయారు చేస్తోంది. కరవు సీమలో తయారైన కార్లు 80 దేశాల్లో తిరుగుతున్నాయి. రాయలసీమలోని ఆర్డీటీ సంస్థకు విదేశీ విరాళాల విషయంలో సమస్య ఉత్పన్నం అయితే కేంద్రంతో మాట్లాడి మంత్రి లోకేష్ ఆ సమస్యను పరిష్కరించారని" సీఎం వెల్లడించారు.

**గతంలో కేజీఎఫ్ ఇప్పుడు జేజీఎఫ్** : "త్వరలో కర్నూలు జిల్లా జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్ నుంచి బంగారం ఉత్పత్తి జరుగుతుంది. జీ+ఖీలో ఈ ఏడాది 600 కేజీల బంగారం ఉత్పత్తి అవుతుంది. రెండో ఏడాది 1,500 కిలోల బంగారం తయారవుతుంది. రానున్న రోజుల్లో బంగారం ఉత్పత్తికి ఏపీ కీలకంగా మారుతుంది. సమర్ధవంతమైన నీటి నిర్వహణతో జలాశయాలు నీటితో కళకళలాడుతున్నాయి. అభివృద్ధిని బుల్లెట్ స్పీడ్ తో తీసుకెళ్తున్నాం. అవకాశాలు తెచ్చే బాధ్యత మాది. వాటిని అందిపుచ్చుకునే బాధ్యత యువతది. గత పాలనలో విధ్వంసం చేశారు. పరిశ్రమలు తరిమేశారు. సాగునీటి రంగాన్ని నిర్లక్ష్యం చేశారు.

సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో మళ్లీ ఏపీ బ్రాండ్ ను పునరుద్ధరించాం. 23 నెలల్లో 23 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. వీటివల్ల 24 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. యువతకు ఇక్కడే ఉద్యోగాలు రావాలి, ఇతరులకూ ఇక్కడే ఉపాధి కల్పించేలా పరిశ్రమలు వస్తున్నాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ లాంటి ప్రాజెక్టులు వచ్చాయి. రిలయన్స్, బీపీసీఎల్ లాంటి ప్రాజెక్టులు వస్తాయి.

విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రంగా మూడు ఎకనామిక్ రీజియన్లలో పెట్టుబడులు వస్తాయి. చిప్ నుంచి షిప్ వరకూ మన దేశంలోనే తయారు కావాలని ప్రధాని మోదీ పిలుపు ఇచ్చారు.

ఏపీలో డిజైన్ చేయండి, పెట్టుబడులు పెట్టండి, ఉత్పత్తులు తయారు చేయండి అని పారిశ్రామిక వేత్తల్ని కోరుతున్నాను. పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా ఏపీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం... వేగంగా అనుమతులు ఇస్తున్నాం. దేశానికి తిరుగులేని శక్తిగా రాయలసీమ, ఆంధ్రప్రదేశ్ తయారవుతాయి." అని ముఖ్యమంత్రి వివరించారు.

**నాదేశం- నాబాధ్యత** : "పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావం మనపై కూడా పడిందని...ఇంధనం, బంగారం కొనుగోలుతో విదేశీ మారక నిల్వలు తరిగిపోతున్నాయని సీఎం అన్నారు. దేశానికి ఆర్ధిక భద్రత కూడా అత్యంత కీలకమని..ఇతర దేశాలు కూడా పొదుపు చర్యలు చేపట్టాయని తెలిపారు. ప్రధాని మోదీ ఇచ్చిన 7 అంశాలను ఆచరిద్దాం. పొదుపు చర్యల్లో భాగంగా కాన్వాయ్ లో వాహనాల సంఖ్యను తగ్గించుకున్నాం. దీనిపై ఓ కార్యాచరణను కూడా తీసుకువచ్చాం. వర్క్ ఫ్రమ్ హోమ్ లాంటి అంశాలను అమల్లోకి తీసుకు రావాలని కోరుతున్నాను. ప్రతీ భారతీయుడూ ప్రస్తుత సవాళ్లను అవకాశాలుగా మలచుకోవాలి. ప్రధాని మోదీ ఇచ్చిన పొదుపు ఉద్యమానికి ఏపీ సారధ్యం వహించాలని" ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

**ఏపీ ఇక అడ్వాన్స్ డ్ ప్రదేశ్- రాజ్ నాథ్ సింగ్** : ఆమ్కా ప్రాజెక్టు ఏపీ సహా దేశ రక్షణలో ఓ చారిత్రాత్మక అధ్యాయాన్ని జోడిస్తోందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గూగుల్ లాంటి ఐటీ దిగ్గజ కంపెనీలతో పాటు రక్షణ రంగ పరిశ్రమల్ని ఆకర్షిస్తున్న ఏపీ పేరు అడ్వాన్స్డ్ ప్రదేశ్ అని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. 5 జనరేషన్ ఆధునిక స్టెల్త్ యుద్ధ విమానాల్ని తయారు చేస్తున్న రాయలసీమను మిలటరీ ఇండస్ట్రియల్ కాంప్లెక్సుగా అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. రూ.15 వేల కోట్ల విలువైన పెట్టుబడితో ఎయిర్ క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్ తో పాటు ఆధునిక ఫ్లైట్ టెస్టింగ్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేస్తున్నామని ఇలాంటి ఫ్లైట్ టెస్టింగ్ కేంద్రాలు కేవలం కొద్దిదేశాల వద్ద మాత్రమే ఉన్నాయని.. ఇప్పుడు భారత్ కూడా ఆ సరసన చేరిందని అన్నారు. అమ్కా ప్రాజెక్టుతో తయారైన ఆధునిక యుద్ధ విమానాలు మన రక్షణ శక్తిని చాటేలా మన గగనశక్తిని చాటేలా పుట్టపర్తి నుంచి టేకాఫ్ అవుతాయని కేంద్ర మంత్రి వివరించారు. ఆ తరహా యుద్ధ విమానాలను పుట్టపర్తి నుంచి తయారు చేయబోతున్నామని తెలిపారు. భారత్ డైనమిక్స్ లిమిటెడ్ కూడా రూ.480 కోట్లతో ఆధునిక అటానమస్ అండర్ వాటర్ వ్యవస్థలను, టార్పెడోలను ఉత్పత్తి చేస్తుందన్నారు. ఇప్పటి వరకూ దిగుమతి చేసుకుంటున్న చాలా పరికరాలను కూడా స్వదేశీయంగా తయారు చేసుకోగలమని చెప్పారు.

**7 సంస్థలతో ఒప్పందాలు :**

అంతకు ముందు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, సీఎం చంద్రబాబు సమక్షంలో 7 సంస్థలు ఎంఓయూలు కుదుర్చుకున్నాయి. రూ. 4460 కోట్ల పెట్టుబడులు, 6400 మందికి ఉద్యోగాలు కల్పించేలా ఈ ఒప్పందాలు కుదిరాయి. భారత్ ఫోర్జ్, రఘువంశీ మెషీన్ టూల్స్ , సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ , ఎన్ఐబీఈ గ్రూప్, పీఎంటీ డిఫెన్స్, చక్రవ్యూహ్ డైనమిక్స్ , ఇండస్ బ్రిడ్జ్ వెంచర్స్ సంస్థలు ఈ ఎంఓయూలు కుదుర్చుకున్నాయి. శంకుస్థాపన కార్యక్రమానికి ముందు ఆమ్కా ప్రాజెక్టులో నిర్మితం కానున్న అడ్వాన్స్డ్ మీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ నమూనాతో పాటు భారత్ డైనమిక్స్ సహా వేర్వేరు సంస్థలు ఏర్పాటు చేసిన మిస్సైళ్లు, హ్యాండ్ గ్రెనేడ్ లు, టార్పెడో నమూనాలు, ఆధునిక తుపాకుల ప్రదర్శనను కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో కలిసి సీఎం తిలకించారు. శంకుస్థాపనల కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడు, మంత్రులు టీజీ భరత్, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్య ప్రసాద్, సవిత, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఏపీ సలహాదారు సతీష్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## సంపాదకీయం

### ట్రంప్ కుంపటితో ఆర్ధిక రంగం కుదేలు !

ఇరాన్‌పై దాడితో ప్రపంచ దేశాలను ప్రమాదంలో పడేసిన ట్రంప్ ఇంకా మేల్కొనలేదు. తనవల్ల ప్రపంచం అతలాకుతలం అయ్యిందే అన్న కించిత్ చింతన కూడా కానరావడం లేదు. పైపెచ్చు..ఇరాన్‌ను భూమండలం మీద లేకుండా చేస్తామని కూడా ప్రకటించారు. ఇరాన్ సంగతి ఎలా ఉన్నా...భారత్ లాంటి దేశాలు చమురు ధరలతో విలవిల్లాడుతున్నాయి. ఆర్థిక సంక్షోభం తప్పేట్లుగా లేదు. చమురు రవాణా ఆగిపోవడంతో పాటు, ముడి చమురు ధరలు పెరగడంతో నానాయాతన పడాల్సి వస్తోంది. తాజాగా భారత్‌లో పెట్రో, డీజిల్ ధరలు పెరిగాయి. ఈ పెరుగుదల ఒక్క ఇంధనంపైనే ఉండదు. ఇకనుంచి అన్నిరంగాల పై దీని ప్రభావం పడుతుంది. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతాయి. విమానయాన రంగం ఇప్పటికే గగనకుసుమమైంది. ఇది మరింత ప్రమాదంలో పడనుంది. వెరసి సామాన్యుల బతుకులు భారం కానున్నాయి. పొదుపు మంత్రం ప్రకటించిన ప్రధాని మోదీ కాన్వాయ్‌లను తగ్గించారే తప్ప, అసలు పొదుపు విషయంలో మాట్లాడడం లేదు. దేశంలో ప్రజాప్రతినిధుల దుబారాను తగ్గించే ప్రయత్నాలపై ఎవ్వరు కూడా మాట్లాడడం లేదు. దీనికితో తోడు ఈ సంక్షోభం దృష్ట్యా ఐటి కంపెనీల్లో ఉద్యోగాల కోతలు మొదలయ్యాయి. రిక్రూట్‌మెంట్లు తగ్గాయి. ప్రధాని మోదీ ఇచ్చిన వర్క్‌ఫ్రమ్ హోమ్ విధానం అమలు సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. కరోనా సమయంలో విధిలేక ఆఫీసులు మూసుకున్న ఐటి కంపెనీలు ఇప్పడు ఉద్యోగులను వర్క్‌ఫ్రమ్ హోమ్‌కు పరిమితం చేయదల్చుకోలేదు. దేశంలో పెరుగుతున్న ఇంధన వినియోగాన్ని తగ్గించి, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక కీలక ప్రతిపాదనను ముందుకు తీసుకువచ్చారు. ఉద్యోగులు వీలైనంత వరకు ఇంటి నుండే పని చేసే విధానాన్ని పాటించాలని ఆయన సూచించారు. ఈ నేపథ్యంలో, దేశీయ ఐటీ హబ్‌లలో ఒకటైన హైదరాబాద్‌పై ఈ నిర్ణయం ఎలాంటి ప్రభావం చూపుతుందనే అంశంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం సుమారు 9 లక్షల మంది ఐటీ ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిలో మెజారిటీ ఉద్యోగులు తమ కార్యాలయాలకు చేరుకోవడానికి ప్రతిరోజూ సగటున 50 కిలోమీటర్ల మేర ప్రయాణిస్తున్నారు. ఈ సుదీర్ఘ ప్రయాణం వల్ల అటు ట్రాఫిక్ సమస్యలు పెరగడమే కాకుండా, భారీగా ఇంధనం ఖర్చవుతోంది. ప్రధాని సూచన మేరకు వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని అమలు చేస్తే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. హైదరాబాద్ ఐటీ రంగంలో ఈ విధానం వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలపై ప్రాథమిక అంచనాలు వెలువడ్డాయి. నగరంలోని మొత్తం ఐటీ ఉద్యోగులలో కనీసం సగం మంది, అంటే సుమారు 4.5 లక్షల మంది వారానికి కేవలం మూడు రోజులు ఇంటి నుండి పని చేసినా అద్భుతమైన ఫలితాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల నెలకు దాదాపు 140 కోట్ల రూపాయల విలువైన ఇంధనం ఆదా అయ్యే అవకాశం ఉందని అంచనా. ఇది దేశీయ ఆర్థిక వ్యవస్థకు పెద్ద ఊరటనిస్తుందని భావిస్తున్నారు. ఇలా ఒక్కో నగరాన్ని తీసుకుంటే గణనీయమైన మార్పులు ఉంటాయని అంటున్నారు. కోవిడ్ సమయంలో వర్క్ ఫ్రమ్ హోమ్ విధానం విజయవంతంగా అమలు జరిగినప్పటికీ, ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఐటీ కంపెనీలు ఈ విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయి. పెద్ద కంపెనీలు ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తుండగా, కొన్ని చిన్న స్థాయి సంస్థలు మాత్రం ఈ విధానం వల్ల తమ ఉత్పాదకత దెబ్బతింటుందని లేదా ఇతర నష్టాలు వస్తాయని ఆందోళన చెందుతున్నాయి. ప్రభుత్వం నుండి స్పష్టమైన మార్గదర్శకాలు వస్తే తప్ప ఈ విషయంలో క్లారిటీ వచ్చేలా లేదు. కేవలం వర్క్ ఫ్రమ్ హోమ్ మాత్రమే కాకుండా, పెట్రోల్ , డీజిల్ వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడం కూడా అత్యవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఇంటి నుండే పని చేయడం వల్ల ఇంధన దిగుమతులు తగ్గి, అంతర్జాతీయ మార్కెట్‌లో భారత రూపాయి విలువ పెరగడానికి తోడ్పడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు దేశ ఆర్థిక భవిష్యత్తుకు ఈ 'వర్క్ ఫ్రమ్ హోమ్' విధానం ఒక కీలక మలుపు కానుంది. ఇకపోతే ఆర్థిక సంక్షోభం కారణంగా అనేక ఐటి కంపెనీలు కుదింపు మోజులో పడ్డాయి. ఎడాపెడా ఉద్యోగులను తొలగిస్తున్నాయి. గత నెలలో ప్రపంచవ్యాప్తంగా 30,000 మంది ఉద్యోగులను తొలగించిన అంతర్జాతీయ టెక్నాలజీ కంపెనీ ఒరాకిల్.. తాజాగా మరో షాకిచ్చింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) వంటి పలు ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీల్లో క్యాంపస్ ప్లేస్‌మెంట్ పక్రియ ద్వారా విద్యార్థులకు జారీ చేసిన జాబ్ ఆఫర్ లెటర్లను, ప్రీ-ప్లేస్‌మెంట్ ఆఫర్ల (పీపీఓ)ను కంపెనీ రద్దు చేసింది. ఒరాకిల్ తాజా నిర్ణయంతో ప్రభావితమైన కాలేజీల్లో ఎన్ఐటీ వరంగల్, వీఎన్ఐటీ నాగ్‌పూర్, ఐఐటీ హైదరాబాద్, ఐఐటీ రూర్కీ, ఐఐటీ బీహెచ్‌యూ కూడా ఉన్నాయి. ఆఫర్ లెటర్ల రద్దు విషయాన్ని కంపెనీ ఈ వారంలోనే విద్యార్థులకు వెల్లడించింది. దాంతో వారు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఎందుకంటే, చాలావరకు ఇంజనీరింగ్ కాలేజీలు ప్రాంగణ నియామకాల విషయంలో ఒక విద్యార్థి- ఒక ఉద్యోగం విధానాన్ని అనుసరిస్తున్నాయి. అంటే, క్యాంపస్ రిక్రూట్‌మెంట్ పక్రియలో ఒక కంపెనీ నుంచి జాబ్ ఆఫర్ అందుకున్న విద్యార్థికి ఇతర కంపెనీల ఆఫర్లను దక్కించుకునే అవకాశం ఉండదు. దాంతో ఒరాకిల్ ఆఫర్ కోల్పోయిన వారిప్పుడు కొత్త ఉద్యోగం కోసం అన్వేషించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అమెరికన్ టెక్నాలజీ దిగ్గజాల్లో ఒకటైన సిస్కో కూడా భారీగా ఉద్యోగాల కోతకు సిద్ధమైంది. వ్యాపార పునర్వ్యవస్థీకరణలో భాగంగా సిబ్బంది సంఖ్యను దాదాపు 4,000 మేర తగ్గించుకునే ఆలోచనలో ఉన్నట్లు సంస్థ ప్రకటించింది. ఈ విషయాన్ని ప్రభావిత సిబ్బందికి నేరుగా తెలియజేయడం జరుగుతుందని కంపెనీ పేర్కొంది. సిస్కో కూడా తన పెట్టుబడులను కృత్రిమ మేధ (ఏఐ)తో పాటు వేగంగా వృద్ధి చెందుతున్న ఇతర విభాగాల వైపు పెట్టుబడులను మళ్లించే ప్రయత్నాల్లో ఉంది. మైక్రోసాఫ్ట్‌పరమైన వృత్తి నిపుణుల సోషల్ నెట్‌వర్కింగ్ ఎ÷-లాట్‌ఫామ్ లింక్డ్ఇన్ సైతం ఉద్యోగులను తగ్గించుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలిసింది. వృద్ధి చెందుతున్న విభాగాలపై దృష్టిపెట్టేందుకు సిబ్బంది పునర్వ్యవస్థీకరించాలను కుంటున్న కంపెనీ.. అందులో భాగంగా 5 శాతం ఉద్యోగాలకు కోత పెట్టాలనుకుంటోందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. లింక్డ్ఇన్‌లో ప్రపంచవ్యాప్తంగా 17,500 ఉద్యోగులు పనిచేస్తున్నారు. మొత్తంగా ట్రంప్ పెట్టిన కుంపటి ఇప్పట్లో చల్లారేలా లేదు. ప్రపంచ ఆర్థిక స్థితిని ఎంతగా దిగజారుస్తుందో ఇప్పడే చెప్పలేం. భారత్ ఆర్థిక వ్యవస్థపై మాత్రం తీవ్ర ప్రభావం పడడం ఖాయమని చెప్పవచ్చు.

## ఆత్మహత్యలు కావు.. వ్యవస్థలు చేసిన హత్యలు

మూడోసారి నీట్ పరీక్ష రాస్తున్న హృతిక్, పరీక్ష రద్దు కావడంతో తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడని పేర్కొన్నారు. అలాగే ఉనీజీలో కూడా నీట్ పరీక్ష రాసిన మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తుచేశారు. ఈ ఘటనలు కేవలం ఆత్మహత్యలు కావని, అవినీతి వ్యవస్థ చేసిన హత్యలని రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పరీక్ష చేతిలో విద్యార్థులు ఓడిపోలేదు.. అవినీతి వ్యవస్థ చేతిలో బలయ్యారని అన్నారు. 2015 నుంచి 2026 వరకు దేశవ్యాప్తంగా 148 పరీక్షల కుంభకోణాలు వెలుగుచూశాయని ఆయన ఆరోపించారు. వాటిలో 87 పరీక్షలు రద్దయ్యాయని, దాదాపు 9 కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రభావితమైందని పేర్కొన్నారు. ఈ 148 కుంభకోణాల్లో కేవలం ఒక్కరికే శిక్ష పడిందని, సీబీఐ 17 కేసులు, ఈడీ 11 కేసులు నమోదు చేసినప్పటికీ ఎవరూ బాధ్యత వహించలేదని విమర్శించారు. ప్రత్యేకంగా నీట్, ఏఐపీఎంటీ మరియు ఇతర వైద్య ప్రవేశ పరీక్షల్లోనే 15 కుంభకోణాలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ వ్యవహారాల్లో బాధ్యులైన అధికారులు, మంత్రులు రాజీనామా చేయకపోవడం అత్యంత సిగ్గుచేటని అన్నారు. కొందరిని తొలగించినట్లు చూపించి, తిరిగి ఉన్నత పదవుల్లో నియమిస్తున్నారని ఆరోపించారు. మోసానికి సహకరించే వారికి బహుమతులు లభిస్తుండగా, పరీక్షలు రాసే పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు అంటూ



కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధి తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రధాని మోదీని ఉద్దేశించి, మీలో జవాబుదారీతనం మేల్కొనడానికి ఇంకా ఎంతమంది హృతిక్‌లు కావాలని ప్రశ్నించారు. విద్యార్థుల బాధ తన బాధ అని, వారి భవిష్యత్తును దోచుకున్న వారు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఎంత కాలం పట్టినా సరే, ఎవరినీ వదిలిపెట్టం. ఈ యుద్ధాన్ని మనం కలిసి పోరాడదాం.. మనం గెలుస్తాం అంటూ ధైర్యాన్ని ఇచ్చారు.

## మే 26నే కేరళకు రుతుపవనాలు !

సాధారణంగా ప్రతి ఏటా జూన్ 1వ తేదీన రుతుపవనాలు కేరళలోకి ప్రవేశిస్తాయి. అయితే ఈసారి అంతకంటే ముందే, అంటే మే 26నే ఇవి రానున్నట్లు వాతావరణ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. అయితే ఈ అంచనాకు నాలుగు రోజులు ముందు లేదా వెనుక (మే 22 నుంచి మే 30 మధ్య) రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు. కేరళలో ప్రవేశించిన అనంతరం ఇవి క్రమంగా ఉత్తరం వైపుగా కదులుతూ దేశవ్యాప్తంగా విస్తరిస్తాయి. దీంతో దేశంలో జూన్ నుంచి సెప్టెంబర్ వరకు కొనసాగే నైరుతి రుతుపవనాల (వర్షాకాలం) సీజన్ ప్రారంభమౌతుంది. గతేడాది మే 24న రుతుపవనాలు ప్రారంభమైన సంగతి తెలిసిందే.



## గ్లోబల్ డిఫెన్స్ మ్యాప్‌లో ఏపీ.. పవన్ కల్యాణ్ ప్రశంసలు

కావడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఇది ప్రధాని మోదీ 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి మరింత బలాన్ని చేకూరుస్తుందని తెలిపారు. ఈ భారీ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో సుమారు 7,500 మంది యువతకు హై-వాల్యూ టెక్నాలజీ రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. కేవలం విమానాల తయారీ మాత్రమే కాకుండా, రాష్ట్రంలో అత్యాధునిక 'డ్రోన్ ఎకోసిస్టమ్'ను అభివృద్ధి చేయడం ద్వారా డ్రోన్ టెక్నాలజీలో కూడా ఏపీ అగ్రగామిగా నిలవబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతోందని పవన్ కొనియాడారు. ఈ భారీ ప్రాజెక్టు ఏపీకి రావడానికి సహకరించిన ప్రధాని మోదీకి, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రక్షణ రంగంలో భారత్ బలోపేతం

**- ఏపీ ప్రధాన కేంద్రంగా మారుతోంది - ఎక్స్ వేదికగా చంద్రబాబు వెల్లడి**

**పుట్టపర్తి** :రాయలసీమ లక్ష్యాలను చేరడమే కాదని.. లక్ష్యాలను ఛేదిస్తోందంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రక్షణ రంగంలో భారత్ బలోపేతానికి ఏపీ ప్రధాన కేంద్రంగా మారుతోందని పేర్కొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం పోస్టు పెట్టారు. డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ చేపడుతున్న ప్రోగ్రామ్ ఫెసిలిటీ కేంద్రం రాయలసీమ అభివృద్ధిలో మరో కీలక మైలురాయి అని అభివర్ణించారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో కలిసి ఈరోజు ఏఎంసీఏ ప్రాజెక్టు శంకుస్థాపనకు హాజరయ్యానని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో స్వదేశీ రక్షణ సాంకేతికతల్లో భారత్ వేగంగా ముందుకు వెళ్తోందని ఉద్ఘాటించారు. స్టెల్త్ సిస్టమ్స్, అడ్వాన్స్‌డ్ అవియానిక్స్, సమగ్ర యుద్ధ విమాన సాంకేతికతలో ఏఎంసీఏ ప్రోగ్రామ్ కీలకమని వ్యాఖ్యానించారు. ఈరోజు రాయలసీమలో కీలక రక్షణ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశామని తెలిపారు. రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లో 9 అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నామని వెల్లడించారు. వ్యూహాత్మక తయారీ, ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఎదుగుతోందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## ఉన్నత విద్యారంగం బలోపేతానికి చర్యలు

మొదటి పేజీ తరువాయి

ఇది ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యారంగం బలోపేతానికి మరో ముందడుగు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 4,343 పోస్టులకు గాను ప్రస్తుతం 972 మంది మాత్రమే సేవలు అందిస్తున్నారని ఆయన సోదాహరణగా వివరించారు. అకడమిక్ ఎక్సలెన్స్, రీసెర్చ్, ఇన్నోవేషన్‌కు ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఎన్ఏఏసీ, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మెరుగుదల లక్ష్యంగా ఈ నియామకాలు చేపడుతున్నట్లు చెప్పారు. పారదర్శక, ప్రతిభ ఆధారంగా ఈ నియామక పక్రియ చేపడతామని వివరించారు. వివరాలను వెబ్‌సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని అభ్యర్థులకు మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. మరిన్ని వివరాలు అందులోనే ఉంటాయని మంత్రి నారా లోకేశ్ చెప్పారు. యువత భవిష్యత్తును తీర్చిదిద్దే అవకాశమిదేనని ఆయన అభివర్ణించారు. సమయ పాలనతో ఈ నియామకాలు పూర్తి చేస్తామని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఈ మేరకు మంత్రి లోకేశ్ తన ఎక్స్ ఖాతా వేదికగా వివరాలను వెల్లడించారు.

## సర్ ఆర్థర్ కాటన్ జయంతి

మొదటి పేజీ తరువాయి

సముద్రంలో కలిసిపోతున్న వరద నీటికి అడ్డుకట్ట వేసి రాజమహేంద్రవరం సమీపంలో ధవళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి.. లక్షల ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందించిన మహనీయుడు. వ్యవసాయ, నీటిపారుదల రంగానికి ఆయన చేసిన కృషిని ఎప్పటికీ మరువలేం అని' వైఎస్.జగన్ ట్విట్టర్ వేదికగా పోస్టు చేశారు.

## 2034 వరకు నేనే ముఖ్యమంత్రిని



పార్టీని వదిలిపెట్టిన తర్వాత నాయకుల మధ్య మంచి సంబంధాలు ఉండటం చాలా అరుదని తెలిపారు.. పార్టీని వదిలిపెట్టే సమయంలో విజయవాడకు వెళ్లి చంద్రబాబుకు చెప్పి వచ్చానని గుర్తుచేశారు.. కాంగ్రెస్‌ను దేశంలో అధికారంలోకి తేవాలని రాహుల్ గాంధీకి లక్ష్యం ఉందని...కాని ప్రధాని కావాలన్న లక్ష్యం లేదని స్పష్ట చేశారు. వికారాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని పదవి తీసుకోవాలని తానే రాహుల్ గాంధీకి చెప్పి ఒప్పించానని ప్రస్తావించారు. ఇప్పుడు జనం స్విగ్గి పాలిటిక్స్ కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్ధి రాహుల్ గాంధీనే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ముందు ప్రకటించి తర్వాత ఇండియా కూటమిని ఒప్పిస్తామని తెలిపారు. ఇండియా కూటమి తరుపున ఒక పాలసీ డాక్యుమెంటును తీసుకువచ్చి ప్రజలను తీర్పు ఇవ్వమని కోరతామని అన్నారు. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తారని చెప్పుకొచ్చారు.. 2034 వరకు తాను తెలంగాణలోనే ఉంటానని.. ఈ ప్రజల కోసమే పనిచేస్తానని తెలిపారు. పదిశాతం జీడీపీని తెలంగాణ దేశానికి ఇచ్చేలా పనిచేస్తానని స్పష్టం చేశారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రినని చెప్పుకొచ్చారు. 2034 తర్వాత తాను ముఖ్యమంత్రిగా ఉండనని.. తర్వాత తరానికి అవకాశం ఇస్తానని తెలిపారు. దేశానికి కూడా సేవలందిస్తా అని.. తన అనుభవాన్ని దేశం కోసం పంచుతానని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసిన తర్వాత.. ఆయన ఏ బాధ్యతలు అప్పగించిన తీసుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## అంతర్జాతీయ సమస్యలపై ఇరువురు నేతల విస్తృత చర్చలు

చైనా-అమెరికా సంబంధాన్ని నిర్మించాలనే నూతన దృక్పథాన్ని అంగీకరించారని అన్నారు. చైనా-అమెరికా సంబంధాల స్థిరమైన, పటిష్టమైన, సుస్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడానికి, అలాగే ప్రపంచ శాంతి, శ్రేయస్సు, పురోగతిని తీసుకురావడానికి ఇద్దరు అధ్యక్షులు ఒక అవగాహనకు వచ్చారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. గత అక్టోబర్ లో జరిగిన బుసాన్ సమావేశం అనంతరం ఇరువురు అధ్యక్షులు మొదటిసారిగా ముఖాముఖీ సమావేశమవడం గమనార్హం. తొమ్మిదేళ్లలో అమెరికా అధ్యక్షుడు చైనాలో పర్యటించడం ఇదే మొదటిసారి అని ఆ ప్రకటన తెలిపింది.

# ఇంధన పొదుపులోనే దేశ ఆర్థిక భద్రత : మంత్రి కొల్లు రవీంద్ర






**నో వెహికిల్ డే లో భాగంగా సైకిల్‌పై ప్రజా దర్బార్కు విచ్చేసిన మంత్రి ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు పిలుపుతో కూటమి ప్రభుత్వం వినూత్న నిర్ణయం**

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన నో వెహికిల్ డే కార్యక్ర మంలో భాగంగా శుక్రవారం ఆయన మచిలీపట్నంలోని తన నివాసం నుండి తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి నాయకులు, కార్యకర్తలతో కలిసి సైకిల్‌పై చేరుకున్నారు. అనంతరం అక్కడ నుండి ఈ-సైకిల్‌పై ఆర్ అండ్ బీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి హాజర య్యారు. అంతర్జాతీయ పరిస్థితుల దృష్ట్యా ముందస్తు జాగ్రత్తలుఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, ఇరాన్-అమెరికా ఉద్రిక్తతల కారణంగా ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆయిల్ కొరత నెలకొందని గుర్తుచేశారు.ముందస్తు రక్షణ చర్యల్లో భాగంగానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతి ఒక్కరూ ఖర్చులు తగ్గించుకోవాలని, పెట్రోల్, డీజిల్, వంటనూనెల వినియో గాన్ని నియంత్రించాలని సూచించారు. దేశ ప్రయోజనాల కోసం బంగారం కొనుగోళ్లు, విదేశీ పర్యటనలను సైతం వాయిదా వేసుకోవాలని ప్రధాని కోరారు. అని మంత్రి తెలిపారు.ఆదర్శంగా నిలిచిన ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రిప్రధాని సూచనలను తూచా తప్ప కుండా పాటిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్ లు తమ కాన్వాయ్‌లను తగ్గించుకుని దేశానికి ఆదర్శంగా నిలిచారని మంత్రి కొనియాడారు. దేశ సౌభాగ్యం కోసం పొదుపు మంత్రం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ ప్రత్యామ్నాయంగా సైకిళ్లు, ఎలక్ట్రిక్ వాహనాలను వాడాలని సూచించారు.కీలక నిర్ణయాలు - మంత్రి పిలుపుప్రతి శుక్రవారం నో వెహికిల్ డే క్యాబినెట్ నిర్ణయం ప్రకారం ప్రతి శుక్రవారం వాహనాల వాడకాన్ని తగ్గించి సైకిళ్లు లేదా ఈ-వాహనాలను ప్రోత్సహించాలి.సోలార్ ఇంధనమే శరణ్యం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుండి సోలార్ వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించిందని, దీని ద్వారా ఇంధన ఖర్చులు భారీగా తగ్గుతాయని స్పష్టం చేశారు.నా దేశం - నా భద్రత ఇదే నినాదంతో ప్రతి పౌరుడు పెట్రోల్, డీజిల్, బంగారం వినియోగాన్ని తగ్గించు కుంటే విదేశీ మారక ద్రవ్యం నిల్వలను కాపాడుకోవచ్చని మంత్రి పేర్కొన్నారు. ప్రజా దర్బార్‌లో నేతలుఈ రోజు నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యవసరమైతే తప్ప కార్లను వాడకూడదని, సైకిల్ వినియోగాన్ని జీవనశైలిగా మార్చుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర సూచిం చారు. సైకిల్ తొక్కుతూ పార్టీ ఆఫీసుకు చేరుకున్న మంత్రి, అక్కడ ఏర్పాటు చేసిన 'ప్రజా దర్బార్'లో ప్రజల సమస్యలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని, అసీమ్ బేగ్ మరియు భారీ సంఖ్యలో టీడీపీ నాయకులు, కూటమి కార్యకర్తలు పాల్గొని మంత్రి వెంబడి సైకిల్ తొక్కుతూ ఉత్సాహంగా సాగారు.

# పెడన నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్

ప్రజాభూమి పెడన

ప్రజా దర్బార్‌లో ప్రజల వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ , జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పెడన నియోజకవర్గం తోటమూల పెడన ఫంక్షన్ హాల్ నందు ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ , మరియు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ , జిల్లా అధికారులులతో కలిసి ప్రజా దర్బార్ నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు తమ వ్యక్తిగత సమస్యలు, గ్రామీణాభివృద్ధి సంబంధిత అంశాలు మరియు ఇతర సమస్యలను నేరుగా ఎమ్మెల్యే మరియు కలెక్టర్ కి తెలియజేశారు. ప్రజలు తమ వినతి పత్రాలను అందజేయగా, కాగిత కృష్ణ ప్రసాద్ వాటిని సానుకూలంగా స్వీక రించి, సమస్యలను త్వరితంగా పరిష్కరించే దిశగా అధికారులను ఆదేశించారు. వేసవి నీటి సమస్యపై ప్రత్యేక దృష్టివేసవికాలం ఎండల తీవ్రతను





దృష్టిలో ఉంచు కొని, ఎక్కడా తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా అధికారులు ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచిం చారు. "ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా నీటి సరఫరా సజావుగా ఉండేలా చూడా లి. వేసవి ఎండలు మరింత తీవ్రమవుతున్న నేప థ్యంలో ఇది ముఖ్యమైన బాధ్యత" అని అయన అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.ప్రజా దర్బా ర్‌లో అధికారులు ఎమ్మెల్యే నిర్దేశాలను అమలు చేయడానికి సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా నాయకులకు చేర్చుకోవడం సాధ్యమవుతోందని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.కాగిత కృష్ణ ప్రసాద్ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధా న్య త ఇస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ ప్రజా దర్బార్ కూడా అయన ప్రజా సేవా తపనను మరోసారి ప్రతిబింబించింది.

# రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నంలో ఘనంగా 'ప్రజా దర్బార్' కార్యక్రమం.. అర్జీలు స్వీకరించిన మంత్రి**

**రూ. 2800 కోట్లతో మచిలీపట్నం–రేపల్లె రైల్వే లైన్ తొలి దశ పనులు**

**పారిశ్రామిక వేగం పుట్టపర్తిలో లక్ష కోట్లతో యుద్ధ విమానాల తయారీ కేంద్రం**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, పరిశ్రమల విస్తరణ, ఉద్యోగాల కల్పన మరియు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం శరవేగంగా ముందుకు సాగుతోందని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శుక్రవారం మచిలీపట్నంలోని బృందావన థియేటర్ పక్కన గల టీడీపీ కార్యాలయంలో ఆయన 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి భారీగా అర్జీలను స్వీకరించిన మంత్రి, వారి సమస్యలను ఓపిగ్గా ఆలకించి తగిన పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా పారిశ్రామిక ప్రగతి – 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యంఅనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.వివిధ జిల్లాల్లో రాబోతున్న కీలక ప్రాజెక్టులు:ఉత్తరాంధ్ర: పోర్టులు, హైవేలు, కొత్త ఎయిర్‌పోర్టుల అభివృద్ధి. అర్సెలర్ మిట్టల్, గూగుల్ డేటా సెంటర్స్, రేర్ ఎర్త్ మినరల్స్ ప్రాజెక్టులు.గోదావరి, కృష్ణా, గుంటూరు: భారీ ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలు.రాయలసీమ: హార్టికల్చర్, ఆటోమొబైల్ రంగాలు. (కియా, అపోలో టైర్స్ విస్తరణ)పుట్టపర్తి: రూ. లక్ష కోట్ల పెట్టుబడితో యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్ట్ (కేవలం 15 రోజుల్లోనే అన్ని అనుమతులు మంజూరు).అమరావతి: క్వాంటం కంప్యూటింగ్ ప్రణాళికలతో ప్రపంచ స్థాయి రాజధానిగా అభివృద్ధి.స్థానికంగా: మచిలీపట్నంలో పోర్టు, ఫిషింగ్ హార్బర్ పనుల వేగవంతం, పామర్రు, గుడివాడల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు.రూ. 2800 కోట్లతో మచిలీపట్నం–రేపల్లె రైల్వే ప్రాజెక్టు మచిలీపట్నం–రేపల్లె రైల్వే మార్గం గురించి మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి స్వయంగా చొరవ తీసుకుని మ్యాప్‌ను పరిశీలించారని చెప్పారు. తొలి దశలో రూ. 2,800 కోట్ల అంచనా వ్యయంతో రేపల్లె వరకు ట్రాక్ నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని, త్వరలోనే టెండర్లు పూర్తి కానున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టు భవిష్యత్తులో బాపట్ల, గుంటూరు మీదుగా హైదరాబాద్ వరకు విస్తరించే అవకాశం ఉందని వెల్లడించారు.

ప్రజలకు మంత్రి పిలుపు: "నా దేశం – నా భద్రత"ప్రస్తుత అంత ర్జాతీయ ఆర్థిక అనిశ్చితి, యుద్ధ వాతావరణం దృష్ట్యా ప్రజలందరూ పొదుపు చర్యలు పాటించాలని మంత్రి పిలుపునిచ్చారు.ఇంధన పొదుపు: పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గించి, సైకిళ్లు, ఎలక్ట్రిక్ వాహనాలు (EV) వాడాలి.గృహ వినియోగం: వంటనూనెల వినియోగం తగ్గించి, ఎలక్ట్రిక్ స్టౌలు, కుక్కర్లు వాడటం అలవాటు చేసుకోవాలి. బంగారం కొనుగోళ్లు: విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసేందుకు బంగారం కొనుగోళ్లలో నియంత్రణ పాటించాలి.సోలార్ రూఫ్‌టాప్: కరెంట్ ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రభుత్వం అందించే సబ్సిడీతో ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవాలి.ప్రజా దర్బార్‌లో వచ్చిన కొన్ని ముఖ్యమైన అర్జీలు:ఫ్లాట్ కేటాయింపు & దివ్యాంగ పింఛన్: హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన ఓగంటి శ్రీనివాస రావు తాను జి ప్లస్ త్రీ ఫ్లాట్ కోసం రూ. 25 వేలు చెల్లించానని, ఇంతవరకు ఫ్లాట్ రాలేదని, ఆ నగదు లేదా ఫ్లాట్ ఇప్పించాలని కోరారు. అలాగే, 62% అంగవైకల్యం ఉన్న తనకు దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని అర్జీ పెట్టారు.స్మశాన వాటిక ఆక్రమణల తొలగింపు: 29వ డివిజన్, చింతకుంట పాలెంకు చెందిన నల్లా నాగేశ్వరరావు స్థానిక స్మశాన వాటిక ఆక్రమణలను తొలగించి, చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని మంత్రికి విన్నవించారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:ఈ కార్యక్రమంలో తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, సహాయ కమిషనర్ గోపాలరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, గొర్రెపాటి గోపీచంద్, కాగిత వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు టౌన్ పార్టీ అధ్యక్షులు లోగిశెట్టి వెంకటస్వామి, ఇలియాజ్ పాషా, తలారి సోమశేఖర్, కే సుశీల, సుబ్రహ్మణ్యం మరియు పలువురు మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# జనాభా గణన కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి:కలెక్టర్ డీకే బాలాజీ

**పెదతుమ్మిడి గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**

**మండలంలో ఇంకా 6,000 కుటుంబాల గణన బాకీ..**

**ఐదు రోజుల్లో పూర్తి చేయాలని గడువు**

**కలెక్టర్‌ను ఘనంగా సత్కరించిన పెద్ద తుమ్మిడి గ్రామస్తులు**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

బంటుమిల్లి మండలంలో జనా భా గణన కార్యక్రమాన్ని అ త్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకు ని వేగవంతం చేయాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవా రం పెడన నియోజకవర్గ కేం ద్రంలో నిర్వహించిన 'మీకో సం' ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనంతరం ఆయన బంటుమిల్లి మండలంలో పర్యటించారు. ఇందులో భాగంగా పెదతుమ్మిడి గ్రామ సచివాలయాన్ని సందర్శించి, అక్కడ జనాభా గణన విధుల్లో ఉన్న అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండలంలో జనాభా గణన ప్రక్రియ ఎంతవరకు వచ్చింది, క్షేత్రస్థాయిలో ఎలాంటి పురోగతి ఉందనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈనెల 20 లోగా లక్ష్యాన్ని చేరాలి – సంయుక్త సంచాలకులు ప్రసన్న కుమార్: ఈ సమీక్షలో జనాభా గణన రాష్ట్ర సంయుక్త సంచాలకులు జి. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. బంటు మిల్లి మండలంలో మొత్తం 14 వేల కుటుంబాల జనాభా గణన చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 8,000 కుటుంబాల వివరాలు సేకరించామని వివరించారు. ఇంకా 6,000 కుటుంబాల గణన బాకీ ఉందన్నారు. ఇందుకోసం మండలంలో 83 మంది ఎన్యూమరేటర్లు పనిచేస్తున్నారని, ఈనెల 20వ తేదీలోగా నిర్ణీత లక్ష్యాన్ని పూర్తి చేయాల్సి ఉందని కలెక్టర్ కు వివరించారు.రోజుకు 20 ఇళ్లు.. ఐదు రోజుల్లో పూర్తి కావాలి: కలెక్టర్గణన తీరుపై కలెక్టర్ డీకే బాలాజీ అసంతృప్తి వ్యక్తం చేశారు. జనాభా గణన ప్రక్రియ చాలా నిదానంగా సాగుతోందని, ఇకనైనా వేగం పెంచాలని స్పష్టం చేశారు. అధికా రులు, ఎన్యూమరేటర్లు సమయపాలన పాటించాలని సూచిస్తూ.. ఏ ప్రాంత ప్రజలు ఏ సమ యంలో ఇళ్లలో అందుబాటులో ఉంటారో ముందే తెలుసుకుని, ఆయా సమ యాల్లో వెళ్లి వివరాలు సేకరించా లన్నారు. కుటుంబంలో అందరూ పనులకు వెళ్లకుండా ఎవరో ఒకరు ఉండేలా చూసుకుని వారి ద్వా రా ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రతి ఎన్యూమరేటర్ రోజుకు కనీసం 20 ఇళ్ల చొప్పున ప్రత్యేక దృష్టి సారించి, రాబోయే 5 రోజుల్లో (ఈనెల 20 లోగా) వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు.కలెక్టర్‌కు ఘన సత్కారం:గతంలో పెద్ద తుమ్మిడి గ్రామంలోని స్మశాన వాటిక అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, తక్షణ మే నిధులు, రహదారి పనులు మంజూరు చేయించినందుకు కృతజ్ఞతగా పెద్ద తుమ్మిడి గ్రామస్తులు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట బంటుమిల్లి తహసీల్దారు పూర్ణచంద్రరావు, ఎంపీడీవో శివప్రసాద్, జనాభా లెక్కల సూపర్వైజర్ నాగ లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ప్రభుత్వ పథకాల ప్రచారకర్త భువన రాజుతో పాటు పలువురు అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## "బడి పిలుస్తోంది".. విద్యా వెలుగుల చైతన్య రథయాత్ర

**ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థుల అడుగులు**




ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:"బడి పిలుస్తోంది" కార్యక్రమంలో భాగంగా విజయవాడ నియోజకవర్గంలో చైతన్య విద్యా రథయాత్రను ఘనంగా పశ్చిమ నియోజకవర్గంలో నిర్వహించారు. విద్యార్థుల్లో ప్రభుత్వ విద్యపై అవగాహన పెంపొందించి, ప్రభుత్వ పాఠశాలల్లో అధిక సంఖ్యలో ప్రవేశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ యాత్ర చేపట్టబడింది.ఉదయం 8 గంటలకు జీఎన్ఆర్ హైస్కూల్ నుంచి ప్రారంభమైన ఈ రథయాత్ర విద్యాధరపురం, కుమ్మరిపాలెం సెంటర్, డీఎస్ఎం హై స్కూల్, భవానిపురం, ఎస్ ఎం ఏకే హైస్కూల్, స్వాతి సెంటర్, ఊర్మిళా నగర్, చిట్టినగర్, మిల్క్ ప్రాజెక్ట్, కేఎల్ రావు నగర్, అన్నపూర్ణాదేవి పాఠశాల, కొత్తపేట ఎస్కేపీవీ హిందూ పాఠశాల, ఎంఏఎంసీ పాఠశాల మీదుగా గాంధీజీ పాఠశాల వరకు కొనసాగింది.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పొందడం విశేషంగా నిలిచింది. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన ఉచిత విద్య, ఆధునిక సౌకర్యాలు, మౌలిక వసతులు, విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలకు తెలియజేయడం ఈ యాత్ర ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.ఈ చైతన్య యాత్రలో విజయవాడ వెస్ట్ మండలంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్లు, సమగ్ర శిక్ష సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# మే 14 నుంచి 17 వరకు ప్రత్యేక వికెట్ కీపింగ్ మాస్టర్ శిక్షణ

**ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నార్త్ జోన్ అకాడమీ లో శిక్షణ ఆంధ్ర క్రికెటర్ అసోసియేషన్ కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు వెల్లడి**

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి



ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ( ఏ సి ఏ ) ఆధ్వర్యంలో మే 14 నుంచి 17 వరకు విజయనగరంలోని నార్త్ జోన్ అకాడమీలో నిర్వహించనున్న ప్రత్యేక వికెట్ కీపింగ్ మాస్టర్ క్లాస్‌కు మాజీ భారత వికెట్ కీపర్ కిరణ్ మోరే హాజరుకానుండటం రాష్ట్ర క్రికెట్ రంగానికి గర్వకారణమని రాజ్యసభ సభ్యులు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు తెలిపారు.వికెట్ కీపింగ్‌లో సాంకేతి క నైపుణ్యాలు, ఫిట్‌నెస్, మ్యాచ్ అవగాహన వంటి అంశాలపై ప్రత్యేకంగా మార్గదర్శకత్వం అందించనున్న ఈ మాస్టర్ క్లాస్ యువ క్రికెటర్ల ప్రతిభను మరింత మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషి స్తుందని సతీష్ బాబు అన్నారు.భారత క్రికెట్‌లో అపార అనుభవం కలిగిన కిరణ్ మోరే వంటి దిగ్గ జం నుంచి నేరుగా శిక్షణ పొందడం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సీనియర్, అండర్-23, అండర్-19, అండర్-16 ఆటగాళ్లకు మంచి అవకాశం అన్నారు.వికెట్ కీపింగ్‌లో సాంకేతిక నైపుణ్యాలు, ఫిట్‌నెస్, మ్యాచ్ అవగాహన వంటి అంశాలపై ప్రత్యేకంగా మార్గదర్శకత్వం అందించనున్న ఈ మాస్టర్ క్లాస్ యువ క్రికెటర్ల ప్రతిభను మరింత మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని సానా సతీష్ బాబు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ నుంచి మరింత మంది ప్రతిభావంతులైన క్రికెటర్లు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ఆంధ్ర క్రికెటర్ అసోసియేషన్ కట్టుబడి పనిచేస్తోందని ఆయన తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ వల్లభనేని బాలశౌరి, జనసేన నేత బండి రామకృష్ణ

**బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పి.వి. ఫణి కుమార్ నివాసంలో సందడి**



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పి.వి. ఫణి కుమార్ ప్రథమ పుత్రుడి వివాహం ఇటీవల వైభవంగా జరిగింది. ఈ నేపథ్యంలో శుక్రవారం మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, జనసేన పార్టీ మచిలీపట్నం ఇన్చార్జ్ బండి రామకృష్ణ, అలాగే ఇతర జనసేన పార్టీ ముఖ్య నాయకులు పి.వి. ఫణి కుమార్ నివాసానికి స్వయంగా విచ్చేశారు.ఈ సందర్భంగా వారు నూతన వధూవరులైన శరత్ - సాయి మౌనికలను కలిసి, వారిని శాలువాతో సత్కరించి, అభినందనలు తెలియజేస్తూ నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు.ఘన సత్కా రం తమ గృహానికి విచ్చేసిన ఎంపీ వల్లభనేని బాలశౌరిని ఫణి కుమార్ కుమారుడు శరత్ శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఫణి కుమార్ కుటుంబ సభ్యులు ఎంపీకి జ్ఞాపికను అందజేసి తమ కృతజ్ఞతలు నివేదించారు. కూటమి నాయకుల ఈ ఆత్మీయ కలయికతో పి.వి. ఫణి కుమార్ నివాసంలో పండుగ వాతావరణం నెల కొంది. గరికపాటి శివ, కొట్టె వెంకట్రావు, మాదివాడ రాము, గల్లా తిమోతి, సీనియర్ రిపోర్టర్ ముదిగొండ శాస్త్రి పలువురు రాజకీయ ప్రముఖులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## వాహనా లను విడిచి ప్రజా దర్బార్ కు ఆర్టీసీ బస్సులో నే వెళ్లి , వచ్చిన ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్

**బ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వినియోగంతో ఇంధన పొదుపు సాధ్యం**

**ఎమ్మెల్యే & తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుల పిలుపుతో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ ప్రజా దర్బార్ కార్యక్రమానికి తన వాహనాలను విడిచి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. మండలంలోని గౌరవరం గ్రామంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీరామ రాజగోపాల్ ఆర్టీసీ బస్సులో వెళ్లటమే కాక మరలా తిరిగి ఆర్టిసి బస్సులోనే జగ్గయ్యపేటకు తిరిగి వచ్చారు. బస్సులోతన గన్ మెన్ సహా స్వయంగా టికెట్లను ఎమ్మెల్యే రాజగోపాల్ తీసుకున్నారు.బస్టాండ్ నుంచి ద్విచక్ర వాహనంపై తన నివాసానికి తిరిగి వచ్చారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు, వారంలో ఒకటి లేదా రెండు రోజులు ప్రజాప్రతినిధులు పబ్లిక్ వాహనాల్లో ప్రయాణిస్తూ ఇంధన పొదుపుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అలాగే అనవసర కాన్వాయిలు, ఆర్భాటాలను తగ్గించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో శుక్రవారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) జగ్గయ్యపేట పట్టణం నుండి ఆర్టీసీ బస్సులో బయలుదేరి జగ్గయ్యపేట మండలం, గౌరవరం లో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ - ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరయ్యారు.

అనంతరం మరల ఆర్టీసీ బస్సులో ఎక్కి గౌరవరం నుండి జగ్గయ్యపేట బస్టాండ్ లో బస్ దిగి అక్కడనుండి టూ వీలర్ (స్కూటీ) పై ఇంటికి చేరుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూప్రస్తుతం పెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాలను విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని, ప్రపంచవ్యాప్తంగా యుద్ధ వాతావరణం నెలకొన్న పరిస్థితుల్లో ఇంధన ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు. అందువల్ల ప్రజాప్రతినిధులమే ముందుగా పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఉపయోగిస్తూ సమాజానికి అవగా హన కల్పిస్తే, ప్రజల్లో కూడా మంచి మార్పు వస్తుందని తెలిపారు.ప్రజలు హంగు ఆర్భాటాలకు దూరంగా ఉండి సాధ్యమైనంత వరకు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వినియోగిస్తే ఇంధన పొదుపు జరుగుతుందని, దానివల్ల దేశ ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడుతుందని పేర్కొన్నారు.ఇప్పటికే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , యువ నాయ కులు నారా లోకేష్ కూడా తమ కాన్వాయిలను తగ్గించుకుని సాదాసీదాగా ప్రజల్లో తిరుగుతున్నారని తెలిపారు. ఈ విధానాన్ని అందరూ పాటిస్తే ఇంధన పొదుపు సాధ్యమవుతుందని అన్నారు.



# ఇంధన వినియోగాన్ని పొదుపుగా ఉపయోగించాలి

- తప్పని పరిస్థితుల్లో రేట్లు పెంచాల్సి వచ్చింది.
- పౌరసరఫరాల శాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్.



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న యుద్ధ సంక్షోభ పరిస్థితుల దృష్ట్యా ఇందన వనరుల వినియోగంలో పొదుపు పాటించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో శుక్రవారం పాత్రికేయులతో మంత్రి మనోహర్ మాట్లాడుతూ ఇంధన అవసరాలలో 90 శాతం మేర ఇతర దేశాల నుండి దిగుమతుల మీద మన దేశం ఆధారపడి ఉందన్నారు. గల్ఫ్ ప్రాంతంలో గత మూడు నెలలుగా కొనసాగుతున్న యుద్ధవాతావరణ నేపథ్యంలో ప్రధాని పిలువు మేరకు ప్రజలు బాధ్యత కలిగిన పౌరులుగా ఇంధన వనరులను పొదుపుగా వినియోగించాలని, ప్రజా రవాణాకు మరింత అనుకూలంగా అదనంగా మరిన్ని ఆర్టీసీ సర్వీసులు ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తున్నామన్నారు. యుద్ధ వాతావరణ పరిస్థితులలో పెరిగిన పెట్రోల్, డీజిల్ చార్జీలను ఇప్పటివరకు ప్రజలకు భారం కాకుండా ఆయిల్ కంపెనీలే భరించాయన్నారు. తప్పని పరిస్థితులలో పెట్రోల్ పై 3 రూపాయలు, డీజిల్ పై 3 రూపాయలు పెంచారన్నారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కు ఎటువంటి కొరతా లేదని, సోషల్ మీడియాలో వస్తున్న అవాస్తవాలను నమ్మి ప్రజలు ఆందోళనకు గురికావద్దన్నారు. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిస్థితులను సమీక్షించుకుని సమస్య పెద్దది కాకుండా అందుకు తగిన విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రివర్గ సహరచరులతో ఇదే అంశంపై విస్తృతంగా చర్చించారని, పెరిగిన ఆయిల్ ధరల ప్రభావం వివిధ రంగాలపై పడి ప్రజలకు భారం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు. రబీ ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు సంబంధించి 50 శాతం బకాయిలను చెల్లించిందని, మిగిలిన బకాయిలను ఈనెలాఖరులోగా చెల్లించడం జరుగుతుందని మంత్రి మనోహార్ తెలియజేసారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు, చిర్రి బాలరాజు, ఏపియస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జుత్తుగ నాగరాజు, డిసి యంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ (చిన్న ), రాష్ట్ర వడ్డీలు కార్పొరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ, ప్రభృతులు పాల్గొన్నారు.

## ఏలూరులో మంత్రి నాదెండ్ల మనోహార్ పర్యటన

### ఘన స్వాగతం పలికిన ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు మెగా 22(ఎ) భూముల పరిష్కార వేదిక కార్యక్రమాల నిమిత్తం శుక్రవారం ఏలూరుకు విచ్చేసిన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి , ఏలూరు జిల్లా ఇంచార్జీ మంత్రి నాదెండ్ల మనోహార్ కి ఏలూరు జిల్లా కలెక్టర్ ఆఫీసులోని గోదావరి సమావేశపు మందిరం వద్ద ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ,ఉంగుటూరు ఎమ్మెల్యే పట్సమట్ల ధర్మరాజు, రాష్ట్ర వడ్డీల కార్పోరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ (చిన్న), జనసేన పార్టీ సీనియర్ నాయకులు నారా శేషు, పలువురు ఉన్నతాధికారులు, వివిధ హోదాల్లో ఉన్న కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు,వీర మహిళలు, జనసైనికులు ఉన్నారు.

## సోషల్ మీడియా విస్తరణతో బూత్ స్థాయి పనితీరు మెరుగు పరచాలి : ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

సోషల్ మీడియా వినియోగాన్ని విస్తృత పర్చండి... బూత్ లెవెల్ నుండి పనితీరును మరింత మెరుగుపర్చుకోండంటూ తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్‌ఛార్జులకు ఆ పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి సూచనలు చేశారు. శుక్రవారం మంగళగిరిలో టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన సూపర్ సిక్స్ వర్క్‌షాపునకు హాజరైన ఆయన, వివిధ అంశాలపై యూనిట్ ఇన్‌ఛార్జులకు దిశానిర్దేశం చేశారు. సూపర్ సిక్స్ పథకాల అమలు, ఎన్నికల నిర్వహణ, పోల్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై ఏ విధంగా ముందుకెళ్ళాలనే విషయాలను ఎంతో సవివరంగా వివరించారు.స్థానిక సంస్థల ఎన్నికలే ప్రధాన ధ్యేయంగా తమ పనితీరును వేగవంతం చేయాలని వారిలో ఉత్సాహాన్ని నింపారు.ప్రజలెదుర్కొంటున్న సమస్యలను క్లస్టర్ల వారీగా గుర్తించాలన్న ఎమ్మెల్యే బడేటి చంటి,మరింత ఆకర్షణీయమైన పనితీరుతోనే అద్భుత ఫలితాలను సాధించగలమనే సత్యాన్ని గ్రహించాలంటూ వారికి అభ్యాస పూర్వక మార్గదర్శనం చేశారు.కార్యక్రమంలో పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తోటపల్లిలో 11/33 కెవి సబ్‌స్టేషన్‌కు నేడు శంకుస్థాపన

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఆగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో ఏర్పాటు చేయనున్న 11/33 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ కు శనివారం శంకుస్థాపన కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో మంత్రి కొలుసు పార్థ సారథి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొననున్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహ కులు కోరారు.

## హెల్మెట్ లేకపోతే ప్రాణాలకు ముప్పే

### -ప్రమాద ఘటనతో మరోసారి వెలుగులోకి వచ్చిన రోడ్డు భద్రత

ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ద్విచక్ర వాహనదారులు తమ ప్రాణ రక్షణ కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆగిరిపల్లి ఎస్సై శుభశేఖర్ పలుమార్లు అవగాహన కార్యక్రమాల ద్వారా సూచించినప్పటికీ, ఇంకా చాలా మంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ హెల్మెట్ లేకుండానే వాహనాలు నడుపుతున్నారు. దీంతో రోడ్డు ప్రమాదాల్లో తీవ్ర గాయాలకు గురవుతున్న ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. గురువారం ఆగిరిపల్లి సమీపంలో జరిగిన ప్రమాద ఘటన కూడా హెల్మెట్ ప్రాముఖ్యతను మరోసారి స్పష్టం చేసింది. చిన్న నిర్లక్ష్యం ప్రాణాపాయ పరిస్థితులకు దారితీస్తోందని, ఇప్పటికైనా వాహనదారులు బాధ్యతగా వ్యవహరిస్తూ హెల్మెట్ ధరించి సురక్షిత ప్రయాణం చేయాలని ఎస్సై శుభశేఖర్ సూచించారు.

## పరమేశ్వరుడికి ప్రత్యేక పూజలు



ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లిలోని శ్రీ శోభనాచలుని కొండపై వెలసిన స్వయంభూ శ్రీ దుర్గా పార్వతి సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో, వరాహ పుష్కరిణి సమీపంలోని శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత ముక్తేశ్వర స్వామి వారికి శుక్రవారం మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాన్యాస పూర్వక ఏకవారాభిషేకం, పంచామృత ఫలరసాభిషేకం, సహస్రనామార్చన నిర్వహించారు. అలాగే శ్రీ బాలా త్రిపుర సుందరి దేవికి, స్వయంభూ శ్రీ కనకదుర్గ అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు చేపట్టారు. ముక్తేశ్వర స్వామి ఆలయంలో అన్నాభిషేకం కూడా నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## సర్ ఆర్థర్ కాటన్ ఆశయాలు చిరస్మరణీయం

- మంత్రి కందుల దుర్గేష్ ఘన నివాళి
- గోదావరి జిల్లాల భాగ్యవిధాత, అపర భగీరథుడు సర్ ఆర్థర్ కాటన్:మంత్రి దుర్గేష్
- 223వ జయంతి సందర్భంగా ఎక్స్ వేదికగా స్మరించుకున్న మంత్రి దుర్గేష్



ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

గోదావరి జిల్లాలను సస్యశ్యామలం చేసి, కోటి ఎకరాల మాగాణానికి జీవనాడిని అందించిన నిస్వార్థ ప్రజా సేవకుడు, అపర భగీరథుడు సర్ ఆర్థర్ కాటన్ 223వ జయంతి సందర్భంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ ఘన నివాళులర్పించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా కాటన్ దొర సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ... గోదావరి డెల్టాకు జీవం పోసి, ఈ ప్రాంత రైతాంగానికి నూతన దిశానిర్దేశం చేసిన మహోన్నత దార్శనికుడు సర్ ఆర్థర్ కాటన్ అని అభివర్ణించారు. అప్పటి ఆంగ్ల ప్రభుత్వంతో పోరాడి, వారిని ఒప్పించి.. ఇక్కడి ఆంధ్రుల హృదయాలను మెప్పించిన గొప్ప నాయకుడు ఆయన అని కొనియాడారు. రాజమహేంద్రవరం సమీపంలోని ధవలేశ్వరం వద్ద కాటన్ దొర నిర్మించిన ఆనకట్టను ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేసుకున్నారు. దశాబ్దాల క్రితం ఆయన చూపిన చొరవ వల్లే నేడు లక్షలాది మందికి సాగు, తాగునీరు అందుతోందని, నాటి ఆయన కృషి నేటికీ కోట్లాది మందికి జీవనాధారంగా నిలిచిందని అన్నారు. ఒక బ్రిటీష్ అధికారి అయ్యుండి కూడా స్థానిక ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన కాటన్ దొరను తెలుగు ప్రజలు తమ గుండెల్లో గుడి కట్టుకున్నారని తెలిపారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ప్రతి ఏటా ఆయన జయంతి, వర్ధంతి ఉత్సవాలను ప్రజలు స్వచ్ఛందంగా నిర్వహించుకోవడమే ఆయన గొప్పతనానికి నిదర్శనమని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

## స్వయం సహాయక సంఘాల బలోపేతానికి యాప్-1 శిక్షణ



ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

అగిరిపల్లి మండల సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం విజన్ బిల్డింగ్‌లో యాప్-1 శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అనిత మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా స్వయం సహాయక సంఘాలు, గ్రామ సంఘాలు, మండల సమాఖ్యల బలోపేతానికి ఆర్థిక, ఆర్థికేతర కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. సంఘాల సభ్యులకు నాయకత్వం, సహకార సంఘాల చట్టాలు, జీవనోపాధి అభివృద్ధిపై నిరంతరం శిక్షణలు అందిస్తున్నామని చెప్పారు. ఏపీఎం దయాల రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ జీవనోపాధుల మిషన్ ఆధ్వర్యంలో విజనింగ్, యాన్యువల్ యాక్షన్ ప్లాన్ (యాప్), బిజినెస్ డెవలప్మెంట్ ప్లాన్ (బీడీపీ) మాడ్యూళ్లపై గ్రామ సమాఖ్యల కార్యవర్గ సభ్యులకు శిక్షణలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీపీఎం పూర్ణచంద్రరావు, సీసీలు దివ్య, హుసేన్‌బీ, లక్ష్మి, గ్రామ సమాఖ్య అధ్యక్షులు, మండల సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ అండ్ ఆర్ ఇంటి విలువలు పడక పోవటం బాధాకరం

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం



మండలంలోని చిన్న మట్టపల్లి పంచాయతీ చింతరేగుపల్లి, గుండుగూడెం గ్రామంలో ఇంకా 50 కుటుంబాలకు ఇంటి విలువల పరిహారం పడకపోవటం చాలా బాధాకర విషయం అని, అందరికి పడి యాబై ఇళ్లకు పడక పోవటం వల్ల వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, మాజీ సర్పంచ్ పిట్ట రామారావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కోటం జయరాజు అన్నారు. శుక్రవారం ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు వల్ల సర్వం కోల్పోతున్న బాధితులను ఆదుకోవడంలో అన్ని విధాలుగా ఆదుకోవాలని, చింతరేగుపల్లి, గుండుగూడెం గ్రామాల్లోని ఈ యాభై కుటుంబాలకు ఇంటి విలువల పరిహారాలు పడకపోవడం పై ఇక్కడ ఎవరి లోపం అధికారులు తప్పుదోవ, లేక కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యమ ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని ఎవరైతే పెండింగ్లో ఉన్నారో వాళ్ళకి తక్షణమే ఇంటి అమౌంటు అందే విధంగా అధికారులపై చర్య తీసుకుని, పోలవరం బాధితులకి న్యాయం చేయాలని ఈ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు విభాగ అధ్యక్షుడు గూటాల ముత్యాలరావు, పిసా కమిటీ సభ్యులు సోశీడి రామారావు, పాయశీ సత్యనారాయణ, పిట్ట టింకు, కర్ణాకర్, గ్రామస్తులు గుటల వెంకటేశ్వర్లు, ముజుపు వెంకటేశ్వర్లు, సోడి విజయ్ కుమార్, కోటం కన్నయ్య, పిట్ట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన అంతర్జాతీయ మార్కెట్ ధరకు అనుగుణంగా కోకో గింజలు ధర పెంచాలి

### విజయరాయిలో జరిగిన కోకో రైతుల సమావేశంలో డిమాండ్.



ప్రజాభూమి ప్రతినిధి-పెదవేగి

అంతర్జాతీయ మార్కెట్ లో పెరిగిన కోకో గింజల ధరకు అనుగుణంగా రైతుల కోకో గింజలకు ధర పెంచాలని, విదేశీ కోకో గింజల దిగుమతులు వెంటనే నిలుపుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం పెదవేగి మండలం విజయరాయి గాంధీనగర్ సీతారామ కళ్యాణమండపంలో ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో కోకో రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ అధ్యక్షత వహించారు. కోకో రైతుల సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు.ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ సీజన్ వర్షాకాలపు గింజలకు కిలోకు రూ.350 ధర ఇచ్చి కంపెనీలు కొనుగోలు చేశాయని, అత్యంత నాణ్యత కలిగిన సీజన్ గింజలకు ప్రస్తుతం కంపెనీలు కిలోకు రూ.300 మాత్రమే ధర ఇస్తున్నాయని చెప్పారు. సీజన్ ప్రారంభంలో జనవరిలో కిలోకు రూ.400 ధర ప్రకటించిన కంపెనీలు అంతర్జాతీయ మార్కెట్లో కోకో గింజలకు ధరలు తగ్గాయని, క్రమంగా ధరను రూ.380, రూ.350, రూ.330,రూ.300 తగ్గించి వేశాయని, ఫిబ్రవరి,మార్చి,ఏప్రిల్,మే నెలల్లో అతి తక్కువ ధరకు అమ్ముకుని రైతులు నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. కౌలు రైతుల పరిస్థితి మరి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్ ధర ప్రకారం కిలో గింజలకు రూ.400 ఉందని, దిగుమతి సుంకాలతో అధర రూ.600 పైగా ఉంటుందని చెప్పారు. అంతర్జాతీయ మార్కెట్ ధర తగ్గినప్పుడు కోకో గింజలకు ధర తగ్గించిన కంపెనీలు పెరిగినప్పుడు ఎందుకు పెంచడం ప్రశ్నించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఏమీ మాట్లాడకపోవడం అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కోకో రైతుల సంఘం, కోకో రైతులు, ఆయా కంపెనీల ప్రతినిధులతో జాయింట్ సమావేశం వెంటనే జరిపి అంతర్జాతీయ మార్కెట్ ధరలకు అనుగుణంగా కోకో గింజలకు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి మోడీ బంగారం కొనవద్దు, పెట్రోల్,డీజిల్, వంట నూనెలు తక్కువ వాడండి.. మనకు విదేశీ మారక నిల్వలు తగ్గిపోతున్నాయని చెప్పారని ఈ నేపథ్యంలో కోకో గింజలు, కోకో ఉత్పత్తులు దిగుమతులు కూడా నిలుపుదల చేయాలని కోరారు. దీని వలన విదేశీ మారక ద్రవ్యం నిల్వకు నష్టం జరగదని, పైగా దేశీయంగా కోకో రైతులకు ధర పెరుగు తుందని చెప్పారు. విదేశీ కోకో గింజలు, కోకో ఉత్పత్తులు దిగుమతులు వెంటనే నిలుపుదలు చేయాలని డిమాండ్ చేశారు. కోకో గింజలకు ధరల పాలసీ వెంటనే ప్రకటించాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి అచ్యుతరామయ్య (అశోక్), రాష్ట్ర సహాయ కార్యదర్శి గుదిబండి వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కోనేరు సతీష్ బాబు, కూసం రామిరెడ్డి, ఆలపాటి శ్రీనివాసరావు, ప్రాంతీయ కొబ్బరి రైతుల సంఘం ఉపాధ్యక్షు లు మున్నంగి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్ ఆర్థర్ కాటన్ 223వ జయంతి వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



స్థానిక ఇరిగేషన్ డేటా కాంప్లెక్స్‌లో సర్ ఆర్థర్ కాటన్ 223వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఎన్జీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, ఏలూరు జిల్లా ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, ఇంజినీర్లు, జలవనరుల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ధవళేశ్వరం ఆనకట్ట నిర్మాణం ద్వారా గోదావరి జలాలను పంట పొలాలకు అందించి ఉభయగోదావరి జిల్లాల అభివృద్ధికి సర్ ఆర్థర్ కాటన్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. నేటి యువత ఆయన సేవలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏలూరు ఇరిగేషన్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ చిలకపాటి దేవప్రకాశ్, రిటైర్డ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ రేవు సతీశ్ కుమార్, రిటైర్డ్ డీఈఈ ఏనుగపల్లి శ్రీరాంమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, డిప్యూటీ సూపరింటెండింగ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

## 17న ఏలూరులో 43వ అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

ఈనెల 17న నిర్వహించే 43 వ అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిడేట్ మెమోరియల్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా లెప్రసీ టిబి అధికారి లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లా దిశా కార్యాలయంలో ఆయన శుక్రవారం మాట్లాడుతూ ఈనెల 17న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధితో మరణించిన వారిని స్మరించుకుంటూ క్యాండిలైట్లను వెలిగించి, ర్యాలీ ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు. ఈ ఏడాది "మేము గుర్తుంచుకుంటాం.. మేము అవగాహనతో ముందుకు వెళ్తాం... మేము చర్య తీసుకుంటాం.. అనే నినాదంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దిశా సిపిఎం డాక్టర్ జంగంశెట్టి సాంసంగ్, డి ఏ ఐఎస్ హరినాథ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ, తూర్పుగోదావరి 5
శనివారం 16, మే 2026

# 22ఏ భూ సమస్యల పరిష్కారంలో ఏలూరు జిల్లా రాష్ట్రానికే ఆదర్శం.

## రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్



**ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా**

22ఏ భూ సమస్యల పరిష్కారంలో ఏలూరు జిల్లా రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ , జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో శుక్రవారం 22ఏ మెగా పరిష్కార మేళ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి దరఖాస్తులను రికార్డులతో పరిశీలించి సమస్యను అక్కడికక్కడే పరిష్కరించారు. 290 దరఖాస్తులకు సంబంధించి 74 ఎకరాలను 22 ఏ జాబితా నుండి తొలగించి, సంబంధిత రైతులకు తొలగింపు ఉత్తరవులను అప్పటికప్పుడే అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గత డిసెంబర్ లో రాష్ట్రంలోనే మొదటిసారిగా ఏలూరు జిల్లాలో 22ఏ మెగా పరిష్కార మేళ కార్యక్రమాన్ని నిర్వహించి వందలాది ఎకరాలను 22ఏ జాబితా నుండి తొలగించామన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అభినందించి రాష్ట్రమంతా ఇదేవిధంగా 22ఏ మెగా పరిష్కార మేళ కార్యక్రమాలను నిర్వహించాలని ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించారన్నారు. ప్రస్తుతం నిర్వహించిన కార్యక్రమంలో 290 దరఖాస్తులకు సంబంధించి 74 ఎకరాలను 22 ఏ జాబితా నుండి తొలగించి, ఉత్తరువులను సంబంధిత ప్రజలకు అందించామని, మరో 202 అర్జీలను పరిశీలించి 15 రోజులలలోగా పరిష్కారానికి చర్యలు తీసుకోమని అధికారులను ఆదేశించామన్నారు. కొన్ని దేవాదాయ శాఖకు భూములకు సంబంధించి దరఖాస్తులు అందాయని, వాటిని అధికారులకు నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. త్వరలో మరో సమావేశం నిర్వహించి, ఈరోజు పరిష్కారం కానీ సమస్యలను అన్ని పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. కైకలూరు నియోజకవర్గంలో 771 ఎకరాలకు సంబంధించి భూ పరిపాలన ముఖ్య కమీషనర్ కార్యాలయంనకు ఆదేశాలననుసరించి త్వరితగతిన చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వంలో డేటా లేదని, రాజకీయ కక్షలతో కొన్ని భూములను 22ఏ జాబితాలో చేర్చారన్నారు. ప్రజలు, వయోవృద్ధులు గత ప్రభుత్వ సమయంలో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి తమ సమస్యలు పరిష్కారం కాక విసిగిపోయారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చొరవతో గత ప్రభుత్వ రాజకీయ కక్షలతో 22ఏ జాబితాలో చేర్చిన భూములకు విముక్తి కలుగుతున్నదన్నారు. మేళా కు వచ్చిన ఎంతోమంది వృద్దులు తాము చాలాకాలంగా తమ సమస్య పరిష్కారం కోసం తిరుగుతున్నామని, ఈరోజుతో తమ సమస్య పరిష్కరించి వెంటనే తమ భూమిని 22ఏ జాబితా నుండి తొలగిస్తూ ఉత్తరువులు కూడా అందించడం ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శనమని తెలియజేస్తూ తనకు కృతజ్ఞతలు తెలియజేయడం, వారి కళ్ళల్లో ఆనందాన్ని చూసిన తనకు ఎంతో ఆనందం కలిగిందన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్, ఆర్డీఓలు, తహసీల్దార్లు భూ రికార్డులను సమావేశానికి తీసుకురావడం ముఖ్యంగా నూజివీడు, కైకలూరు నియోజకవర్గాలకు సంబందించిన రికార్డులను కృష్ణా జిల్లా నుండి తీసుకువచ్చి ఇంతపెద్దఎత్తున సమస్యల పరిష్కారానికి కృషి చేసారని ఈ సందర్భంగా వారిని మంత్రి మనోహర్ అభినందించారు. అంతిమంగా ప్రజలకు మెరుగైన సేవలందించడంతోపాటు, సుపరిపాలన భరోసాను ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, మాట్లాడుతూ 22ఏ మెగా పరిష్కార మేళ కార్యక్రమాన్ని గత డిసెంబర్లో విజయవంతంగా నిర్వహించామని, 1199 భూ సమస్యలకు గాను 1147 దరఖాస్తులను అక్కడిక్కడే పరిష్కరించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు జిల్లాలో రెండవ దఫాగా 22ఏ మెగా పరిష్కార మేళా ను నిర్వహిస్తున్నామని, ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందన్నారు. జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, ఎమ్మెల్యే లు చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు, చిర్రి బాలరాజు, డి ఆర్ ఓ దేవకీదేవి, సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓ లు కిషోర్, రమణ, సర్వే శాఖాధికారి అన్సారీ, ఏపియస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జుత్తుగ నాగరాజు, డిసి యంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ (చిన్న ), రాష్ట్ర వడ్డీలు కార్పొరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ, వివిధ మండలాల తహసీల్దార్లు,రెవిన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి.

ప్రజాభూమి ప్రతినిధి పెదపాడు.

పెదపాడు ఎస్సై ఆర్. శ్రీను మహి ళలపై జరిగే నేరాల నివారణ రక్షణ చట్టా పై అవగాహన కార్య క్రమాన్ని పెదపాడు మండలం వసంతవాడ గ్రామంలో నిర్వహించారు.పెదపాడు ఎస్ఐ ఆర్ శ్రీను మాట్లాడుతూ నూతన చట్టాలు కఠిన చర్యలు మహిళలపై జరిగే అన్యాయాలను అరికట్ట డానికి భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన చట్టాల గురించి అధికారులు వివరించారు.మహిళలపై వేధిం పులు, దాడులు లేదా మర్యాద కు భంగం కలిగించే చర్యలకు పాల్పడితే నూతన చట్టాల ప్రకారం కఠిన మైన శిక్షలు తప్పవని హెచ్చరించారు.మహిళలకు సంబంధించిన కేసుల్లో ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి, నిర్ణీత కాల పరిమితి లో విచారణ పూర్తి చేసి బాధితులకు న్యాయం అందించడమే పోలీసుల లక్ష్యం అని,అత్యవసర హెల్ప్ లైన్ నెంబర్ లు ఆపద లో ఉన్నప్పుడు మహిళలు మరియు బాలికలు తక్షణ సహాయం కోసం శక్తి యాప్ ను సంప్రదించాలని అవగాహన కల్పించారు.చట్టంపై అవగా హన మనందరి రక్షణ మహిళలకు సురక్షి తమైన వాతావరణాన్ని కల్పించడంలో పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఎస్ఐ పేర్కొన్నారు.

## ఐదేళ్లు దాటినా సెన్సస్ డ్యూటీ ముసుగులో తిష్ట వేస్తున్న అధికారులు

### -ప్రజా ఖంఠకులుగా మారుతున్న వైనం

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

ఒకే గ్రామంలో ఐదేళ్లు దాటినా సెన్సెస్ డ్యూటీ పేరుతో కొందరు అధికారులు తిష్ట వేస్తున్నారు. కొందరు అధికారులు ఐదేళ్లుగా ఒకే చోట విధులు నిర్వహిస్తూ కొన్ని అవకతవకలకు పాల్పడుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. 5ఏళ్ళు ఒకేచోట ఉండటంతో అక్కడ పట్టు సాధించి ప్రజలను వేధిస్తున్నట్లు సమాచారం. ఇలాంటి అధికారులు వల్ల కూటమి ప్రభుత్వానికి కూడా చెడ్డ పేరు వస్తుందని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఐదేళ్లు దాటిన ఒకే చోట ఉండాలని ఇష్టపడుతుంటే అక్కడ బాగా అక్రమ సంపాదనకు అలవాటు పడినందు వల్లే కదలడానికి ఇష్టపడరని మరికొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఇటువంటి అక్రమార్కులకు ఎన్నికల కమిషన్ సెన్సెస్ డ్యూటీ ఒక వరంగా మారిందని పలువురు చెబుతున్నారు. ఈ డ్యూటీని అడ్డం పెట్టుకొని ఆ గ్రామం గాని, మండలం గాని కదలకుండా తిష్ట వేసి డబ్బులు సంపాదించుకోవడానికి బంగారు బాటగా ఎంచుకుంటున్నారని ఆరోపణలు వెళ్ళు వెతుతున్నాయి. ఇలాంటి వారు కొన్ని డిపార్ట్మెంట్ ల లో వున్నారని సమాచారం.కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపదికన, ఐదేళ్లు దాటిని డ్యూటీ ఒకే గ్రామం గాని, మండలంలో గాని చేస్తున్న ఉద్యోగిని సెన్సెస్ డ్యూటీ నుంచి తప్పించి తక్షణమే బదిలీ చేయాలని, ప్రజలును కాపాడాలని కోరుతున్నారు.

## వాయిదాలు వద్దు.. ఒకే విడతలో పరిహారం ముద్దు!

- జడ్డంగి రైతుల తెగేసి నిర్ణయం
- భూసేకరణ నిలిపివేయాలని ఆర్ అండ్ ఆర్ డీసీకి వినతి



**ప్రజాభూమి ప్రతినిధి-రాజవొమ్మంగి**

'పోలవరం నిర్వాసితుల పునరావాసం కోసం మా భూములను ఇచ్చేందుకు సిద్ధమే.. కానీ పరిహారం విషయంలో ప్రభుత్వం మొండివైఖరి వీడాలి. ఎకరానికి ప్రకటించిన రూ.12.60 లక్షల పరిహారాన్ని ఎటువంటి వాయిదాలు లేకుండా ఒకే విడతలో చెల్లించాలి. లేనిపక్షంలో మా గ్రామంలో భూసేకరణ ప్రక్రియను ఆపివేయాల్సిందే' అని జడ్డంగి పీసా (గ్రామసభ) కమిటీ మరియు బాధిత రైతులు స్పష్టం చేశారు.శుక్రవారం జడ్డంగి గ్రామ పెద్దలు, రైతులు కలిసి పోలవరం ప్రాజెక్ట్ ఆర్ అండ్ ఆర్ డిప్యూటీ కలెక్టర్‌ను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.ముక్కలుగా ఇస్తే మా బతుకులు చితికిపోతాయి:ఈ సందర్భంగా పీసా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. వ్యవసాయమే నమ్ముకుని బతుకుతున్న రైతులకు భూమి పోతే మరో ఆధారం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇతర ప్రాంతాల్లో పరిహారం చెల్లింపుల్లో జరిగిన జాప్యం వల్ల రైతులు పడిన ఇబ్బందులను వారు గుర్తు చేశారు. పరిహారం ముక్కలు ముక్కలుగా ఇస్తే, ఆ సొమ్ము రోజువారీ అవసరాలకే ఖర్చయిపోతుందని, ఫలితంగా రైతులు ఆర్థికంగా కోలుకోలేని స్థితికి చేరుతారని హెచ్చరించారు. నిర్ణయించిన పూర్తి పరిహారం రూ.12,60,000 రైతుల ఖాతాల్లో ఒకేసారి జమ చేయాలని భూమిని స్వాధీనం చేసుకోకముందే ప్రభుత్వం నుండి దీనిపై చట్టబద్ధమైన లిఖితపూర్వక హామీ పత్రం అందించాలని ఒకేసారి చెల్లించడం సాధ్యం కాకపోతే జడ్డంగి పరిధిలో భూసేకరణను తాత్కాలికంగా రద్దు చేయాలి.ఐదవ షెడ్యూల్ ప్రాంతాల హక్కులను గౌరవించాలని, పీసా గ్రామసభ నిర్ణయాలకు విలువనిచ్చి ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జడ్డంగి పీసా కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో బాధిత రైతులు పాల్గొన్నారు.

## గోదావరి డెల్టాకు జీవం పోసిన మహనీయుడు సర్ ఆర్థర్ కాటన్‌కు ఘన నివాళులు



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలంలో సర్ ఆర్థర్ కాటన్ జయంతి సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. రావులపాలెంలోని వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్ ఆర్థర్ కాటన్ చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ, గోదావరి డెల్టా ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన మహనీయుడు సర్ ఆర్థర్ కాటన్ అని కొనియాడారు. రైతాంగ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. గోదావరి నదిపై ఆనకట్టలు నిర్మించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించే దిశగా కాటన్ చేసిన కృషి అపారమని తెలిపారు. ఆయన దూరదృష్టి, ప్రణాళికల ఫలితంగానే గోదావరి డెల్టా ప్రాంతం దేశంలోనే అత్యంత పంటల సమృద్ధి కలిగిన ప్రాంతంగా అభివృద్ధి చెందిందని అన్నారు. రైతుల సంక్షేమం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడిగా సర్ ఆర్థర్ కాటన్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రావులపాలెంలో కిషోరీ వికాసం కార్యక్రమం నిర్వహణ



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం గ్రామంలోని సచివాలయం-1, సచివాలయం-3 పరిధిలో వేసవి సెలవుల శిక్షణా తరగతులలో భాగంగా కిషోరీ వికాసం కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహించారు. ఈ కార్యక్రమం సిడిపిఓ గజలక్ష్మి ఆదేశాల మేరకు చేపట్టారు. ఈ సందర్భంగా బాలికలకు లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యం, ఎస్ఆర్‌హెచ్ (సెక్సువల్ అండ్ రిప్రొడక్టివ్ హెల్త్), హెచ్ఐవి వంటి అంశాలపై సూపర్వైజర్ చంద్రకళ, ల్యాంప్ కోఆర్డినేటర్ బదుగు సుబ్బాయమ్మ అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవన విధానానికి పౌష్టికాహారం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని స్వయంగా కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. ముఖ్యంగా యుక్తవయసు బాలికలు శారీరక, మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, చిన్నారులు పాల్గొన్నారు.

## 516 జాతీయ రహదారి పనులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్



**ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ రూరల్**

సాగరమాల ప్రాజెక్టుకు సంబంధించి వాకలపూడి నుంచి అన్నవరం వరకు నిర్మిస్తున్న 516 జాతీయ రహదారి పనులను శుక్రవారం జేసీ అపూర్వ భరత్.. సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ పనులకు సంబంధించి తొలుత ఆయన కాకినాడ రూరల్ మండలం వాకలపూడిలో పనులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం యు.కొత్తపల్లి మండలంలోని మూల పేట, పొన్నాడ గ్రామలలో పర్యటించి భూ యజమానులతో మాట్లాడారు. జాతీయ రాహదారి పనులు ముందుకు సాగడానికి తమ సహకారం అందించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాగరమాల ప్రాజెక్టు కింద కాకినాడ పోర్టును జాతీయ రాహదారులకు అనుసంధానం చేయడం ద్వారా సరుకు రవాణా సులభతరం కావడంతో పాటు పరిశ్రమలకు మౌలిక వసతులు మెరుగు పడతాయన్నారు. అలాగే ప్రజలకు వేగవంతమైన, సురక్షితమైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, నిర్మాణ పనుల్లో ఎటువంటి ఆటంకాలు సృష్టించకుండా సహకారం అందించాలని సంబంధిత యజమానులను జేసీ కోరారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పనుల్లో పురోగతి కనబరచాలని సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, పారదర్శకంగా పనులు చేపట్టి నిర్ణీత కాలవ్యవధిలో ప్రాజెక్టును పూర్తిచేసేలా అవసరమైన చర్ల చేపట్టాలని జేసీ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో జేసీ వెంట ఎన్.హెచ్.ఏఐ అధికారులు, కాకినాడ రూరల్, యు.కొత్తపల్లి మండలాల తహశీల్దార్లు ఎల్ఎస్ఎన్.కుమారి, చిన్నారావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

- **నియోజకవర్గంలో అంబరాన్నంటిన ఎమ్మెల్యే బండారు పుట్టినరోజు సంబరాలు.**
- **ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లొల్ల లాకుల వద్ద బ్లడ్ క్యాంప్ ఏర్పాటు.**

## ఎమ్మెల్యే బండారు ఆయురారోగ్యాలతో విలసిల్లాలి

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పుట్టినరోజు సందర్భంగా కొత్తపేట నియోజకవర్గం వ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా ఆత్రేయపురం మండలంలో సంబరాలు అంబరాన్నంటాయి. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణ రాజు, వాడపల్లి దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, అనపర్తి తెలుగుదేశం నియోజకవర్గ పరిశీలకులు ఆకుల రామకృష్ణ తదితర నాయకులు ముందుగా కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఎమ్మెల్యే బండారు పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత లొల్ల లాకుల వద్ద కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో 62 మంది వరకు పాల్గొని రక్తాన్ని దానం చేశారు. ఆత్రేయపురం మండల పార్టీ అధ్యక్షులు రామకృష్ణ రాజు సైతం రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం నాయకులు కార్యకర్తల కోలాహలం మధ్య భారీ కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. ఎమ్మెల్యే బండారు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని, ప్రజాక్షేత్రంలో ప్రజల ఆదరాభిమానాలను మరింతగా సాధించాలని, వారికి సేవ చేయాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెదేపా మండల పార్టీ అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణరాజు మాట్లాడుతూ గత రెండేళ్లలో ఆత్రేయపురం మండల అభివృద్ధికి ఎమ్మెల్యే బండారు ఎంతగానో కృషి చేశారని ప్రశంసించారు. వాడపల్లి దివ్య క్షేత్రాన్ని అభివృద్ధి చేయడంతో పాటుగా అక్కడికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా తగిన



చర్యలు తీసుకుంటున్నారని కొనియాడారు. లొల్లలాకుల పునర్నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించారన్నారు. వసంత వాడ వద్ద 4 నియోజకవర్గాలకు తాగునీరు అందించే అమర జీవి జలధార పనులకు శంకుస్థాపన చేశారని తెలియజేశారు. డ్రాగన్ పడవల పోటీలు నిర్వహించి ఆత్రేయపురం ఘనతను ప్రపంచానికి చాటి చెప్పారని కొనియాడారు. వేడుకల్లో భాగంగా కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు కార్యకర్తలందరికీ భోజన ఏర్పాట్లు చేశారు.

# యువతకు అండగా కూటమి ప్రభుత్వం.

## జాబ్ మేళాలో యువతకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ భరోసా.

**ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు.**

నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్,ఆధ్వర్యంలో పెదపాడు మండలం వట్లూరులో లో శుక్రవారం జాబ్ మేళా నిర్వహించారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పర్యవేక్షణలో జరిగిన ఈ మేళాకు దాదాపు 321 మందికి పైగా నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నిరుద్యోగులతో స్ఫూర్తిని నింపారు.

**యువతకు దిశానిర్దేశం - స్ఫూర్తిదాయక ప్రసంగం:**

జాబ్ మేళాను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ యువతను ఉద్దేశించి ప్రసంగిస్తూ కీలక సూచనలు చేశారు. "ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకు 'ఒక కుటుంబం - ఒక వ్యవస్థాపకుడు' విధానంలో యువత ఎదగాలనీ, కేవలం ఉద్యోగం కోసమే కాకుండా, స్వయం ఉపాధి పొందేలా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి" అని పిలుపునిచ్చారు..

**ఉద్యోగం రాని వారు నిరాశ చెందవద్దు:**

ఇంటర్వ్యూలో ఉద్యోగం రాలేదని ఎవరూ ఆత్మ విశ్వాసాన్ని కోల్పోవద్దు. ఎక్కడ వెనుకబడ్డామో తెలుసుకుని, లోపాలను సరిదిద్దుకుని మళ్ళీ ప్రయత్నిస్తే విజయం కచ్చితంగా లభిస్తుంది. పేదరికం ఎవరికి అడ్డుకాదు, మీపై మీకు నమ్మకం ఉంటే సాధించలేనిది ఏదీ లేదు" అని భరోసా ఇచ్చారు. అంతేకాకుండా, ఈరోజు ఎంపిక కాని వారి వివరాలను కూడా ప్రత్యేకంగా నమోదు చేసుకుని, తదుపరి జిల్లా స్థాయి మేళాల్లో వారికే మొదటి ప్రాధాన్యత ఇచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

**కంపెనీ ప్రతినిధులకు హితవు:**

ఇంటర్వ్యూలకు వచ్చే అభ్యర్థుల పట్ల చులకన భావం ప్రదర్శించవద్దని కంపెనీ ప్రతినిధులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు. "ఈరోజు కంపెనీల్లో స్థిరపడిన ప్రతి ఒక్కరూ ఒకప్పుడు నిరుద్యోగులే అన్న విషయాన్ని గుర్తుపెట్టుకుని, యువతకు సహకరించాలి" అని కోరారు.

**చిన్ననాటి జ్ఞాపకాలు - ఆత్మీయ సంభాషణ:**

సభ ముగిసిన అనంతరం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నేరుగా నిరుద్యోగ యువత వద్దకు వెళ్లి వారితో ముచ్చటించారు. మహిళలను ప్రత్యేకంగా ప్రోత్సహిస్తూ కేవలం ఉద్యోగాల పైనే కాకుండా స్వయం ఉపాధిలో సైతం రాణించేలా ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యంగా ఆఖరి వరుసలో కూర్చున్న యువతను చూసి నవ్వుతూ.. "నేను కూడా మీలాగే లాస్ట్ బెంచ్ స్టూడెంట్ నే.. మిమ్మల్ని చూస్తుంటే నా చిన్ననాటి రోజులు గుర్తొస్తున్నాయి" అంటూ చలోక్తులు విసిరారు. వారిలో ఉన్న భయాన్ని పోగొట్టి, ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు.

**ఉద్యోగాల పంట:**

ఈ మేళాలో టాటా, ఫాక్స్‌కాన్, అపోలో, మోహన్ స్పింటెక్స్, పేటీఎం, మెడ్ ప్లస్ వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొనగా.. మొత్తం 178 మంది యువతకు వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు లభించాయి. ఎంపికైన వారికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం ఉద్యోగాలు పొందిన యువత దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు..

**మరోసారి మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే చింతామనేని:**






దూర ప్రాంతాల నుండి వచ్చిన నిరుద్యోగ యువతకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తన సొంత ఖర్చులతో 400 మందికి పైగా యువతకు భోజన ఏర్పాట్లు చేయడం సర్వత్ర హర్షం వ్యక్తం అయింది.ఈ కార్యక్రమంలో జిల్లా డిఆర్డిఏ ప్రాజక్ట్ డైరెక్టర్ , దెందులూరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బొప్పన సుధా, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పలపాటి రామ్ ప్రసాద్, పెదపాడు మండల తహసిల్దార్ కృష్ణ జ్యోతి,జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి జితేంద్ర, మండల పార్టీల అధ్యక్షులు ఈడ్పుగంటి అనిల్, పెదపాడు మండల టిడిపి అధ్యక్షులు మరడాని రవి, నంబూరి నాగరాజు, కూటమి నాయకులు మోతుకూరీ నాని, కమ్మ శివరామ కృష్ణ, గారపాటి కొండయ్య చౌదరి, నేతల రవి, కల్కి, వేగుంట సురేష్ బాబు, సంపంగి వేణు గోపాల్ తిలక్, బొడ్డేటి మోహన్, ముళ్ళపూడి సాంబశివరావు, ఇప్పిలి వెంకటేశ్వరరావు, కొనకళ్ళ శివమణి గౌడ్, మంచినేనీ శ్రీనివాస్ సహా పలువురు కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులతో పాటు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# పుట్టపర్తి లో అడ్వాన్స్డ్ మీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్ ఫ్లైట్ టెస్టింగ్ ప్రాజెక్టు శిలాఫలకాన్ని ఆవిష్కరించిన రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ ఆధ్వర్యంలోని అడ్వాన్స్డ్ మీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్ ఫ్లైట్ టెస్టింగ్ ప్రాజెక్టు శిలాఫలకాన్ని ఆవిష్కరించిన రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టుకు అనుబంధంగా ఉన్న కల్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్, హెచ్ఎఫ్ సీఎల్ ప్రాజెక్టులకు చెందిన శిలాఫలకాలను శుక్రవారం వర్చువల్ గా ఆవిష్కరించిన కేంద్ర మంత్రి, సీఎం చంద్రబాబు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ పుట్టపర్తి సత్యసాయి బాబా బోధనలతో విశ్వశాంతికి బాటలు పడ్డాయి అని అన్నారు. పుట్టపర్తిలో అడ్వాన్స్డ్ మీడియం కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్ ప్రాజెక్టు రావటం ఎంతో కీలకం, దేశం గర్వించే




వ్యూహాత్మకమైన రక్షణ కేంద్రంగానూ పుట్టపర్తి మారుతుందన్నారు. ఏ ఎం సి ఏ ప్రాజెక్టుతో ఆత్మనిర్బర్ భారత్ లక్ష్యసాధనలో ఏపీ ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. భారత రక్షణ రంగాన్ని ఆధునీకరించటంతో పాటు బలోపేతం చేయటంపై ప్రధాని దృష్టి సారించారు. ఆధునికతరం స్టెల్త్ యుద్ధ విమానాలను తయారు చేసేలా ఏ ఎం సి ఏ ప్రాజెక్టు ఏర్పాటు అవుతోంది. భారత రక్షణ శక్తిని ప్రపంచానికి చాటటంలో ఆపరేషన్ సింధూర్ ఓ ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచిందన్నారు. ఆపరేష్నన్ సింధూర్ లో వినియోగించిన డ్రోన్లు ఏపీలోనే తయారై, టెస్ట్ చేశారు. ఏ ఎం సి ఏ లాంటి ప్రాజెక్టును ఏపీకి కేటాయించినందుకు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు ధన్యవాదాలు రూ.15 వేల కోట్లకు పైగా పెట్టుబడితో 7500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రాజెక్టు వస్తుందన్నారు. ఫైటర్ జెట్ ఇంటిగ్రేషన్ తో పాటు ఫ్లైట్ టెస్టింగ్ కేంద్రంగా పుట్టపర్తి మారుతుంది. అత్యంత వేగంగా ఈ ప్రాజెక్టును సాకారం చేయటంలో రక్షణ శాఖ, కేంద్ర ప్రభుత్వ సహకారం అందించాయి. కేవలం 36 రోజుల్లోనే ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయగలిగాం... జెట్ స్పీడ్ తో అనుమతులిచ్చాం. ఏరోస్పేస్ రంగంలో కీలకమైన ప్రాజెక్టుతో మరికొన్ని డిఫెన్సు ప్రాజెక్టులు కూడా వస్తాయి. భారత్ ఫోర్జ్, హెచ్ఎఫ్ సీఎల్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్, కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీలకు శంకుస్థాపన చేశాం. ఇటీవల యుద్ధాల్లో డ్రోన్లే కీలకంగా మారాయి. వ్యవసాయం నుంచి చాలా రంగాల్లో డ్రోన్ల వినియోగం పెరిగింది. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేసి ఉత్పత్తి చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. శ్రీహరికోట అంతరిక్షశక్తి, నాగాయలంకలో క్షిపణిశక్తి, పుట్టపర్తి రక్షణ శక్తి, విశాఖ నుంచి నౌకాదళ శక్తిగా ఏపీ దేశానికే అండగా నిలుస్తుందన్నారు. గతంలో రాయలసీమ రతనాల సీమ.. కానీ వివిధ కారణాల వల్ల కరవుసీమగా మారిపోయింది. కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ ఆ పరిస్థితిని మార్చాం. ఆనాడు ఎన్టీఆర్, ఈనాడు కూటమి ప్రభుత్వం రాయలసీమకు నీరిచ్చేందుకు కృషి చేస్తున్నాం. ప్రతీ ఎకరాకూ నీరిచ్చేలా కార్యాచరణ చేపట్టాం. కియా పరిశ్రమకు నీరిచ్చాం. లక్ష కోట్ల రూపాయలతో సీమను హార్టికల్చర్ హబ్ గా తయారు చేస్తున్నాం అని అన్నారు. శంకుస్థాపనల కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడు, మంత్రులు టీజీ భరత్, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్య ప్రసాద్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆయా సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉరవకొండ మండలం పరిధిలో హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురము



అనంతపురము జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఉరవకొండ మండలం పరిధిలోని హంద్రీనీవా సుజల స్రవంతి ప్రధాన కాలువ లైనింగ్ పనులను క్షేత్రస్థాయిలో శుక్రవారం ఉదయం తనిఖీ చేశారు. జిల్లాలో సాగునీటి వ్యవస్థను బలోపేతం చేసే చర్యల్లో భాగంగా, ఈ



కాలువ లైనింగ్ పనుల పురోగతిని ఆయన స్వయంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు గత సంవత్సరం చేపట్టడం జరిగిందనీ, ప్యాకేజ్ 88 నుండి 216.3 కిలోమీటర్ల పొడవునా కర్నూలు, అనంతపురం జిల్లాలో హంద్రీనీవా జలాలు ప్రవాహం ఉంటుందని, ఇందులో మన అనంతపురం జిల్లాలో 144 కి.మీ నుండి 216.3 కి.మీ పొడుగునా విస్తరించి ఉందని తెలుపుతూ ఇందులో ఎక్కడ కూడా గండ్లు పడకుండా సీపేజీ లీకేజీ లేకుండా లైనింగ్ పనులు జిల్లాలో 82 కిలోమీటర్ల పరిధిలో 6.50 కిలోమీటర్ల కాలువ లైనింగ్ పనులు గుర్తించి వాటి పనులు పురోగతిలో ఉన్న నేపథ్యంలో ఉరవకొండ మండలం కౌకుంట్ల, రామాపురం పరిధిలో జరుగుతున్న లైనింగ్ పనులను పరిశీలించడం జరిగిందని తెలిపారు. సాగు నీరు రైతులకు ఇబ్బంది కాకుండా ఉండేందుకు వీటిని అత్యంత నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను కాంట్రాక్టర్ ను కలెక్టర్ ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉండాలని స్పష్టం చేశారు. కనేకల్ మండలం సొల్లాపురం గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశుగ్రాస విత్తనాలు, పశుదాన సబ్సిడీతో రైతులకు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గుంతకల్ డివిజన్ శ్రీనివాస్ నాయక్, కాంట్రాక్టర్ ప్రతినిధి రామకృష్ణ యాదవ్, డిఈఈ రమణ, ఏఈలు సుదర్శన్ మూర్తి, రెవెన్యూ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఇంటింటా చెత్త సేకరణకు సహకరించండి

## -బి.ఎస్.ఆర్ ట్రస్టుచే రెండు ఆటోల వితరణ

## మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని అన్ని వార్డుల్లో ఇంటింటి చెత్త సేకరణకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కోరారు. పట్టణంలో చెత్త సేకరణను బలోపేతం చేయడానికి బి.ఎస్ మ.ఆర్ ట్రస్టు రెండు ఈ ఆటోలను వితరణగా అందజేసినట్లు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సంబంధిత ఆటోలను ట్రస్టు నిర్వాహకులు కమిషనర్ కు స్వాధీనం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఇప్పటికే పట్టణంలోని చాలా వార్డుల్లో ఇంటింటి చెత్త సేకరణకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ విధానాన్ని మరింత బలవపేతం చేయడానికి బిఎస్ఆర్ ట్రస్టు ఆటోలను వితరణగా అందించడం అభినందనీయమన్నారు. ప్రజలు కూడా చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్ కార్మికులకు అందజేయాలన్నారు. ప్రధానంగా ఇళ్లలో ఉత్పత్తి తడి, పొడి చెత్తలను వేరుగా అందజేస్తే కంపోస్ట్ కార్డులో ఎరువు తయారీకి ఎంత ప్రయోజనంగా ఉంటుందని తెలిపారు. పట్టణ సుందరీకరణకు ప్రజలందరూ తమ వంతు సహకారం అందజేయాలి కోరారు. ఈ ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# కార్మికుల అర్థనగ్న ప్రదర్శన

## -సమస్యలు పరిష్కరించాలని నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్




హిందూపురం రూరల్ మండల పరిధిలోని తూమకుంట పారిశ్రామిక వాడలో ఉన్న పవర్ గేర్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గత ఐదు రోజులుగా కొనసాగుతున్న నిరసన శుక్రవారం కూడా జరిగింది. కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనతో న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు అందాల్సిన వేతనాలను సకాలంలో చెల్లించాలని కోరారు. అదేవిధంగా బకాయి వేతనాలను కూడా త్వరితగతిన చెల్లించాలన్నారు. ఈ విషయంలో కార్మిక శాఖ అధికారులు జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకూ ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు తిప్పేస్వామి, శివప్ప, ఆనంద్, శేఖర్, శ్రీనాథ్, రామాంజనప్ప తదితరులు పాల్గొన్నారు.

# గుంతల బాధల నుండి ఉపశమనం

## -ఎట్టకేలకు అండర్ బ్రిడ్జి రహదారి నిర్మాణం ప్రారంభం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండల పరిధిలోని తూమకుంట, గోళ్లాపురం పారిశ్రామిక వాడ ప్రాంతాల్లో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి రహదారి గుంతలమయంగా మారి ప్రజలకు తీవ్ర



ఇబ్బందులు కలిగించింది. ముఖ్యంగా ఆయా గ్రామాల ప్రజలతో పాటు పారిశ్రామిక వాడలో పనిచేసే కార్మికులు ప్రతిరోజూ ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణించాల్సి వచ్చేది. వర్షాకాలంలో రహదారి మరింత దయనీయంగా మారి రాకపోకలకు అంతరాయం ఏర్పడేది. ఈ సమస్యపై గతంలో దినపత్రికల్లో వార్తలు ప్రచురితమయ్యాయి. అలాగే తూమకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులు పలుమార్లు నిరసన కార్యక్రమాలు నిర్వహించి రహదారి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. దీంతో స్పందించిన స్థానిక రైల్వే శాఖ అధికారులు సమస్యపై నివేదికలను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించారు. అనంతరం రైల్వే శాఖ నుంచి నిధులు మంజూరు కావడంతో రహదారి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. పనులు ప్రారంభం కావడంతో స్థానిక ప్రజలు, కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# భాష్యం పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

## -పిడిఎస్ యూ, ఏఐఎస్ఎఫ్ ధర్నా

ప్రజాభూమి, హిందూపురం టౌన్




ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుపుతున్న భాష్యం పాఠశాలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యూ, ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న భాష్యం పాఠశాల పై చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఆయా విద్యార్థి సంఘాల నాయకులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు, ప్రచారాలు నిర్వహిస్తున్న భాష్యం పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దానితో పాటు భాష్యం పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, నోట్ పుస్తకాలు, ఇతర సామాగ్రి కొనుగోలు చేయాలని నిబంధన పెట్టి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా గత సంవత్సరం నర్సరీ, ఎల్.కే.జి., యూకేజీ తరగతులను నిర్వహించారని, ఈ రకంగా ప్రభుత్వ నిబంధన ఉల్లంఘిస్తూ పాఠశాల నిర్వహిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పాఠశాలలో అధిక ఫీజులు చేస్తూ విద్యార్థులు కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించకుండా వ్యవహరిస్తున్నారన్నారు. గతంలో ప్రతిరోజు వీరి బస్సులో ఓవర్ లోడ్ తో విద్యార్థులను తరలిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి భాష్యం పాఠశాల యాజమాన్యంపై కఠినంగా శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో రాబోవు రోజుల్లో పెద్ద ఎత్తున అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా విద్యార్థి సంఘాల నాయకులు నాగేంద్ర, బద్రీ, మహేష్, రాయన్ ,అనిల్, ఆకాష్, వలీసాబ్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలువద్దు- ప్రభుత్వ పాఠశాలలే ముద్దు బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి : జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

తల్లిదండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని, అలాగే బడి ఈడు పిల్లలు అందరూ బడిలోనే ఉండాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. శుక్రవారం కనేకల్ మండల కేంద్రంలోని నేసేపేట ఎంపీపీ ఎస్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కొత్తగా పాఠశాలలో చేరిన పిల్లలతో కాసేపు ముచ్చటించి వారిని ఉత్సాహపరిచారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు 2026 విద్యా సంవత్సరం పాఠశాలల ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని కలిగించాలని అలాగే ప్రైవేట్ పాఠశాలలు వద్దని ప్రభుత్వ పాఠశాలలే ముద్దని సమాజంలోని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యత గురించి అవగాహన పెంచాలన్నారు. జిల్లా వ్యాప్తంగా గత సంవత్సరంలో ఎస్ ఎస్ సి ఫలితాలను పోలిస్తే ప్రస్తుతం 70 నుండి 77% వరకు పెరిగినట్లు కలెక్టర్ తెలిపారు. దీనికి ముఖ్య కారణం ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు, సౌకర్యాల కల్పనే అని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ప్రయోజనం పొందుతున్నట్లు పేర్కొన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను కనీసం 20% వరకు పెంచాలని విద్యాశాఖ అధికారులను ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం ఈ లక్ష్యాన్ని సాధించడానికి విద్యాశాఖ ఉపాధ్యాయులు సిఆర్పిలు, మండల విద్యాశాఖ అధికారులు ఎంఈఓ తదితరులు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పాఠశాలల అభివృద్ధితో పాటు విద్యార్థుల అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేసేందుకు రానున్న ఏడు రోజులపాటు అన్ని ప్రభుత్వ పాఠశాలల అడ్మిషన్ల పై పెద్ద ఎత్తున ప్రచారం మరియు అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహించబడుతుందని విద్యాశాఖ తో పాటు మెప్మా డిఆర్ డి ఏ , ఎంపీడీవో తదితర అధికారుల ఆధ్వర్యంలో ప్రతి మండలంలోనూ చురుకుగా ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ లక్ష్యాన్ని విజయవంతం చేయడంలో భాగంగా జిల్లాలోని కుటుంబాలు మరియు తల్లిదండ్రులందరూ తమ వంతు సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు దుస్తులు (యూనిఫామ్) వంటి అనేక సదుపాయాలను ప్రభుత్వం






కల్పిస్తున్నట్లు విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. మోడల్ ప్రైమరీ స్కూల్స్ జిల్లాలో గత ఏడాది నుంచి సుమారు 600 పాఠశాలలను మోడల్ ప్రైమరీ స్కూల్ గా తీర్చి దిద్దడం జరిగిందని, గతంలో ఇటువంటి పాఠశాలలో అందుబాటులో ఉండేది కావని అందువల్ల తల్లిదండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలను సద్వినియం చేసుకొని తమ పిల్లలను కచ్చితంగా ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని జిల్లా కలెక్టర్ కోరారు. గతంలో ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉండేవారని కానీ ఇప్పుడు ప్రతి పంచాయతీలోని మోడల్ ప్రైమరీ స్కూల్ లో కనీసం ఐదు నుండి ఆరుగురు ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటున్నారని అలాగే ప్రతి మోడల్ ప్రైమరీ స్కూల్లో కనీసం 100 నుండి 150 మంది విద్యార్థులు ఉండాలని ప్రతి తరగతికి 30 నుండి 40 మంది పిల్లలు ఉండేలా అడ్మిషన్లు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో డీఎస్సీ ద్వారా ఎంపికైన అత్యంత నైపుణ్యం, అర్హత అనుభవం కలిగిన ఉపాధ్యాయులను ప్రభుత్వం పాఠశాలలో నియమించి విద్యార్థులకు మంచి విద్యా బోధనలు కల్పిస్తున్నదని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ విద్య అందించడం జరుగుతోందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఎక్కువ ఫీజులు ఇతర అదనపు ఖర్చులు ఉంటాయని, కానీ ప్రభుత్వ పాఠశాలలో ఎటువంటి ఫీజులు లేవు, ప్రభుత్వం అనేక సదుపాయాలను ఉచితంగా కల్పిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులకు ఎటువంటి ఆర్థిక భారం లేకుండా తమ పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించే అవకాశం ఉన్నందున ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలలలో అడ్మిషన్లు ప్రారంభం అవుతున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి నిబంధనల మేరకు తల్లికి వందనం పథకం కూడా వర్తిస్తుందని ప్రభుత్వ పాఠశాలలో ఎన్నో మౌలిక సౌకర్యాలను కల్పించారనీ జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పలువురి విద్యార్థుల తల్లిదండ్రులను, విద్యార్థులను ఆప్యాయంగా పలకరించి వారితో సెల్ఫీ పాయింట్ ద్వారా ఫోటో సెషన్స్ లో పాల్గొన్నారు.కార్యక్రమంలో తాసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో విజయసింహారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో షేక్షావలి, ఎంఈఓ లక్ష్మయ్య , హెడ్మాస్టర్ వెంకటేష్ పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి -కాంట్రాక్ట్ కార్మికులందరిని రెగ్యులర్ చేయాల్సిందే..

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఎన్నికలకు ముందు పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న ఆందోళనలకు మద్దతు పలికిన కూటమి నాయకులు, ఎన్నికల సమయంలో కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినా ఎన్నికల హామీలను ఎందుకు నెరవేర్చడం లేదని సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి రాము ప్రభుత్వాన్ని నిలదీశారు. సిఐటియూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పట్టణంలోని ఇందిరా పార్క్ నుంచి అంబేద్కర్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ వద్దకు చేరుకొని అక్కడ పారిశుద్ధ్య కార్మికులు మానవహారంగా ఏర్పడి నిరసన చేపట్టడంతో పాటు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది పారిశుద్ధ్య కార్మికులు గత 30 సంవత్సరాలుగా ప్రజలకు సేవలను అందించడంతో పాటు పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రభుత్వాలు చాలీచాలని వేతనాలు ఇస్తూ శ్రమను అడ్డంగా దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పురపాలక సంఘాల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని, వేతనాలు పెంచాలని తదితర సమస్యలపై గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపట్టామన్నారు. ఆ సమయంలో స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తో పాటు రాష్ట్రవ్యాప్తంగా టిడిపి నాయకులు సమ్మె శిబిరాల వద్దకు వచ్చి తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వస్తే తమ సమస్యలు పరిష్కరిస్తారన్న నమ్మకంతో గత ఎన్నికల సమయంలో టిడిపి నేతలకు కార్మికులందరూ మద్దతుగా నిలిచి, కూటమి అధికారంలోకి రావడానికి కోసం కృషి చేశారని తెలిపారు. అధికార పీటమెక్కిన కూటమి రెండేళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు 12 సంవత్సరాల కాలంలో నిత్యావసర వస్తువుల ధరలు 400 రెట్లు పెరిగాయని, అయితే కార్మికులకు ఇచ్చే వేతనాల్లో మాత్రం ఎటువంటి పెరుగుదల కనిపించడం లేదన్నారు. కష్టపడి పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ హిందూపురం అధ్యక్షులు నరసింహమూర్తి, కార్యదర్శి మురళి, కోశాధికారి మల్లయ్య, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, కుమార్, శ్రీరాములు, సహాయ కార్యదర్శులు రంగనాథ్, కిరణ్, నర్సింహమూర్తి, బాబయ్య, మహిళా నాయకురాళ్లు మహేశ్వరి, ఈశ్వరమ్మ, కవిత, గంగరత్నం, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## హంద్రీనీవా కాలువలో పడి బీటెక్ విద్యార్థి మృతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పశువులకు నీరు తాపేందుకు హంద్రీనీవా కాలువ వద్దకు తీసుకెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి ఓ బీటెక్ విద్యార్థి మృతి చెందిన సంఘటన శుక్రవారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని రాచపల్లి వద్ద జరిగింది. బీటెక్ చదువుతున్న చేతన్ రెడ్డి అనే యువకుడు తమ పశువులకు నీరు తాగించేందుకు సమీపంలో ఉన్న హంద్రీనీవా కాలువ వద్దకు తీసుకెళ్లారు. ప్రమాదవశాత్తు చేతన్ రెడ్డి కాలువలో పడి మునిగిపోయారు. గమనించిన కొందరు కాలువలోకి గాలించినా ఫలితం లేకపోవడంతో హిందూపురం అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. దీంతో అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలాన్ని చేరుకొని గాలించి మృతదేహాన్ని వెలికి తీశారు. మృతదేహాన్ని చూసిన వెంటనే కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా రోదించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రతి శుక్రవారం 'డ్రై డే' పాటించాలి

### - జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాజా మౌనుద్దీన్



ప్రజాభూమి, వేంపల్లె
మండల పరిధిలోని అయ్యావారిపల్లె గ్రామంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాజా మౌనుద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం 'ఫ్రైడే-డ్రై డే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని పలు వీధుల్లో పర్యటించి నిల్వ ఉన్న నీటిని పరిశీలించారు. అనంతరం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డాక్టర్ ఖాజా మౌనుద్దీన్ ప్రజలకు పలు కీలక సూచనలు, సలహాలు అందించారు. వర్షాకాలం నేపథ్యంలో నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో దోమలు పెరిగి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని డాక్టర్ ఖాజా మౌనుద్దీన్ తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ప్రతి శుక్రవారం తప్పనిసరిగా 'డ్రై డే' పాటించాలని కోరారు. ఇంట్లోని ఎయిర్ కూలర్లు, ఫ్రిజ్ వెనుక భాగం, పూల కుండీలు, పాత టైర్లు, పగిలిన డబ్బాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి కాలానుగుణ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. జ్వరం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు. దోమల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అలాగే నిల్వ ఉన్న నీటిపై ఆయిల్ బాల్స్ వేయడం లేదా బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి చర్యలు చేపట్టాలని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పృథ్వి కుమార్ రెడ్డి, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, సీనియర్ అసిస్టెంట్ నరేష్, సూపర్‌వైజర్లు అంకయ్య, అరుణాదేవి, సీహెచ్‌వో భరణి, ఆరోగ్య కార్యకర్త భారతి, ఆశా కార్యకర్త వసుంధర తదితరులు పాల్గొన్నారు.

# కడపలో మత సామరస్యాన్ని కాపాడగలిగేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే

### కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య



ప్రజా భూమి, కడప సిటీ :
కడపపట్టణంలోని అల్మాస్పేట్లో మే 9న జరిగిన ఘటనకు టిడిపి, వైఎస్సార్సీపీ, బీజేపీ పార్టీలే బాధ్యత వహించాలని కాంగ్రెస్ పార్టీ కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య ఆరోపించారు. పోలీసు శాఖ కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులలోనే ఈ విషయా లుస్పష్టంగా వెలుగుచూశాయని శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ఇటువంటి మత సామరస్యాన్ని దెబ్బ తీసే ఘటనలు ఎన్నడూ చోట చేసుకోలేదని ఆయన తెలిపా రు.అన్ని మతాలు,అన్ని వర్గా ల ప్రజలను సమానంగా గౌర విస్తూముందుకు తీసుకెళ్లగలిగిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీయే నని అన్నారు.అల్మాస్పేట్ ఘ టన జరిగినప్పటి నుండి ఇప్ప టివరకు తెలుగుదేశం పార్టీ ఎ మ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి ఆ ప్రాంతాన్ని సందర్శించకపోవడం ప్రజల్లోఅనేక అనుమానాలకు తావిస్తోందని ఆయన విమర్శించారు. ప్రజాప్రతినిధిగా బాధ్యత వహించాల్సిన సమయంలో ప్రజల వద్దకు వెళ్లక పోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.కడపమున్సిపల్ కార్యాలయంలో జరిగిన సాధ రణ సమావేశంలో టిప్పు సు ల్తాన్ సర్కిల్కు సంబంధించిన తీర్మానంనిజంగా ఆమోదించబడిందా లేదాఅన్న విషయాన్ని అధికారులుస్పష్టంగావెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల్లో అపోహలు లేకుండా నిజానిజాలను బయటపెట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ప్రస్తుతం ఉన్న అన్నిరాజకీయ పార్టీల అవకాశవాదరాజకీయాలను, అవినీతిధోరణులను ప్రజలు గమనించాలని బండి జకరయ్య కోరారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్పార్టీకి విజయంచేకూర్చి కడప అభివృద్ధికి ప్రజలు తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# క్రమశిక్షణతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

### - ఉచిత వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి- తహశీల్దార్ మోహన్ కృష్ణ




ప్రజాభూమి, వేంపల్లె
క్రమశిక్షణతో పాటు మంచి చదువు ఉంటేనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తహశీల్దార్ మోహన్ కృష్ణ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణ తరగతులను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మోహన్ కృష్ణ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండేందుకు ఇంగ్లీష్, గణితం, సైన్స్, జనరల్ నాలెడ్జ్ వంటి అంశాలపై ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యాభివృద్ధి సాధించాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలపైనా ఆసక్తి పెంపొందించుకోవాలని, కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. చెడు అలవాట్లకు లోనైతే భవిష్యత్తు దెబ్బతింటుందని హెచ్చరించారు. చదువు, క్రీడల్లో ప్రతిభ కనబరిచే వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు. శిక్షణ తరగతుల్లో ప్రతిభ చూపుతున్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ నిర్వాహకులు రామాంజనేయులు, పుల్లయ్య, ఈశ్వరయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డెంగ్యూపై అప్రమత్తంగా ఉండాలి

### - మే 16న జాతీయ డెంగ్యూ దినోత్సవం
### - జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఖాజా మౌనద్దీన్



ప్రజాభూమి, వేంపల్లె
డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాజా మౌనద్దీన్ సూచించారు. మే 16 జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా మండలంలోని తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. డెంగ్యూ నివారణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటిస్తూ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఒక చెంచా నీటిలో కూడా ఎడిస్ దోమలు గుడ్లు పెడతాయని తెలిపారు. డెంగ్యూ వ్యాప్తి చేసే దోమలు పగటిపూట మాత్రమే కుడతాయని, చిన్నారులకు పూర్తిగా శరీరాన్ని కప్పే దుస్తులు వేయాలని సూచించారు. ఓవర్ హెడ్ ట్యాంకులు, సెప్టిక్ ట్యాంక్ పైపులకు నెట్లు ఏర్పాటు చేసుకోవాలని, పూల కుండీలు, ఫ్రిజ్ ట్రేలను తరచూ శుభ్రం చేయాలని తెలిపారు. తీవ్రమైన జ్వరం, కళ్ల వెనుక నొప్పి, కీళ్ల నొప్పులు డెంగ్యూ ప్రధాన లక్షణాలని చెప్పారు. జ్వరం వచ్చినప్పుడు సొంత వైద్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. డెంగ్యూ బాధితులు పండ్ల రసాలు, కొబ్బరి నీళు వంటి ద్రవ పదార్థాలు అధికంగా తీసుకోవాలని తెలిపారు. పులివెందుల డివిజన్ పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో తగినన్ని మందులు, టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. డెంగ్యూ దినోత్సవం సందర్భంగా అన్ని ఆరోగ్య కేంద్రాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించాలని డాక్టర్ ఖాజా మౌనద్దీన్ సూచించారు. దోమల పెరుగుదలను అరికట్టడం ద్వారానే డెంగ్యూను నియంత్రించగలమని, ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లె వైద్యాధికారి డాక్టర్ పృథ్వి కుమార్ రెడ్డి, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే లక్ష్యంగా మానవత సంస్థ సేవా కార్యక్రమాలు

### - దాతల సహకారంతో బాడీ ఫ్రీజర్స్ నిల్వ కేంద్రం ప్రారంభం



ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన బాడీ ఫ్రీజర్స్ నిల్వ కేంద్రం నూతన భవనాన్ని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వేంపల్లె శాఖ చైర్మన్ చక్రపాణి రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు, మానవత కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ సమాజ సేవే లక్ష్యంగా మానవత సంస్థ నిరంతరం ప్రజలకు అండగా నిలుస్తోందని తెలిపారు. బాడీ ఫ్రీజర్స్ అవసరం ప్రతి కుటుంబానికి ఎప్పుడో ఒకప్పుడు ఎదురయ్యే పరిస్థితి కావచ్చని, అలాంటి సమయంలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ సేవ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ నూతన భవన నిర్మాణానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమన్నారు. అనంతరం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు మాట్లాడుతూ మానవత సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో బాడీ ఫ్రీజర్స్ సేవలు అందుబాటులో ఉండటం బాధిత కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తుందని అన్నారు. దాతల సహకారం ఎప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ఉపయోగపడే విధంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు డా. రంగయ్య, చల్లా బాలాజీ, సుభాష్, గంగయ్య, రామమునిరెడ్డి, దాతలు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలో 'పులివెందుల ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ





ప్రజాభూమి,పులివెందుల
ఈ ఏడాది 2026 తమ కళాశాల విద్యార్థులు ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ నిర్వహిం చిన 'ఏపీ పీజీఈసెట్' పరీక్షలో రాష్ట్రం లోనే ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించారని పులివెందుల ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ తెలిపారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ మాట్లాడుతూ ఈ ఏడాది ఏపీ పీజీఈసెట్ ప్రకటిం చిన ఫలితాల్లో ఫుడ్ టెక్నాలజీ సబ్జెక్టుకు సంబంధిం చి, సుప్రియ అనే కళాశాల విద్యార్థినికి రాష్ట్రంలో మొదటి ర్యాంకు వచ్చిందని, అలాగే కావ్యప్రియ అనే మరో విద్యార్థినికి రాష్ట్రంలో రెండవ ర్యాంకు వచ్చిందని, ఈ ఫలితాలు పులివెందుల ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలకు, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి గర్వకార ణమని తెలిపారు. అలాగే ఇద్దరు విద్యార్థులు కావ్య ప్రియ, రాజ్ కుమార్ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ద్వారా నిర్వహించబడే కామన్ యూనివ ర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ పోటీ పరీక్షలో కూడా అర్హత సాధించారని తద్వారా కేంద్ర విశ్వవిద్యాలయాలలో పీజీ అభ్యసించుటకు ప్రవేశం పొందడానికి అర్హత సాధించిందని తెలిపారు. రాబోయే ఐకార్ పీజీ పోటీ పరీక్షలో మరింత మంది విద్యార్థులు ఇటు వంటి ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన ఇద్దరు విద్యార్థినులును, ఇటువంటి ఉత్తమ ఫలితాలకు కారణమైన కళాశాల అధ్యాపకులను అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ ప్రత్యేకంగా అభినందించారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరంలో కూడా గేట్ వంటి పోటీ పరీక్షలలో తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఇటువంటి ఉత్తమ ఫలితాలకు కారణం అంకితభావం గల అధ్యాపకులు, తరగతుల బోధన, అత్యాధునిక ప్రయోగశాలలు పులివెందుల ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఉండడం వలన సాధ్యమైందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ మాట్లాడుతూ గత సంవత్సరం నుండి పులివెందుల ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో, ఎం.టెక్ (ఫుడ్ టెక్నాలజీ) ఫుడ్ ప్రాసెస్ ఇంజినీరింగ్ కోర్సు కూడా ప్రారంభించామని తెలిపారు. కళాశాలలో ఎంటెక్ కోర్సు అభ్యసించాలనుకునే విద్యార్థులు తప్పనిసరిగా ఐకార్ పీజీ పరీక్ష ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ గ్రూప్ సబ్జెక్టులో రాసి, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వహించే కౌన్సిలింగ్ లో పాల్గొనాలని తెలియజేశారు.

# తాగునీటి సమస్య పరిష్కారానికి స్పందించిన సింగారెడ్డి జయరామి రెడ్డి

### - సొంత నిధులతో మోటర్ మరమ్మత్తులు
### - జగనన్న కాలనీలో తాగునీటి సమస్యకు పరిష్కారం

ప్రజాభూమి, వేంపల్లె
మండలంలోని చింతలమడుగుపల్లి గ్రామ సమీపంలోని జగనన్న కాలనీలో గత వారం రోజులుగా నెలకొన్న తాగునీటి సమస్యను జిల్లా టిడిపి మాజీ కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి సొంత నిధులతో పరిష్కరించారు. తాగునీటి మోటర్ మరమ్మత్తులకు గురికావడంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని కాలనీ వాసులు సింగారెడ్డి జయరామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లి, పంచాయతీ అధికారులకు పలుమార్లు తెలియజేసినా సమస్య పరిష్కారం కాలేదని వాపోయారు. దీనిపై స్పందించిన జయరామి రెడ్డి వెంటనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి, తన సొంత నిధులతో ప్రయివేటు మెకానిక్‌లను ఏర్పాటు చేసి మోటర్ మరమ్మత్తులు చేయించారు. ఈ పనులను ఆయన కుమారుడు, టిడిపి యువ నాయకుడు సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి (బుజ్జి) దగ్గరుండి పర్యవేక్షించారు. దీంతో జగనన్న కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారమైంది. అడిగిన వెంటనే స్పందించి సొంత నిధులతో తాగునీటి సమస్యను పరిష్కరించిన సింగారెడ్డి జయరామిరెడ్డి, శివకృష్ణారెడ్డి (బుజ్జి)లకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్, రామాంజనేయులు, రమణ, యోగీశ్వర రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# పెంచిన ఎరువుల ధరలు తక్షణమే తగ్గించాలి



ప్రజాభూమి,పులివెందుల
కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకోవడం వల్ల రైతాంగం మీద అధిక భారం పడే అవకాశం ఉందని, ఇప్పటికే రైతులు గిట్టుబాటు ధర లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని కావున పెంచిన ఎరువులు ధరలు తక్షణమే తగ్గించాలని పులివెందుల నియోజకవర్గ రైతు విభాగపు అధ్యక్షుడు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అతివృష్టి, అనావృ ష్టితో అల్లాడిపోతున్నారని ధరలు ఉన్నప్పుడు పంట లేకపోవడం బాగా పంట పండినప్పుడు ధరలు లేకపోవడంతో రైతులు అప్పుల పాలయ్యా రు అన్నారు. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలను 300 నుంచి 600 వరకు పెంచడం అన్యాయమన్నారు. ఎరువుల ఎరువుల ధరలు పెంచే ప్రభుత్వాలు పంటలకు మద్దతు ధర పెంచ డానికి ఎందుకు ముందుకు రావడంలేదని ఆయన ప్రశ్నించారు. పెరిగిన సాగు ఖర్చులతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉందని కావున ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకొని పెంచిన ఎరువుల ధరలను తక్షణమే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.

# స్మార్ట్ కిచెన్ నిర్మాణాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ భావన



ప్రజాభూమి, సిద్ధవటం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్మార్ట్ కిచెన్ లను నిర్మిస్తోందని రాజంపేట సబ్ కలెక్టర్ భావన తెలిపారు. మండల కేంద్రమైన సిద్ధవటం ఎగువపేట జెడ్పీ ఉన్నత పాఠశాల పక్కన నిర్మాణంలో ఉన్న స్మార్ట్ కిచెన్ ను శుక్రవారం ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కడప జిల్లాలో స్మార్ట్ కిచెన్ లను పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకుని, రాష్ట్రవ్యాప్తంగా వీటిని నిర్మిస్తున్నారని పేర్కొన్నారు. సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాల్లో ఈ నిర్మాణాలు పూర్తయితే.. ఆయా మండలాల్లోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు ఇక్కడి నుంచే మధ్యాహ్న భోజనం సరఫరా జరుగుతుందని వివరించారు. స్మార్ట్ కిచెన్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా సంబంధిత గుత్తేదారుతో మాట్లాడాలని ఆమె అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మాధవి లత, ఎంపీడీఓ ఫణి రాజకుమారి, డిప్యూటీ ఎంపీడీఓ మెహెతాబ్ యాస్మిన్, పంచాయతీరాజ్ ఏఈ నాగరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గురు ప్రసాద్, ఎంఈఓ-2 అరుణ, జెడ్పీ హెచ్ఎం సునీత, డిఎల్డీఓ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధవటంలో పారిశుధ్య లోపం

### విష జ్వరాల భయంతో ప్రజల ఆగ్రహం



ప్రజాభూమి, సిద్ధవటం: మండల కేంద్రమైన సిద్ధవటంలోని మఠం వీధిలో పారిశుధ్యం పూర్తిగా పడకవేసింది. మురుగునీరు నిలిచిపోయి రహదారులు కంపు కొడుతుండటంతో దోమలు విపరీతంగా వ్యాప్తి చెందుతున్నాయి. దీనివల్ల విష జ్వరాలు సోకే ప్రమాదం ఉందని స్థానిక ప్రజలు శుక్రవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులకు సమస్యలు వివరించినా పారిశుధ్య పనులు చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయమై మండల విస్తరణ అధికారి మెహతాబ్ యాస్మిన్ ని వివరణ కోరగా.. మఠం వీధిలో ఉన్న పారిశుధ్య లోపాన్ని, మురుగునీటిని తొలగించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటామన్నారు. పారిశుధ్య కార్మికులతో తక్షణమే పనులు చేయించి, దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ పిచికారీ చేయిస్తామని ఆమె హామీ ఇచ్చారు.

## కోరం లేక సిద్ధవటం మండల సర్వసభ్య సమావేశం వాయిదా



ప్రజాభూమి, సిద్ధవటం: మండల కేంద్రంలోని ఎంపీపీ సభా భవనంలో శుక్రవారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేకపోవడంతో వాయిదా పడింది. 11మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా, ఎంపీపీ మినహా జడ్పీటీసీ, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎవరూ హాజరు కాలేదు. ఎంపీపీ జ్యోతి వెంకటమ్మ అధ్యక్షతన జరగాల్సిన ఈ సమావేశాన్ని కోరం లేని కారణంగా వాయిదా వేస్తున్నట్లు, తదుపరి తేదీని త్వరలోనే ప్రకటిస్తామని మండల అభివృద్ధి అధికారి ఫణి రాజకుమారి తెలిపారు. అయితే, అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఎంపీపీ ప్రతినిధి జ్యోతి చంద్రశేఖర్ ఆరోపించారు. ఎంపీటీసీలకు కేవలం వాట్సాప్ ద్వారా సమాచారం ఇచ్చారని, కనీసం ఫోన్ చేసి పిలవలేదని మండిపడ్డారు. ప్రజాప్రతినిధులకు సరైన గౌరవం ఇవ్వనప్పుడు సమావేశానికి ఎందుకు వస్తారని ఆయన ప్రశ్నించారు. కాగా, ఈ సమావేశానికి వైద్య, రెవెన్యూ శాఖల అధికారులు కూడా గైర్హాజరయ్యారు. కార్యక్రమంలో మండల ఎస్సై హారిక, ఈఓపీఆర్డీ మెహతాబ్ యాస్మిన్, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సిద్ధవటంలో 'కిషోర వికాసం'

### రక్తహీనతపై అవగాహన



ప్రజాభూమి, సిద్ధవటం: మండల పరిధిలోని వంతాటిపల్లి మెయిన్ అంగన్‌వాడీ కేంద్రంలో 'కిషోర వికాసం' కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐసీడీఎస్ కడప అర్బన్ సీడీపీఓ ఎన్. శోభారాణి మాట్లాడుతూ, కౌమారదశలో ఐరన్ లోపం వల్ల రక్తహీనత (అనీమియా) ఏర్పడుతుందని హెచ్చరించారు. శరీరంలో ఆక్సిజన్ సరఫరాకు అవసరమైన హీమోగ్లోబిన్ ఉత్పత్తి కాకపోవడమే దీనికి ప్రధాన కారణమన్నారు.అలసట, బలహీనత, పాలిపోయిన చర్మం, మైకము వంటివి రక్తహీనత ప్రధాన లక్షణాలని ఆమె పేర్కొన్నారు. తేలికపాటి లక్షణాలను గుర్తించడం కష్టం కాబట్టి, ముందస్తు రక్త పరీక్షలు చేయించుకోవడం ఎంతో ముఖ్యమని సూచించారు. నివారణకు గాను మాంసం, గుడ్లు, ఆకుకూరలు, సిట్రస్ పండ్లు వంటి ఐరన్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు నులిపురుగుల నివారణ మాత్రలు వాడాలని తెలిపారు. రక్తహీనత ఉన్నవారు ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలను క్రమం తప్పకుండా వాడాలన్నారు. కిశోర బాలబాలికలు తమ ఆరోగ్యం, భద్రత, విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించి ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సిబ్బంది వరలక్ష్మీదేవి, శ్రీవిద్య, మహిళా పోలీస్ సాయి భానుశ్రీ, అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు, కిశోర బాలబాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనాధలను ఆదుకోవడం మానవ ధర్మం

### - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్



ప్రజాభూమి, వేంపల్లె
అనాధలను ఆదుకోవడం మానవ ధర్మం అని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. అమెరికాలో స్థిరపడ్డ తన మిత్రుడు తొండమనాటి సుభాష్ కుమార్తె హాసిని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు స్థానిక రాజీవ్‌నగర్ కాలనీలోని అమ్మ అనాధాశ్రమంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి అన్నదానంతో పాటు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా సమాజంలో నిరాధార వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తూ వారిని సొంతవారిలా చూసుకుంటున్న దేరంగుల వెంకటసుబ్బయ్యను అభినందించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, ఘనబోయిన రవి యాదవ్, సలీం, ప్రసాద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

శనివారం 16 మే 2026

## జె ,ఎఫ్ ,ఏ, ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
# ఫ్రీ కోచింగ్, క్యాంప్ ప్రారంభం



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట. రేణిగుంట మండలం పి, ఎం ,హై స్కూల్ గ్రౌండ్స్ లో 17 వ ఫ్రీ ఫుట్బాల్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం, 16 సంవత్సరాలుగా జే,ఎఫ్,ఏ ఫుట్ బాల్ అసోసియేషన్ నిర్వహిస్తున్నారు ఈ



సంవత్సరం 2026 శుక్రవారం రోజు నుండి ప్రారంభమై 30వ తారీకు వరకు, పిల్లలకు ఉచితముగా కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తామన్నారు. గత సంవత్సరం 120 మంది హాజరు కాగా ఈ సంవత్సరం 150 దాటుతుందని అంచనా, ముఖ్య అతిథులుగా లోకల్ పాస్టర్ డాక్టర్ కేపీ లూథర్ బాబు, ఎస్పై హరీష, చైర్మన్ కె.పి జయకర్, యేసురత్నం,రెవరెండ్ సతీష్, రెవరెండ్ దీపక్,రెవరెండ్ నోవా, డాక్టర్ సుధాకర్,ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ప్రభాకర్, హెడ్ కానిస్టేబుల్ ఉమా, తిరుపతి కోచ్ రమేష్, ఎక్స్ఆర్మీ రాజకుమార్, రమేష్, సీనియర్ కోచ్ దీన దయాకర్, సీనియర్ ఫుట్బాల్ ప్లేయర్ శేఖర్ పరమానందం , కెపి దివాకర్, శ్రీరాజ్, శ్రీపతి, సుమన్ స్వామి దాస్, నిఖిల్ సన్నీ, కోచ్ నవీన్ , పిడి సతీష్ బాబు,వీ నవీన్,ఇ భవేష్, లాంబర్ట్ మధుకర్, పాల్గొన్నారు పిల్లలకు ప్రతిరోజు 200 ఎశ్రీ పాలు , గుడ్డు, అరటిపండు, రోజు పౌష్టికాహారం అందించనున్నారు గాజులమండ్యం పోలీస్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో కోడిగుడ్లు ప్రతి సంవత్సరం అందజేస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు,17వ సంవత్సరం జరుపుతున్నందుకు జే,ఏఫ్,ఏ ,సభ్యులందరూ సంతోషం వ్యక్తం చేశారు పిల్లలను పంపిస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు, అమ్మ గుంట ఫౌండేషన్ వారు 150 జెర్సీలను పిల్లలకు ఫ్రీగా అందజేశారు .ఈ సమ్మర్అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఉదయం 5:30 గంటలనుండి 7:30 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుండి 6:30 వరకు సమ్మర్, ఫ్రీ ఫుట్బాల్ కోచింగ్ క్యాంపు నిర్వహించబడుతుందని, ,తెలిపారు. ఈ సందర్భంగా, అమ్మ చారిటబుల్ ట్రస్ట్, మరియు ప్రతి సంవత్సరం విరాళాల దాత పిల్లపాలెం మోహన్ రెడ్డికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో వైభవంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

కలియుగ వైకుంఠంగా వెలుగొందుతున్న తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో మే 23 నుండి 31వ తేదీ వరకు నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు ముందుగా మే 18న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం వైభవంగా నిర్వహించనున్నారు. ఆలయ పవిత్రత, ఆధ్యాత్మిక శోభను మరింత పెంపొందించే ఈ విశిష్ట కార్యక్రమం వైష్ణవ సంప్రదాయంలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం నిర్వహిస్తారు.ఈ సందర్భంగా ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఈ పవిత్ర కార్యక్రమంలో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితరాలను శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ వంటి సుగంధ ద్రవ్యాలతో తయారుచేసిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం ఉదయం 9.30 గంటల నుండి భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు.

# టీటీడీ ఇన్నోవా కారు విరాళం



ప్రజా భూమి ప్రతినిధి తిరుమల

చెన్నైకు చెందిన పోసన ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండీ శ్రీ మగేష్ సుందర్ శుక్రవారం టీటీడీకి రూ.40 లక్షలు విలువచేసే టోయోటా ఇన్నోవా హైక్రాస్ వి.జెడ్ మోడల్ కారును విరాళంగా అందించారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయంలో ముందు కారుకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథంకు కారు తాళాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీటీడీ డీఐ శ్రీ కృష్ణయ్య పాల్గొన్నారు.

# ఎర్రచందనం స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష - రూ.3లక్షల జరిమానా

## తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 3లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి శుక్రవారం తీర్పు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ శేషాచలం రిజ ర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను అరిక ట్టే లక్ష్యంతో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం కఠిన చర్యలు అమలు చేస్తోంది. ఆర్ఎస్ఎఎస్టీఎఫ్ హెడ్ ఎల్ సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 27/2019 కేసులో ఈ ముద్దాయి తిరుపతి–చెన్నై రోడ్ లోని గాజులమండ్యం జంక్షన్ వద్ద అరెస్టయ్యాడు. ఈ వ్యక్తి తమిళనాడు, వేలూరు జిల్లా ఆర్కాట్ తాలూకా,మొస్సూర్ పాళ్యం గ్రామానికి చెందినవాడు,కాగా ఇతని నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ. 3లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు అతనిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులోని అతి విలువైన సహజసంపద ఎర్రచందనం చెట్లనునరికి అక్రమ రవాణా చేయడం, అడవిలోకి అక్రమంగా ప్రవేశించే నేరస్తులకు ఇది హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ కులశేఖర్ తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడేలా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు.

# రోడ్డుపై శిథిలాల కుప్పలు.. వాహనదారులకు తిప్పలు

- రాత్రి వేళల్లో ప్రమాదాలకు కేంద్రాలుగామారుతున్న భవన వ్యర్థాలు
- పట్టించుకోని అధికారులు..ప్రాణాలు కోల్పోతున్న వాహనదారులు.



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

తిరుపతి పరిసర ప్రాంతాల్లో రహదారుల వెంట భవన శిథిలాల వ్యర్థాలు పేరుకుపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. పట్టణాలు, గ్రామాల్లో పాత గృహాలను జేసీబీలతో కూల్చివేసి, ఆ శిథిలాలను జాతీయ రహదారులు, ప్రధాన రహదారులు, గ్రామీణ రోడ్ల పక్కన నిర్లక్ష్యంగా పోస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ప్రజలు పాత ఇళ్ల స్థానంలో ఆధునిక నమూనాలతో కొత్త గృహాలను నిర్మించుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో కూల్చివేసిన భవనాల నుంచి వచ్చిన ఇటుక ముక్కలు, సిమెంట్ గడ్డలు, ఇనుప రాడ్లు, స్టీల్ వ్యర్థాలను సరైన విధంగా తొలగించకుండా రోడ్ల పక్కనే పడేస్తున్నారు. ఫలితంగా రాత్రి వేళల్లో ఇవి స్పష్టంగా కనిపించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.ముఖ్యంగా తనపల్లి, రహదారి పరిసర ప్రాంతాలు, గ్రామీణ ప్రధాన రోడ్ల వెంట పెద్ద ఎత్తున శిథిలాల కుప్పలు కనిపిస్తున్నాయి. రోడ్డు అంచులు ఆక్రమించడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ప్రమాదవశాత్తు వాహనాలు ఈ వ్యర్థాలకు తగిలితే అందులో ఉన్న ఇనుప కమ్మీలు, స్టీల్ రాడ్లు గాయాలకు కారణమవుతున్నాయి. ఇప్పటికే పలువురు వాహనదారులు గాయపడిన ఘటనలు చోటుచేసుకున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఈ వ్యర్థాలు డ్రైనేజీలను మూసివేసి నీటి నిల్వలకు దారితీసే ప్రమాదం కూడా ఉందని ప్రజలు చెబుతున్నారు. రోడ్ల పక్కన పేరుకుపోయిన శిథిలాలు దుమ్ము, ధూళి వ్యాప్తికి కారణమై స్థానికులకు శ్వాసకోశ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పంచాయతీ అధికారులు, భవన నిర్మాణ శాఖ, రహదారుల శాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్ల పక్కన శిథిలాలను వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. భవనాలను కూల్చే యజమానులు తప్పనిసరిగా వ్యర్థాలను డంపింగ్ యార్డులకు తరలించేలా నిబంధనలు అమలు చేయాలని, ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించాలని వాహనదారులు కోరుతున్నారు.

# వినాయక సాగర్ లో ఆట వస్తువులు మరమ్మత్తు చేయండి

## - ఇంచార్జి కమిషనర్ శారదా దేవి



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

నగరపాలక సంస్థ పరిధిలోని వినాయక సాగర్ లో పాడైన ఆట వస్తువులను వెంటనే మరమ్మ తులు చేసి పిల్లలకు అందుబాటులోకి తేవాలని ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం నగరంలోని రైతు బజార్, న్యూ మారుతి నగర్, రాయల్ నగర్, వినాయక సాగర్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులతో పాటు ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను పరిశీలించారు. నగరంలో పారిశుధ్య పనులను మరింత మెరుగ్గా చేపట్టాలని సూచించారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. వినాయక సాగర్ పరిశీలించి ఓపెన్ జిమ్, ఆట వస్తువులు మరమ్మత్తు చేయాలని అధికారులను ఆదేశించారు. స్విమ్మింగ్ పూల్ ను నిబంధనల మేరకు నిర్వహణ చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. మురుగునీటి శుద్ధి చేసే ప్లాంట్ ను మరింత బాగా నిర్వహించాలని నిర్వాహకులను ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఏ సి పి పార్వతి ప్రియ, డిఈ రమణ, శానిటేషన్ సూపర్వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు.

# శ్రీకాళహస్తిలో ఘనంగా బియ్యపు మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు

## 100 బైకులతో భారీ ర్యాలీ.. కాళికాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలంలో వైఎస్ఆర్సిపి మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షుడు, రామాపురం సర్పంచ్ పుట్టం రెడ్డి బాలిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ



వేడుకలు స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా దాదాపు 100 మోటార్ బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అబ్బుట్లపల్లి గ్రామం నుండి ప్రారంభమైన ర్యాలీ పలు గ్రామాల మీదుగా శ్రీకాళహస్తి చేరుకుంది. అనంతరం శ్రీ శ్రీ దక్షిణ కాళికాదేవి ఆలయంలో బియ్యపు మధుసూదన్ రెడ్డి పేరుమీద ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించి, వెయ్యి కొబ్బరికాయలతో అమ్మవారికి హారతులు సమర్పించారు. రాబోయే 2029 ఎన్నికల్లో బియ్యపు మధుసూదన్ రెడ్డి అఖండ మెజారిటీతో శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా గెలుపొందాలని అమ్మవారిని ప్రార్థించారు. తర్వాత భారీ ర్యాలీగా వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయానికి చేరుకున్న కార్యకర్తలు, అభిమానులు బియ్యపు మధుసూదన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అబ్బుట్లపల్లి బూత్ కన్వీనర్ జంగం మాతయ్య, కో కన్వీనర్ పోతురాజు బాలసుబ్రమణ్యం, రామాపురం బాలయ్య, పోతురాజుల దత్తు, వి. మునికృష్ణారెడ్డి, మిట్టకండ్రిగ శివారెడ్డి, ఎం. బత్తిరెడ్డి, ఎం. మునిశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే వైఎస్ఆర్సిపి అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

# నా భర్త ఆచూకీ తెలపండి - భార్య వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి,ఎర్రావారిపాళెం

గత పది రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిన నా భర్త పగడాల పురుషోత్తం (54) కనబడడం లేదని, ఈ వ్యక్తి ఎవరికైనా కనపడేలా తెలియజేయాలని అతను భార్య పగడాల రెడ్డమ్మ తెలిపారు. చంద్రగిరి నియోజక వర్గం ఎర్రావారిపాళెం మండలం కమలయ్యగారిపల్లి పంచాయతీ కలారివాండ్లపల్లికి చెందిన పురుషోత్తంకు కొన్ని రోజులుగా మతిస్థిమితం లేదు. గత 10 రోజుల క్రితం ఇతను ఇంటినుంచి ఎర్రావారిపాళెంకు వెళ్ళి వస్తానని చెప్పి తరువాత రాలేదు. బంధువులల్లో, తెలిసినవారి ఇళ్ళలో వెతికామని, ఆచూకీ దొరకలేదని తెలిసినవాళ్లు ఇతను కనబడితే 7674848260 ఈ నెంబర్ కి ఫోన్ చేసి తెలపాలని, అలా తెలిపిన వారికి తగిన బహుమతి ఇస్తామని మీడియా సమావేశంలో రెడ్డమ్మ తెలిపారు.

# శంకర్ రెడ్డి మృతికి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నివాళులు



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

తిరుపతి రూరల్ మండలం అడపారెడ్డిపల్లి గ్రామంలో నివాసముంటున్న ముమ్మిరెడ్డిగారి శంకర్ రెడ్డి ఆకస్మికంగా మృతి చెందారు. ఆ విషయం తెలుసుకున్న రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి శుక్రవారం మృతుని ఇంటికి చేరుకుని శంకర్ రెడ్డి భౌతిక కాయానికి ఘన



నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. శంకర్ రెడ్డి మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ తన ప్రగాఢ సంతాపాన్ని తెలియపరిచారు. అవిలాల ఎంపీటీసీ హరిక్రిష్ణారెడ్డికి మామ అయిన శంకర్ రెడ్డికి నివాళులు అర్పించిన వారిలో ఎంపీపీ మాదవరెడ్డి, ఎంపీటీసీ మునిరెడ్డి, మాజీ సర్పంచ్ ప్రసాదరెడ్డిలతో పాటు స్థానిక పార్టీ నేతలు వున్నారు.

# ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం- ఎమ్మెల్యే పులివర్తి నాని

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

తిరుపతి రూరల్ మండలం తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో



నియోజకవర్గంలో ని అన్ని మండలాలకు చెందిన పలువురికి సిఎంఆర్ఎఫ్ సహాయనిధి ద్వారా సుమారు 16 లక్షల 24 వేల 125 రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం. అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళారు. స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. కష్టకాలంలో మా కుటుంబాలను ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి, ఎమ్మెల్యే పులివర్తి నాని కి భాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుచానూరు రోడ్డు విస్తరణ పనుల నిర్మాణం కొరకు మాస్టర్ ప్లాన్

## : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్



తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయశీకు వచ్చు భక్తుల సౌకర్యం కొరకు రాక పోకలు సజావుగా ఉండేలా ట్రాఫిక్ సమస్య తీర్చుట కొరకు మాస్టర్ ప్లాన్ లో భాగంగా తిరుచానూరు రోడ్డు విస్తరణ, పార్కింగ్ కు సంబంధించిన పనుల పై టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, ఎస్పీ సుబ్బరాయుడు, సి వి ఎస్ ఓ మురళి కృష్ణ తో కలిసి తుడా, టిటిడి వారు తయారు చేసిన మాస్టర్ ప్లాన్ ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్.. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాలు, సాధారణ రోజుల్లో కూడా తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని ఎక్కువ శాతం భక్తులు దర్శించుకుంటారని తెలిపారు. అందులో భాగంగానే తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయశీకు వచ్చు భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఉండేందుకు ఆలయ పరిసరాలలో రద్దీని తగ్గించేందుకు భక్తులకు మెరుగైన దర్శన అనుభూతి కలిగించేలా రోడ్డు నిర్మాణశీ, పార్కింగ్ పనులను చేపట్టాలని తెలిపారు. రోడ్డు నిర్మాణం, పార్కింగ్ పనులు చాలా ముఖ్యమైనవి అనీ ప్రణాళిక బద్ధంగా పనులు పూర్తి కావాలన్నారు. టిటిడి జేఈవో, తుడా సిపిఓ రోడ్డు నిర్మాణం, పార్కింగ్ కు సంబంధించి సుదీర్ఘంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ప్లాన్ గురించి జిల్లా కలెక్టర్ కు విపులంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఇంచార్జీ కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, అడిషనల్ ఎస్పీ రవి మనోహరచారి, తిరుపతి ఆర్టీవో రామ్మోహన్, ఏ డి సర్వేయర్ అరుణ్ కుమార్, సూపర్డెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, ఆర్ అండ్ బి ఎస్ ఈ సుధాకర్ నాయక్, తుడా ఎస్ఈ రవీంద్ర, తుడా సి పి ఓ దేవి , టీటీడీ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సత్యవేడు మండలం లో చేపట్టిన భూ సేకరణకు గ్రామస్తులు సహకరించాలి

## భూములిచ్చిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

## :జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు



ప్రజా భూమి ప్రతినిధి,సత్యవేడు,

పరిశ్రమ ఏర్పాటుకు సత్యవేడు మండలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ సేకరణకు గ్రామస్తులు సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు పేర్కొన్నారు. శుక్రవారం సత్యవేడు మం డలంలో సత్యవేడు తహశీల్దార్ కార్యాలయంలో ఇరుగళం, కోళ్లడం గ్రామస్థులతో భూ సేకరణకు సంబంధించి భూమి రేటు పై సూళ్లూరుపేట ఆర్డిఓ దేవేంద్రరెడ్డితో కలసి జిల్లా జాయింట్ కలెక్టర్ గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూళ్ళూరుపేట నియోజకవర్గం సత్యవేడు మండల పరిధిలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూ సేకరణను చేపట్టిందని, ఇందుకు గానూ కోళ్లడం, ఇరుగుళం గ్రామంలో భూ సేకరణ చేపడుతున్నట్లు తెలిపారు. భూసేకరణకు గ్రామస్తులు సకరించాలని, భూములు సమర్పించిన గ్రామస్థులను ప్రభుత్వం ఆదుకుంటుందని, నిబంధనల మేరకు భూ పరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు తహశీల్దార్ శివ ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో అంగరంగ వైభవంగా మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు

- పోయింది అధికారమే, అభిమానం కాదు!
- అంబరాన్ని అంటిన మాజీ శాసనసభ్యులు జన్మదిన సంబరాలు!
- స్వచ్ఛందంగా తరలివచ్చి ఆశీర్వదించిన ప్రజలు,వైఎస్ఆర్ పార్టీ శ్రేణులు !





ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి పట్టణం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి , ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం మరియు శ్రీకాళహస్తి నియోజకవర్గ పట్టణ ప్రముఖులు, ప్రజలు,కార్యకర్తలు, నాయకులు ఎక్స్ ఎమ్మెల్యే ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ అర్ధనారీశ్వర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని తన పుట్టినరోజు సందర్భంగా సతీ సమేతంగా దర్శించుకున్నారు.అనంతరం అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించడానికి విచ్చేసిన అందరికీ భోజన ఏర్పాట్లు చేసి అనంతరం వారితో కలిసి భోజనం చేశారు మాజీ ఎమ్మెల్యే . మాజీ శాసనసభ్యుల వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరూ తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు,పగడాల రాజు,సిద్దాగుంట సుధాకర్ రెడ్డి, తిరుమలరెడ్డి,ఎంపీపీ హరి ప్రసాద్ రెడ్డి,ఎంపీపీ నిర్మలమ్మ,జడ్పిటిసి సంధ్యారాణి,గున్నేరీ కిషోర్ రెడ్డి,కూనాటి రమణయ్య యాదవ్,బర్రి సుదర్శన్ రెడ్డి,వయ్యాల కృష్ణారెడ్డి, చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సిరాజ్ భాష,ఉత్తరాజి శరవణ కుమార్,మున్నా రాయల్, కంట ఉదయ్ కుమార్,జై శ్యామ్ రాయల్, శ్రీవారి సురేష్,పటాన్ ఫరీద్,గోరా,మాజీ ఎంపీపీ కోవి చంద్రయ్య నాయుడు,గంగారి రమేష్,ప్రభాకర్, శ్రీధర్ రెడ్డి,నగేష్ తదితర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# గృహ గణనను వేగవంతంగా పూర్తి చేయాలి

## ఈనెల 20లోపు ఎన్యుమరేషన్ పూర్తి చేయాలని ఎన్యుమరేటర్లకు ఎంపీడీవో వెంకటరత్నమ్మ ఆదేశాలు

ప్రజా భూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి. ఎన్ కండ్రిగ మండలంలోని నెర్నికండ్రిగ గ్రామపంచాయతీలో కొనసాగుతున్న గృహ గణన కార్యక్రమాన్ని ఎంపీడీవో వెంకటరత్నమ్మ శుక్రవారం ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు. హెచ్ఎల్బీ నంబర్--0057 పరిధిలో జరుగుతున్న సర్వే పనులను తనిఖీ చేసి, ఎన్యుమరేటర్లు సేకరిస్తున్న వివరాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గృహ గణన కార్యక్రమం ప్రభుత్వానికి అత్యంత కీలకమైన సమాచార సేకరణ ప్రక్రియ అని తెలిపారు. గ్రామాల్లోని ప్రతి ఇంటి వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం, నివాస పరిస్థితులు, సామాజిక మరియు ఆర్థిక అంశాలకు సంబంధించిన వివరాలు ఖచ్చితంగా నమోదు కావాలని సూచించారు. ఎటువంటి పొరపాట్లు లేకుండా ఇంటింటికి వెళ్లి పూర్తి వివరాలు నమోదు చేయాలని, ఒక్క కుటుంబం కూడా సర్వేకు దూరం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మండలంలోని అన్ని ఎన్యుమరేటర్లు ఈనెల 20వ తేదీలోపు గృహ గణన ప్రక్రియను పూర్తిచేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పనులను ఆలస్యం చేయకుండా వేగవంతంగా పూర్తి చేయాలని, నమోదు చేసే ప్రతి వివరంలో నాణ్యత మరియు



పారదర్శకత పాటించాలని సూచించారు. అధికారులు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ప్రభుత్వానికి సరైన గణాంకాలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, గ్రామాల అవసరాల గుర్తింపులో గృహ గణన గణాంకాలు కీలకపాత్ర పోషిస్తాయని ఎంపీడీవో పేర్కొన్నారు. ప్రజలు కూడా సర్వే సిబ్బందికి పూర్తి సహకారం అందించి సరైన సమాచారం ఇవ్వాలని కోరారు. సర్వే పనులను క్రమశిక్షణతో నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్లను అభినందించిన ఎంపీడీవో, మిగిలిన పనులను కూడా నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, ఎన్యుమరేటర్లు, వాలంటీర్లు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దశన్న సమర్థవంతమైన సమన్వయకర్త!

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

వైసిపి అరాచకాలకు వ్యతిరేకంగా నిబద్ధతతో పోరాడి, తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అందరినీ ఒక్కతాటిపైకి తీసుకొచ్చి ఎన్డీయే కూటమి విజయమే ధ్యేయంగా పనిచేసే సమర్థవంతమైన సమన్వయకర్త దశన్న యొక్క జన్మదినాన్ని వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి మరియు తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నిబద్ధతతో కృషి చేస్తూనే,



ప్రతీ ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు అండగా నిలబడి, వారి సర్వతోముఖాభివృద్ధి కోసం అటు అధి నాయకత్వంతో, ఇటు క్షేత్ర స్థాయి కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్ళే స్ఫూర్తి ప్రదాత అయిన డా.జి.దశరథాచారి జన్మదినాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఈరోజు వారి స్వగృహంలో దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి మిఠాయిలు పంచి పెట్టారు. ఎన్డీయే కూటమి పార్టీలైన టిడిపి, బిజెపి మరియు జనసేన సమన్వయంతో ముందుకు వెళ్ళి, అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు సయ్యద్ చాంద్ బాషా, కృష్ణమూర్తి, ఖాదర్, చంద్రబాబు, భూపాల్, దుర్గమ్మ, చిన్న, బాలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు వెంకటేశ్వర స్వామి ప్రతిభ అందజేత - యువజన అధ్యక్షులు

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

మాజీ శాసనసభ్యులు పేదల పాలిట పెన్నిధి అభివృద్ధి ప్రదాత బియ్యపు మధుసూదన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆకాశమే హద్దుగా ఆయన అభిమానులు పార్టీ నాయకులు శ్రేణులు, కార్యకర్తలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసేందుకు పెద్ద





ఎత్తున వైయస్సార్సీపి కార్యాలయం లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. అందులో భాగంగా పట్టణ వైఎస్సార్ సీపీ యువజన అధ్యక్షులు మల్లెంబాకం మునికృష్ణారెడ్డి కలంకారి వస్త్రముతో సత్కరించి ఆపద్బాంధవుడైన శ్రీ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ప్రతిభను మాజీ శాసనసభ్యులకు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జ్ఞానంబావారి మధు రెడ్డి వైయస్ఆర్సీపీ న్యాయ సలహాదారుడు సున్నపు లక్ష్మీపతి రెడ్డి పాల్గొన్నారు

# శ్రీ వాయు లింగేశ్వర సేవలో మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులు

**స్వామి అమ్మవార్ల దర్శనానంతరం శేష వస్త్రములతో సత్కరించిన ఆలయ మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు తారక శ్రీనివాసులు**

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి నియోజవర్గ మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి జన్మదిన సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో వారి కుటుంబ సభ్యులకు స్వాగతం పలికిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్వామి అమ్మవార్ల దర్శనం అనంతరం శేష వస్త్రాలతో సత్కరించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని , తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పగడాల రాజు, శరవణ, శ్రీవారి సురేష్, కంట ఉదయ్, ఫాటన్ ఫరీద్,శ్రీను, రామ చంద్ర రెడ్డి,హేమంత్,కార్తీక్,పులి రామచంద్ర, ముని కృష్ణా రెడ్డి,ఎంపీపీ నంద, మధు,ఆజాద్, జ్ఞానప్రసాద్, ప్రసాద్, పాలమంగళం రవి, సుధీర్, ప్రసాద్, ఈశ్వర్ సాయి, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు



# టిడిపి కార్యాలయానికి సైకిల్ పేర్చిన గూడూరు ఎమ్మెల్యే

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల వల్ల ఏర్పడిన అంతర్జాతీయ చమురు సంక్షోభం దృష్ట్యా, ప్రధాని మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఇంధన పొదుపు చర్యలు ఊపందుకున్నాయి. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం “నో వెహికల్ డే”ను ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోంది.ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ తమ కాన్వాయ్ వాహనాలను 50 శాతం తగ్గించుకున్నారు. వారి స్ఫూర్తితో, ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ వారి సొంత కార్లను పక్కనబెట్టారు. సైకిళ్లు, ఎలక్ట్రిక్ బైక్‌లు, సొంత వాహనాల ద్వారా ప్రయాణిస్తూ, ప్రజల్లో ఇంధన పొదుపు, సోలార్ వినియోగంపై చైతన్యం నింపుతున్నారు. అంతర్జాతీయంగా ఇరాన్–అమెరికా ఉద్రికత్తల వల్ల తలెత్తిన చమురు కొరతను అధిగమించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పిలుపునిచ్చిన “నో వెహికల్ డే”కి ఏపీ మంత్రుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. సైకిల్ పై పార్టీ కార్యాలయానికి ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ నో వెహికల్ డే





సందర్భంగా సైకిల్ పై పార్టీ కార్యాలయానికి గూడూరు ఎమ్మెల్యే, రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ వచ్చారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ వాహన వినియోగం తగ్గించమని సూచించారని అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తమ కాన్వాయ్లో వాహనాలు తగ్గించుకున్నారని తెలిపారు. వారి స్ఫూర్తితో రాష్ట్రంలోని ప్రతి పౌరుడు వాహన వినియోగాన్ని వీలైనంత తగ్గించాలన్నారు. ఇరాన్, అమెరికా యుద్ధం కారణంగా ప్రపంచంలో పెద్ద ఎత్తున ఆయిల్ కొరత ఏర్పడుతోందన్నారు. దేశం కోసం పొదుపు అనుసరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రతి ఇంటికీ ఒక సోలార్ కనెక్షన్ ఏర్పాటుకై ప్రజలంతా ముందుకు రావాలని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పిలుపునిచ్చారు.

# అవిలాల వద్ద వేగంగా సాగుతున్న తిరుపతి పార్లమెంట్ కార్యాలయ నిర్మాణం

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతి పార్లమెంట్ -- తిరుపతి నియోజకవర్గ పరిధిలో అవిలాల సమీపంలో నిర్మాణంలో ఉన్న నూతన తిరుపతి జిల్లా పార్లమెంట్ కార్యాలయ నిర్మాణ పనులను శుక్రవారం తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు డాక్టర్ పనబాక లక్ష్మి పరిశీలించారు. కార్యాలయ నిర్మాణ పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించిన ఆమె, పార్టీ కార్యకలాపాలకు మరింత బలోపేతం అయ్యే విధంగా కార్యాలయాన్ని ఆధునిక సౌకర్యాలతో నిర్మించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సమావేశ మందిరాలు, కార్యకర్తలకు అవసరమైన వసతులు, కార్యనిర్వహణకు అనుకూలమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత నిర్వాహకులకు దిశానిర్దేశం చేశారు. నిర్మాణ పనులు నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించిన పనబాక లక్ష్మి, ఈ కార్యాలయం భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాలకు ముఖ్య కేంద్రంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ యశ్వంత్ రెడ్డి, పార్లమెంట్ సెక్రటరీ రేవతి పాల్గొని నిర్మాణ పనుల పురోగతిపై చర్చించారు.

# అమర రాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ తరగతులు ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.




యువతకు నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు పూతలపట్టు మండలం, పెటమిట్ట నందు గల అమర రాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో నేషనల్ అప్రెంటిసిషిప్ ప్రమోషన్ స్కీమ్ (ఎన్ ,ఎ ,పి, ఎస్) కింద ప్రభుత్వం ఆమోదించిన శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి 10వ తరగతి పాస్ లేదా ఫెయిల్, ఇంటర్మీడియట్ పాస్ లేదా ఫెయిల్ అయిన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థుల వయస్సు 16 సంవత్సరాలు పూర్తై 30 సంవత్సరాలు మించకూడదని తెలిపారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు సుమారు రూ.13,392 వరకు స్టైపెండ్ అందజేయబడుతుందని తెలిపారు. శిక్షణ పూర్తయిన అనంతరం ప్రభుత్వం చేత ఆమోదించబడిన సర్టిఫికెట్ కూడా అందజేయబడుతుందని వెల్లడించారు. నైపుణ్యాలను పెంపొందించుకొని మంచి ఉపాధి అవకాశాలను పొందేందుకు యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అమర రాజా స్కిల్ కంపెనీ,నిర్వాహకులు కోరారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ: 25-05-2026 ఇతర వివరాల కొరకు 9100477371 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

# శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజా భూమి ప్రతినిధి,తిరుమల,



రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కుటుంబ సమేతంగా శుక్రవారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. తన మనవరాలి కేశకండన కార్యక్రమం అనంతరం మంత్రి కుటుంబ సభ్యులతో కలిసి రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ ద్వారా సామాన్య భక్తుడిలా స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేయగా, దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. అనంతరం టీటీడీ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాన్ని మంత్రికి అందజేశారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, టీటీడీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ సదస్సును జయప్రదం చేయండి

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



ఈ నెల 17వ తేదీన తిరుపతి బైరాగ పట్టెడలో జరిగే ‘భారత రాజ్యాంగం–సవాళ్లు’ సదస్సును జయప్రదం చేయాలని భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి సభ్యులు పిలుపునిచ్చారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో శుక్రవారం ‘భారత రాజ్యాంగం–సవాళ్లు’ కరపత్రాలను ఆవిష్కరించారు. ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో నానాటికి భారత రాజ్యాంగం ప్రమాదంలో పడుతోందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ఆర్థికవేత్త పరకాల ప్రభాకర్ ప్రస్తుతం భారత రాజ్యాంగానికి ఎదురవుతున్న సవాళ్లు, పరిష్కారాలను సదస్సు ద్వారా విశ్లేషిస్తారనీ, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గంధం మణి, పెనగడం గురవయ్య, వెంకటేష్, గురునాధం, రాజా, అన్వర్ బాషా, ఉస్మాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# మోడీ వైఫల్యం కారణంగానే పెట్రో కష్టాలు - సీపీఎం

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

‘విశ్వగురు’ అని చెప్పుకుంటున్న ప్రధాని నరేంద్ర మోడీ సరైన విదేశాంగ విధానాలను అనుసరించడంలో వైఫల్యం చెందిన కారణంగానే దేశ ప్రజలు పెట్రోలు, గ్యాస్ కష్టాలు పడుతున్నారని సిపిఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి విమర్శించారు. పెరిగిన గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలకు వ్యతిరేకంగా శుక్రవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. యుద్ధం సాకుతో మోడీ ప్రభుత్వం ప్రజలపై పెట్రో భారాలు మోపడం అన్యాయమన్నారు. మొన్న గృహ అవసరాలపై రూ. 70, వ్యాపారావసరాలపై రూ. 1150 గ్యాస్ భారం మోపిన మోడీ నేడు పెట్రోలు, డీజిల్ పై రూ. 3 పెంచడం దుర్మార్గమన్నారు. అమెరికాకు తలొగ్గి మిత్ర దేశాలైన రష్యా, ఇరాన్ నుంచి ఆయిల్ కొనుగోలు చేయకపోవడమే ఇందుకు కారణమన్నారు. ఎఫ్ స్టీన్ ఫైల్స్ నుంచి తప్పించుకునేందుకు మోడీ ట్రంప్ చెప్పినట్లు తలూపుతున్నాడని ఆరోపించారు. మోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పెనగడం గురవయ్య, గురునాధం, రాజా, ఉస్మాన్ బాషా, అన్వర్ బాషా, తదితరులు పాల్గొన్నారు.



## గూడూరు - గ్రిద్దలూరు రహదారి మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలి

### -: 15 రోజుల డెడ్‌లైన్ విధించిన కాంగ్రెస్ నేత - పంటా శ్రీనివాసులు రెడ్డి





ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు నుండి గ్రిద్దలూరు వరకు ఉన్న ప్రధాన రహదారిని తక్షణమే మరమ్మత్తు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ పంటా శ్రీనివాసులు రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 30-05-2026 లోగా పనులు ప్రారంభించకపోతే జూన్ 1 నుండి దఫదఫాలుగా నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. గూడూరు మండలం గూడూరు కేంద్రం నుండి వెంకటగిరి నియోజకవర్గం సైదాపురం మండలం గ్రిద్దలూరుకు వయా విందూరు ద్వారా వెళ్లే ఈ రహదారి గత 12 సంవత్సరాలుగా పూర్తిగా దెబ్బతిన్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రహదారిపై ప్రతిరోజూ సుమారు 7000 మందికి పైగా విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, కూలీలు ప్రయాణిస్తున్నారని, దాదాపు 15 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ రహదారి కారణంగా ఇప్పటివరకు సుమారు 271 మంది ప్రమాదాలకు గురై కాళ్లు, చేతులు, నడుము విరిగి ఆసుపత్రుల పాలయ్యారని, నిండు గర్భిణులు సైతం 23 మందికి పైగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. "ప్రభుత్వం వాహనాలకు అన్ని రకాల పన్నులు వసూలు చేస్తూ కనీస రోడ్డు సౌకర్యం కల్పించకపోవడం దుర్మార్గం" అని మండిపడ్డారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం మరియు ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం రెండూ రహదారి అభివృద్ధిపై హామీలు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి పనులు ప్రారంభించలేదని విమర్శించారు. "డబుల్ రోడ్ మంజూరు అయిందని చెప్పి కాలయాపన చేస్తున్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి సైతం చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నారు కానీ క్షేత్రస్థాయిలో పనులు శూన్యం" అని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రోడ్లు బావున్నారా శాఖ మంత్రి బిసి. జనార్ధన్ రెడ్డి లి వెంటనే జోక్యం చేసుకుని రహదారి మరమ్మత్తు పనులు ప్రారంభించాలని, 15 రోజుల్లోగా యాక్షన్ టేకెన్ రిపోర్ట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విందూరు జంక్షన్ వద్ద రాస్తారోకో, కలెక్టరేట్ ముట్టడి వంటి నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక సబ్ కలెక్టర్ ని, ఆర్ ఎ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. రామాంజనేయులు ని కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ వినతిపత్రం ప్రతులను ఎస్ ఈ ఆర్ అండ్ బి నెల్లూరు, మంత్రి కార్యాలయానికి కూడా పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రామకృష్ణ , చిలకూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలకూరు వేమయ్య , గూడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుబ్బారావు , లీగల్ సెల్ నాయకులు షేక్ రషీద్ , ఎన్ఎస్‌యూఐ నాయకులు అనిల్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగ నాయకులు, బీసీ జిల్లా కాంగ్రెస్ విభాగ నాయకులు గుంటమడుగు సుబ్బు రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి ప్రజావేదికలో 77,000 రూపాయలు రికవరీ ఇద్దరు టీఏలు సస్పెండ్

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

వాకాడు మండలం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక లో 77,000 రూపాయలు రికవరీ తో పాటు టెక్నికల్ అసిస్టెంట్ల ఇద్దరు పై సస్పెండ్ వేటు పడింది. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయం లో ఆ శాఖ పిడి ఎంసి మెద్దిలేటి ఆధ్వర్యంలో ఉపాధి పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని 19 పంచాయతీల నుండి వివిధ అబ్జెక్షన్స్, సంబంధించిన రికవరీ ఉందని ప్రజావేదికలో సోషల్ ఆడిట్ సిబ్బంది సూచించారు, సోషల్ ఆడిట్ సిబ్బంది సూచనల మేరకు పిడి మద్దిలేటి మండలంలోని పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు పనితీరును సక్రమంగా లేదని సోషల్ ఆడిట్ సూచించిన మేరకు 77,000 రూపాయలు రికవరీ ఉందని తెలియజేయడంతో వెంటనే రికవరీ చేయాలని సంబంధించిన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు, గతంలో పనిచేసిన టెక్నికల్ అసిస్టెంట్ రమేష్, టెక్నికల్ అసిస్టెంట్ పి మల్లికార్జున ను పిడి మద్దిలేటి సస్పెండ్ చేస్తున్నట్లు నివేదికలో రాశారన్నారు, ఎంపీడీవో సాయి ప్రసాద్ సోషల్ అడిట్ మేరకు టి ఏ కు వేసిన సస్పెండ్ వేటను ఎంక్వైరీ చేయించాలని పిడి నీ కోరారు, ఎంపీడీవో సూచనల మేరకు త్వరిత గతిన టి ఏలుపై ఎంక్వైరీ వేయిస్తానన్న అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు పనితీరును మార్చుకోవాలని హెచ్చరించారు, ప్రభుత్వ నిబంధన ప్రకారం పని చేయాలని తెలిపారు. ఈ ప్రజా వేదిక కార్యక్రమంలో ఎంపీడీవో సాయి ప్రసాద్, ఏ పీ ఓ విజయ, పి ఆర్ ఏ ఈ కిరణ్, డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ భాగ్య, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## గూడూరు లో జరిగే మినీ మహానాడును విజయవంతం చేద్దాం

### -గూడూరు ఎమ్మెల్యే, రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పిలుపు.

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

తెలుగుదేశం పార్టీ గూడూరు నియోజకవర్గం మినీ మహానాడును విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పా శిం సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని గూడూరు నియోజకవర్గం టీడీపీ క్యాంప్ కార్యాలయంలో తెలుగుదేశంపార్టీరాష్ట్ర,పార్లమెంట్ కమిటీ సభ్యులు మండల కమిటీ సభ్యులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్ లు, మండల అనుబంధం సంఘ సభ్యులతోపలువురు ముఖ్యనాయకులతో మినీమహానాడు నిర్వహణపై సమీక్షా సమావేశం ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లా, కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలం రాచర్లపాడు పరిధిలోని ఇఫ్కో కిసాన్ సెజ్ భూముల్లో పసుపు పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. మే 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు ఈ మహా సభలు జరగనున్నాయి ఈ సభలను విజయవంతం చేయాలనీ ఉద్దేశ్యంతో మే 19 వ తేదీ గూడూరు పట్టణంలోని పి వి ఆర్ కళ్యాణ మండపం నందు గూడూరు నియోజకవర్గం మినీ మహానాడును నిర్వహించనున్నట్లు అయన తెలిపారు. గత రెండేళ్లల్లో మరణించిన వారికి మినీ మహానాడులో సంతాపం తెలపాలని తీ ర్మానించామన్నారు. గూడూరు నియోజకవర్గంలో పార్టీ పరంగా భవిష్యతలో చేపట్టబోయే కార్యక్రమాలను ప్రకటిస్తామన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకువెళ్లేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని సూచించారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత తొలి మినీ మహానాడు కావడంతో నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, అన్ని విభాగాల నా యకులు పెద్దఎత్తున హాజరుకావాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, రాష్ట్ర టీడీపీ నేత నెలబల్లి భాస్కర్ రెడ్డి,టీడీపీ నేత శివ కోటా రెడ్డి, రాష్ట్ర టీడీపీ కార్య నిర్వహణ కార్యదర్శి బిల్లు చెంచు రామయ్య,గూడూరు రూరల్ టీడీపీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు రాజు, టీడీపీ పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, కోట మండలం టీడీపీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి, చిట్టమూరు మండలం టీడీపీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, వాకాడు మండలం టీడీపీ అధ్యక్షులు దువ్వూరు మధుసుధన్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలిల్ అహ్మద్,నెల్లూరు మోహన్, రాష్ట్ర టీడీపీ మహిళ విభాగం కార్యదర్శి మట్టం శ్రావణి, వాకాడు ఏ ఎం సి చైర్ పర్సన్ దార ప్రమీల,పాదర్తి కోటేశ్వరరెడ్డి, పలగాటి జితేంద్ర రెడ్డి,వాకా విజయ్ భాస్కర్ రెడ్డి,సన్నారెడ్డి విజయ్ శేఖర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి,తిరుమూరు దయాకర్,కొకర్ల మధు యాదవ్,షేక్ షంషాద్దీన్,షేక్ నౌషాద్, కోట ఎంపిటిసి దార సురేష్, శంకరయ్య,రమేష్,సురేంద్ర బాబు, తిరుమూరు మురళి, ఇన్నమాల అనుక్,టీడీపీ నాయుకులు, కార్యకర్తలు, టీడీపీ విభాగం కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## సెన్సస్ సర్వేను పరిశీలిస్తున్న తహసిల్దార్

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం లో ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని వాకాడు కొండూరు,బాలిరెడ్డి పాలెం,తిరుమూరు గ్రామాలలో జరుగుతున్న సర్వేను తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ పరిశీలించారు. ఏ ఎస్ ఓ, పంచాయతీ సిబ్బంది ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఏ ఎస్ ఓ సాయి, పంచాయతీ, సచివాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.



## 5వ విడత రీసర్వే గ్రౌండ్ ట్రూతింగ్ మరియు ఈ-కేవైసీ పనులను శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలన

### - జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు

ప్రజా భూమి ప్రతినిధి, సూళ్లూరుపేట/తడ,

సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్ పరిధిలో తడ మండలం పూడి గ్రామంలో జరుగుతున్న 5వ విడత రీసర్వే గ్రౌండ్ ట్రూతింగ్, ఈ-కేవైసీ పనులను సూళ్లూరుపేట ఆర్డీవో దేవేందర్ రెడ్డితో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియను పరిశీలించి, భూ వివరాలు, సరిహద్దులు, రికార్డుల ధృవీకరణ వంటి అంశాలను అధికారులతో సమీక్షించారు. గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ-కేవైసీ నమోదు ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది సమన్వయంతో పని చేయాలని తెలిపారు. రీసర్వే ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైన కార్యక్రమమని పేర్కొన్న జాయింట్ కలెక్టర్, ప్రతి వివరాన్ని ఖచ్చితత్వంతో నమోదు చేయాలని, భవిష్యత్తులో భూ సంబంధిత వివాదాలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది, గ్రామ స్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్వామివారి సన్నిధిని రాజకీయ పునవరాస కేంద్రంగా మార్చిన భూమన సుబ్బారెడ్డి సమాధానం చెప్పాలి

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి వారి కార్యాలయం నందు పత్రికా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ టీటీడీ బోర్డు చైర్మన్‌గా ఉండి స్వామివారి సన్నిధిని రాజకీయ పునరావాస కేంద్రంగా, దోపిడీ అడ్డాగా మార్చిన భూమన ఈరోజు పారదర్శకత గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా, దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. 2019లో శ్రీవాణి ట్రస్ట్ ఏర్పాటు చేసినప్పటి నుంచి కోట్లాది రూపాయల భక్తుల సొమ్మును ఎక్కడికి దారి మళ్లించారో భూమన, సుబ్బారెడ్డి ముఠా సమాధానం చెప్పాలి. ముఖ్యంగా తిరుపతి, పుంగనూరు నియోజకవర్గాల్లో ఈ నిధుల దుర్వినియోగం జరిగిన మాట వాస్తవం కాదా? స్వామివారి దర్శన టికెట్లను సినిమా బ్లాక్ టికెట్ల మాదిరిగా అమ్ముకుని, భక్తుల మనోభావాలతో ఆడుకున్న చరిత్ర వైసీపీ నేతలది. రూ. 11,000 పెట్టి శ్రీవాణి టికెట్ కొన్న భక్తులను రూ. 300 లైన్లలో పంపి అవమానించినప్పుడు మీ ఐటీ పరిజ్ఞానం ఏమైంది భూమన ? కేవలం టికెట్లే కాదు, చివరకు శ్రీవారి తులాభారంలోనూ అవకతవకలకు పాల్పడి స్వామివారి సొమ్మును మేసిన ఘనత మీది కాదా?. ఇంత పాపం చేసి ఈరోజు సిగ్గులేకుండా ఆ నెపాన్ని కూటమి ప్రభుత్వంపై నెట్టాలని చూస్తారా? టీటీడీలో జరిగిన అక్రమాలపై, అధికార దుర్వినియోగంపై విజిలెన్స్ విచారణ జరుగుతుంటే వైసీపీ ముఠా ఎందుకు ఉలిక్కిపడుతోంది?. పందికొక్కుల్లా స్వామివారి సొమ్మును మెక్కిన పెద్ద తిమింగలాల బాగోతం బయటపడుతుందనే భయం మీ మాటల్లో స్పష్టంగా కనిపిస్తోంది. మీ హయాంలో ఆలయాలపై దాడులు, విగ్రహాల ధ్వంసం వంటి పాపాలను కప్పిపుచ్చుకోవడానికే ఈరోజు సోషల్ మీడియాలో విష ప్రచారం చేస్తున్నారు. శ్రీవాణి నిధులతో ఒక్క ఆలయమైనా నిర్మించిన చరిత్ర మీ వైసీపీ ముఠాకు ఉందా? టికెట్లు కొనుగోలు చేసిన భక్తుల వివరాలను ఎందుకు బహిర్గతం చేయలేదు?. నిధుల లెక్కలు తేల్చమంటే నోరు మెదపని భూమన అండ్ కో.. టీటీడీని మళ్ళీ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతున్న మా ప్రభుత్వాన్ని వేలెత్తి చూపిస్తే ప్రజలు సహించరు. మీలా దోచుకోవడం మా సంస్కృతి కాదు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో శ్రీవాణి నిధులతో వచ్చే రెండేళ్లలో 5,000 ఆలయాలను నిర్మించబోతున్నాం. 2026 నుంచి పూర్తి ఆన్‌లైన్ విధానం ద్వారా దళారీ వ్యవస్థను సమూలంగా నిర్మూలిస్తున్నాము. ముగింపు భూమన .. మీరు చేసిన పాపాలు కడుగుతూ టీటీడీ పవిత్రతను కాపాడటమే మా కూటమి ప్రభుత్వ లక్ష్యం. విచారణకు సిద్ధంగా ఉండండి, స్వామివారి సొమ్మును దోచుకున్న ప్రతి ఒక్కరినీ చట్టం ముందు దోషులుగా నిలబెడతాం



## నేషనల్ పెన్షన్ సిస్టంపై అవగాహన..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

భవిష్యత్ ఆర్థిక భద్రత కోసం నేషనల్ పెన్షన్ సిస్టంపై అవగాహన కల్పించుకోవాలని పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డవలప్‌మెంట్ ఆథారిటీ(పీఎఫ్ఆర్‌డీఏ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఇస్మాయిల్ అన్నారు. శుక్రవారం ఓ హోటల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎంఎస్ఎంఈ పారిశ్రామికవేత్తలు, చిన్న వ్యాపారులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తి తన భవిష్యత్ ఆర్థిక భద్రతపై ముందుగానే ప్రణాళిక రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈ రంగంలో పనిచేస్తున్న వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, అసంఘటిత రంగ కార్మికులకు పదవీ విరమణ అనంతరం స్థిరమైన ఆదాయం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నేషనల్ పెన్షన్ సిస్టమ్ ఒక విశ్వసనీయమైన, దీర్ఘకాలిక పెన్షన్ వేదికగా పనిచేస్తోందని వివరించారు. అలాగే ఎన్‌పీఎస్‌లో ప్రతి నెల చిన్న మొత్తంతోనే పెట్టుబడి ప్రారంభించి, దీర్ఘకాలంలో మంచి పెన్షన్ కార్పస్‌ను సష్టించుకోవచ్చని తెలిపారు. పీఎఫ్ఆర్‌డీఏ పర్యవేక్షణలో పారదర్శకంగా నిధుల నిర్వహణ జరుగుతుందని, ఎన్‌పీఎస్‌ ద్వారా పన్ను ప్రయోజనాలు కూడా లభిస్తాయని వివరించారు. యువత చిన్న వయస్సు నుంచే పొదుపు అలవాటు చేసుకుంటే భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులు తగ్గుతాయని సూచించారు. ఉద్యోగులు మాత్రమే కాకుండా వ్యాపారులు, చిన్న దుకాణదారులు, ఎంఎస్ఎంఈ యజమానులు ఎన్‌పీఎస్‌లో సభ్యత్వం పొందవచ్చునని వివరించారు. తద్వారా కుటుంబ భవిష్యత్తుకు భద్రత కల్పించడంతో పాటు ఆర్థిక క్రమశిక్షణ కూడా పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా పరిశ్రమల కేంద్రం (డీఐసీ) డిప్యూటీ డైరెక్టర్ మురళి, కెనరా బ్యాంక్ ఏజీఎం అశోక్ శర్మ, యూనియన్ బ్యాంక్‌కు లీడ్ బ్యాంక్ మేనేజర్ రవికుమార్, ఎస్‌బిఐ, ఆదిత్య బిర్లా, ఐడిఎఫ్‌సీ, టీఎంబి, కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్ తదితర సంస్థలకు చెందిన పెన్షన్ ఫండ్ మేనేజర్లు పాల్గొన్నారు.



## గాజులమండ్యంలో ఘనంగా మహిళల భద్రత పై అవగాహన

### మహిళల రక్షణే పోలీసుల ప్రథమ కర్తవ్యం

### -మంజునాథ్ రెడ్డి




ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట (రూరల్) మహిళల రక్షణ, భద్రతపై అవగాహన కల్పించే ఉద్దేశంతో మండల పరిధిలోని గాజులమండ్యం గ్రామంలో శివాలయం గుడి ఆవరణ నందు ప్రత్యేక మహిళా భద్రత కార్యక్రమం నిర్వహించారు. రేణిగుంట రూరల్ సీఐ మంజునాథ్ రెడ్డి, ఎస్ఐ హరీష్, మండల వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రూరల్ సీఐ మంజునాథ్ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా విపత్కర పరిస్థితి ఎదురైనప్పుడు అధైర్యపడకుండా పోలీసులను సంప్రదించాలని కోరారు. వేధింపులకు గురయ్యే మహిళలు తక్షణ సహాయం కోసం ప్రభుత్వం అందిస్తున్న టోల్ ఫ్రీ నెంబర్లను, దిశ యాప్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. అలాగే మీ మీ పరిసరాలలో ఎవరైనా గంజాయి తీసుకున్న విక్రయిస్తున్న తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఎస్ఐ హరీష్ మాట్లాడుతూ, గ్రామాల్లో మహిళల భద్రతకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తమ దృష్టికి తీసుకురావచ్చని, శాంతిభద్రతల పరిరక్షణలో మహిళల పాత్ర కూడా ముఖ్యమైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జువ్వల ధనంజయ రెడ్డి, స్థానిక మహిళా పోలీసు సిబ్బంది, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గాజులమండ్యం గ్రామ పరిసర ప్రాంతాల మహిళలు పాల్గొన్నారు.



## రీ సర్వే అనంతరం ఎటువంటి తప్పులు జరగకుండా పారదర్శకంగా రీ సర్వే పూర్తి చేయాలి -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:

గ్రామాలలో జరిగే రీ సర్వే అనంతరం ఎటువంటి తప్పులు జరగకుండా పారదర్శకంగా రీ సర్వే పూర్తి చేయాలని, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబందితఅధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు పలమనేరు నియోజకవర్గానికి సంబందించిన పెద్దపంజాని, గంగవరం, బైరెడ్డిపల్లి, వీకోట, పలమనేర్ వివిధ మండలాలలో గ్రామాలకు సంబంధించిన రి సర్వే పై సమీక్షించారు, అనంతరం పెద్దపంజాణి మండలంలోని వీరప్పపల్లి, గనకొండ, బొమ్మరాజుపల్లి, కొల్లత్తురు, నెలపల్లి గ్రామాలకు సంబందించిన రీ సర్వే అమలు పై జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ రాజేంద్రన్, పలమనేరు ఆర్. డి. ఓ భవానీ, సర్వేయర్ డి. డి జయరాజ్, మండల సర్వేయర్లు, వి. ఆర్. ఓ లు తదితరులతో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల లోని భూ సమస్యలు పరిష్కరించడశీ లో మండల సర్వేయర్లు, వి ఆర్ ఓ లు ప్రముఖ పాత్ర పోషించాలని ఆదేశించారు. ఈ కేవైసీ యాప్ ద్వారా తప్పనిసరిగా చేయాలని గ్రామ సర్వేయర్లకు ఆదేశించారు. గ్రామాలలో రాజకీయాలు పక్కన పెట్టి పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. పలమనేరు డివిజన్ నందు ప్రతి ఒక సర్వే నెంబర్లపై సమగ్రంగా అవగాహన కలిగి ఉండాలని పలమనేర్ ఆర్ డి ఓ, మరియు డి ఐ ఓ ఎస్ ఆదేశించారు, వివిధ గ్రామాలలో జరిగే రీసెర్వే కార్యక్రమం ఆర్డీవో పర్యవేక్షణ కలిగి ఉండాలని ఆదేశించారు.వి. ఆర్. ఓ లాగిన్ సర్వేయర్ లాగిన్ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని ఆదేశించారు. గ్రామములో డి కె టి ల్యాండ్ ఎంత ఉన్నది పట్టా ల్యాండ్ ఎంత ఉన్నది. వంకలు పరంబోకులు తనికీలు చేపట్టి సమగ్ర నివేదికలు సిద్ధం చేసుకోవాలని విలేజ్ సర్వేయర్ లను ఆదేశించారు. సర్వే నిర్వహించు గ్రామములో సర్వే చేసేటప్పుడు ఆయా రైతులకు నోటీసుల ద్వారా తెలియజేసి వారి ఆధ్వర్యంలో సర్వే నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. ఐ. ఓ. ఎస్ రమణా రెడ్డి, ఏ. డి పుల్లయ్య , ఆయా మండల సర్వేయర్లు రెవెన్యూ డిప్యూటీ తహశీల్దారులు ఆయా గ్రామాలకు సంబందించిన వి. ఆర్. ఓ లు తదితరులు పాల్గొన్నారు.



# మంచి ఆలోచనతో అడుగేయాలి..! నిధులకు కొరత లేదు..!! - జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

### "జలధార జల హారతి - సాగునీటి సంరక్షణ" లో భాగంగా మైదుకూరు మండలం ముదిరెడ్డిపల్లె, శెట్టివారిపల్లె

### చెరువుల అభివృద్ధి పనులకు శ్రీకారం



ప్రజాభూమి ప్రతినిధి,మైదుకూరు

మంచి ఆలోచన, చక్కటి ప్రణాళికతో అడుగు ముందుకేయాలే గానీ.. జిల్లాలో అభివృద్ధి పనులకు ఏ మాత్రం నిధుల కొరత లేదని... జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం "జలధార జల హారతి - సాగునీటి సంరక్షణ" లో భాగంగా స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తోకలిసి మైదుకూరు మండలం శెట్టివారిపల్లె చెరువుకు నీరందించే పనులకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రారంభించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన గ్రామసభలో వారు ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జలమే సంపద... దాన్ని ఎంత పొదుపుగా వినియోగించుకుంటే అంత సంపదను సృష్టించవచ్చన్నారు. నీరు మనందరికీ సర్వస్వమని, నీటిని సంరక్షించుకోడానికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం "నీటి భద్రత-సాగు నీటి సంఘాల బాధ్యత" లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. చెరువుల పునరుద్ధరణ, నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా ఈ కార్యక్రమం చేయపట్టడం జరుగుతోందన్నారు. జిల్లా స్థాయిలో అన్ని శాఖలు సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించాలని.. నీటి వినియోగదారుల సంఘాలు, గ్రామపంచాయతీలు, ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం ఉండాలన్నారు. ఇప్పటికే అన్ని మండలాల్లో చక్కటి ప్రణాళికలతో జలాధార కార్యక్రమం ద్వారా... భూగర్భజలాలను సంరక్షించి.. సాగునీటి కొరతను తీర్చే పనులు జరుగుతున్నాయన్నారు. జలాధార కార్యక్రమంలో భాగంగా.. ముదిరెడ్డిపల్లె అభివృద్ధికి రణాళికలు సిద్ధం చేయడంతో అటు.. శెట్టివారిపల్లె చెరువుకు ఎస్.ఆర్. - 1, 2 కాలువల అనుసంధానం చేసే ప్రక్రియను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ చెరువుకు నీరందితే ఆయకట్టు ప్రాంత రైతులకు ఎలాంటి సాగునీటి కష్టాలు వుండవన్నారు. రైతు ఆలోచనా విధానంలో మార్పు రావాలని సూచించారు. రైతు ఆలోచనలో మార్పు వస్తేనే లాభాల బాటలో నడవగలడన్నారు. రైతులకు వెన్నుదన్నుగా ఉంటూ.. ఆదాయంలో స్థిరత్వాన్ని అందించేవి ఉద్యాన పంటలే అన్నారు. అధిక తక్కువ నీటి ఖర్చుతో అధిక దీర్ఘకాలిక ఆదాయాన్నిచ్చే ఉద్యాన పంటల సాగుపై మొగ్గుచూపాలన్నారు. విద్యా విషయానికి వస్తే.. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా చక్కటి ఫలితాలను అందిస్తున్నాయన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి వారి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాలయాలు అత్యున్నతమైన విద్యనందిస్తూ విద్యార్థులు బంగారు భవిష్యత్తులకు బాటలు వేస్తున్నాయన్నారు. కార్పొరేట్ పాఠశాలల్లో అధిక డబ్బులు వెచ్చించి నష్టపోకుండా స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో గ్రామానికి చెందిన ఉదయశ్రీ జిల్లాలో ద్వితీయ స్థానం సంపాదించి జిల్లాకే గర్వకారణంగా నిలవడం అభినందనీయమన్నారు. ఇలాంటి విద్యా రత్నాలు ప్రభుత్వ పాఠశాలలో ఉండడం గర్వించదగ్గ విషయమన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలో అధికార బలంతో అక్రమాలకు పాల్పడిన వారిని శిక్షించాలి-తెలుగుదేశం పార్టీ నాయకులు



ప్రజాభూమి,పులివెందుల తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వైకాపా హయాంలో పోలీసులు సామాన్య కార్యక ర్తల నుంచి పెద్ద నాయకుల వరకు అందరినీ ఇబ్బందులకు గురిచేశారని,సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినందుకు లేదా ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపినందుకు అక్రమ కేసులు పెట్టి వేధించా రని తెలుగుదేశం పార్టీ నాయకులు అక్కుల గారి విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఉర్దూ అకాడమీ డైరెక్టర్ మహబూబ్ బాషా తో కలసి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ ?2020లో తాను బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ఒక సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టినప్పుడు, అప్పటి సీఐ భాస్కర్ రెడ్డి, ఎస్సై గోపీనాథ్ రెడ్డి లు నన్ను తీవ్రంగా కొట్టి,మానసిక వేదనకు గురిచేశారన్నారు . ఒక చిన్న కౌన్సెలింగ్ ఇచ్చి పంపాల్సిన విషయాన్ని పెద్ద నేరంగా చిత్రించి నన్ను రిమాండ్‌కు పంపారు. ఆ సమయంలో వైకాపా నాయకులు అధికారులు వెనుక ఉండి మమ్మల్ని ఎలా హింసించారో అందరి కీ తెలుసుఅన్నారు .?అలాగే, రైల్వే ఉద్యోగాల పేరుతో మోసపోయిన బాధితులకు న్యాయం చేయాలని కోరినందుకు నాపై కిడ్నాప్ కేసు పెట్టి 40 రోజులు జైల్లో ఉంచారని,ఎంపీ అవినాష్ రెడ్డి పీఏల ఒత్తిడితో అధికారులు ఈ అక్రమాలకు పాల్పడ్డారని వారు గుర్తు చేశారు. పులివెందులలో మహబూబ్ బాషా లాంటి సామాన్యుల స్థలాలను కూడా నకిలీ పత్రాలతో ఆక్రమించుకున్నారు. బాధితులు ఎస్పీకి లేదా కోర్టుకు వెళ్లినా సరైన న్యాయం జరగలేదన్నారు.?రాఘవ రెడ్డి అనే వ్యక్తి అనేక అక్రమాలకు పాల్పడ్డారని,అంబకపల్లి నాగరాజు హత్య కేసులో ఆయన ప్రమేయం ఉన్నా అధికార బలంతో బయట పడడం జరిగిందన్నారు. ఇప్పుడు కూడా అమాయకులైన కార్యకర్తలపై దాడులు చేయిస్తూ, పోలీసు స్టేషన్లలో కూర్చుని అధికారులను ప్రభావితం చేస్తున్నారని, ఇలాంటి వ్యక్తులకు పోలీసు స్టేషన్లలో గౌరవం దక్కడం బాధాకరం అన్నారు.?మా నాయకులు చంద్రబాబు నాయుడు , లోకేష్, రవీంద్రనాథ్ రెడ్డి ల ఫ్లెక్సీలను చింపిన వారిపై కేసులు పెట్టినా పోలీసులు స్పందించడం లేదన్నారు. గత ప్రభుత్వంలో మేము పడిన బాధలు వర్ణనాతీతం అని,ఇకనైనా పోలీసు లు నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నా రు . రాఘవ రెడ్డి అక్రమాలపై మళ్ళీ విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు . ప్రస్తుతం పులివెందులలో శాంతిభద్రతలు మెరుగుపడటం సంతోషకరం, కానీ అక్రమాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించకూ డదని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# మొదటి ఏడాదిలోనే ఓ అండ్ ఎం పనులకు 708 కోట్లు

### జూన్ మొదటి వారం లోగా కాలువల తవ్వకం పనులు పూర్తి చేయాలి-మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాభూమి - విజయవాడ.



ఐదేళ్ల జగన్ అరాచక పాలనలో కాలువల వ్యవస్థ అస్తవ్యస్తమైపోయిందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆవేదన చెందారు. నిర్వహణ పనులు నీటికి వదిలేసారని ఆయన ధ్వజమెత్తారు. ఓఅండ్ఎం పనులు, వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతి పై ఇరిగేషన్ అధికారులతో మంత్రి నిమ్మల రామానాయుడు శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మొదటి సంవత్సరంలోనే రెండు విడతలుగా ఓఅండ్ఎం పనుల కోసం708 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. నేడు కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, పూడికతీత, వంటి అత్యవసర, మరమ్మత్తులు పనుల కోసం 397 కోట్లు కేటాయించా మన్నారు.గత 5ఏళ్ళ వైసిపి పాలనలో కాలువల్లో తూడు,గుర్రపుడెక్క, పూడికతీత వంటి కనీస నిర్వహణ పనులు చేయలేదన్నారు. ఆ కారణంగానే అన్నదాతలకు అపార నష్టం జరిగిందన్నారు. అత్యవసర పనులు కోసం 10లక్షలు దాటితే, కాలయాపన లేకుండా, 7 రోజుల్లోనే షార్ట్ టెండర్లు పిలిచేలా కేబినెట్ ఆమోదించిన విషయాన్ని తెలియజేశారు. మొత్తం 6,502 పనుల్లో 5,943 పనులు సుమారు 91 శాతం సాగు నీటి సంఘాల ద్వారానే పనులు జరుగనున్నాయని వివరించారు. ఖరీఫ్ నాటికి ఓఅండ్ఎం పనులు పూర్తిచేసేలా సిఈ స్థాయి నుండి కిందిస్థాయి అధికారులు వరకు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఓఅండ్ఎం పనులకు సంబందించి, ప్రతి వారం, పనుల వివరాలు, వర్క్ ప్రోగ్రెస్ రిపోర్టు అందించాలని నిమ్మల ఆదేశించారు. జలధారకు, ఓఅండ్ఎం పనులను కూడా సమన్వయం చేసి, భూగర్భ జలాలు పెంచడానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈనెలలో జలధారపై కేంద్ర జలశక్తి మంత్రి సి. ఆర్.పాటిల్, ముఖ్యమంత్రి చంద్రబాబు, కలెక్టర్లు, ఇరిగేషన్ అధికారుతో కాన్ఫరెన్స్ నిర్వహిస్తారన్నారు.ఈ సమీక్ష లో ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శశిభూషణ్, కడా కమిషనర్ ప్రశాంతి, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సి నరసింహమూర్తి, సీఈలు, ఎస్ ఈలు, ఈఈ లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 50 ఏళ్ల భోజరాజపురం రహదారి కల నెరవేర్చిన మంత్రి కొండపల్లి

- రాజకీయాలకు అతీతంగా భోజరాజపురం గ్రామానికి బీటీ రోడ్డు నిర్మించిన మంత్రి
- ఐదు దశాబ్దాలగా తమ గ్రామానికి రహదారి లేదంటూ ఎన్నికలు బహిష్కరించిన గ్రామస్తులు
- రహదారిని నిర్మించిన తర్వాతే గ్రామంలో అడుగుపెడతానని శపథం చేసిన మంత్రి కొండపల్లి
- శపథం మేరకు హామీని నెరవేర్చి నేడు రోడ్డును ప్రారంభించిన మంత్రి
- దశాబ్దాల కళను నెరవేర్చిన మంత్రి కొండపల్లికి ఘన స్వాగతం పలికిన భోజరాజపురం గ్రామస్తులు

ప్రజాభూమి -విజయనగరం



గజపతినగరం నియోజకవర్గం దత్తిరాజేరు మండలంలో భోజరాజపురం గ్రామస్తుల దశాబ్దాల కలను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ నెరవేర్చారు. గత ఐదు దశాబ్దాలకు పైగా ఈ గ్రామానికి రాహదారి సౌకర్యం లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. గ్రామంలో 250 మందికి పైగా జనాభా ఉంటారు. చిన్న గ్రామం కదా ? ఇక్కడ అభివృద్ధి చేస్తే ఎంత... చేయకపోతే ఎంత ? అన్న నిర్లక్ష్యంతో ఈ ప్రాంతంలో ఏళ్ల నుంచి ఎన్నికవుతున్న ప్రజాప్రతినిధులు అందరూ గ్రామంపై పూర్తిగా శీతకన్ను వేశారు. ప్రతి అసెంబ్లీ ఎన్నికలకు ఎమ్మెల్యే అభ్యర్థులు ఈ గ్రామానికి రావడం రహదారి సౌకర్యం కల్పిస్తామని హామీ ఇవ్వడం, శంకుస్థాపన చేయడం... రహదారి కలగానే మిగిలిపోవడం ఆనవాయితీగా వస్తోంది. గత సాధారణ ఎన్నికలకు ముందు సైతం గ్రామస్తులు తమకు రహదారి సౌకర్యం ఐదు దశాబ్దాలుగా లేదంటూ.. పోలింగ్ బహిష్కరిస్తామని చెప్పి ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. చివరికి నాడు ఓ ఎమ్మెల్యే అభ్యర్థిగా కొండపల్లి సైతం తాను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పిస్తానని మాట ఇచ్చారు. నేడు ఆ మాటను నిలబెట్టుకుంటూ రు. 2 కోట్లతో ఈ రహదారి నిర్మాణం పూర్తిచేసి శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు. కొండపల్లి గెలిచి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గారు దృష్టిలో ఈ రహదారి సమస్య పెట్టడంతో పాటు పదే పదే ఫాలోప్ చేస్తూ పట్టువదలని విక్రమార్కుడిలా రహదారి నిర్మాణం పూర్తి చేశారు. రాజకీయాలకు అతీతంగా మంత్రి ఈ పని చేయడం పట్ల గ్రామంలో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. రహదారి నిర్మించిన తర్వాతే గ్రామంలో అడుగుపెడతానని శపథం చేసిన మంత్రి రహదారి ప్రారంభోత్సవానికి వెళ్లగా గ్రామస్తులు మేళతాళాలతో భారీగా స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. ఐదు దశాబ్దాల తమ కలను మంత్రి శ్రీనివాసుడు నెరవేర్చారని.. ఇలాంటి పట్టుదల ఉన్న నాయకుడిని ఇన్నేళ్లలో తాము ఎప్పుడూ చూడలేదంటూ గ్రామస్తులు ప్రశంసలు కురిపించారు. 50 ఏళ్లుగా రహదారి లేక గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులు, ఆవేదన చూశాకే ఈ గ్రామానికి రహదారి నిర్మించాలని నిర్ణయించుకున్నానని.. ఈ రోజు ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టకుని భోజరాజపురానికి రోడ్డు వేయించడం సంతృప్తిగా ఉందని మంత్రి తెలిపారు.

# జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాలు

### - జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి

ప్రజాభూమి ప్రతినిధి,కడప : వైఎస్సార్ కడప జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల కమీషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జూన్ 5 నుంచి 14 వరకు సిబ్బందికి శిక్షణ, ముద్రణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జూన్ 15 నుంచి జూలై 14 వరకు బీఎల్ఓలు ఇంటింటి సర్వే చేపడతారని తెలిపారు. జూలై 21న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు చెప్పారు. అలాగే జూలై 21 నుంచి ఆగస్టు 20 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ జరుగుతుందని, సెప్టెంబర్ 18 వరకు వాటి పరిష్కారం పూర్తి చేస్తామని వెల్లడించారు. తుది ఓటరు జాబితాను సెప్టెంబర్ 22న ప్రచురిస్తామని తెలిపారు. అర్హత తేదీల ప్రకారం 01-07-2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తిచేసుకున్న యువత ఓటరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో సూచించారు

# నేడు ప్రతిభావంతులైన విద్యార్థులకు ఘన సన్మానం

ప్రజాభూమి,పులివెందుల

నియోజకవర్గంలో విద్యార్థుల భవిష్యత్తును వెలిగించే గొప్ప కార్యక్రమం జరగబోతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ 10వ తరగతిలో అత్యుత్త మ ప్రతిభ కనబరిచిన 162 మంది విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమం నేడు శనివారం ఉదయం 9 గంటల 30 నిమిషాలకు స్థానిక పాత సత్రం బడి పాఠశాలలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమంలో భూమిరెడ్డి ఉమాదేవి చేతుల మీదుగా ప్రతిభావం తులైన 162 మంది విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నారు. కావున ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ వర్గాలు తెలియజేశారు.

# క్షయవ్యాధి నిర్మూలనకు సమైక్యంగా కృషి చేద్దాం

### -వైద్యాధికారి కిరణ్మయి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రజలను పట్టిపీడిస్తున్న క్షయ వ్యాధి నిర్మూలనకు సమైక్యంగా కృషి చేద్దామని వైద్యాధికారి కిరణ్మయి పిలుపునిచ్చారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం లక్ష్మీపురం ఆరోగ్య కేంద్ర పరిధిలోని శ్రీకంఠాపురంలో "టీబీ ముక్త్ భారత్ అభియాన్"లో భాగంగా క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మొబైల్ ఎక్స్ రే మెషిన్ ద్వారా 112 మందికి ఎక్స్ రేలు తీసి టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం గురించి తెలియజేస్తూ వ్యాధిని ముందస్తుగా గుర్తించి సకాలంలో చికిత్స అందిస్తూ సమాజ భాగస్వామ్యం ద్వారా వ్యాధిని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యమని పేర్కొన్నారు. రోగనిర్ధారణ తర్వాత నిక్షయ్ పోర్టల్ ద్వారా పర్యవేక్షణ, సమాజ భాగస్వామ్యం ద్వారా ఆరోగ్య కర పౌష్టిక ఆహారం అందిచడం, నిక్షయ్ మిత్రల తోడ్పాటు ద్వారా వ్యాధిని అంతం చేయడానికి అందరూ సహకరించాలన్నారు. ఆరోగ్యకర ఆహారం, శుభ్రమైన పరిసరం, క్షయ రహిత సమాజానికి నాందిగా తెలిపారు. క్షయ వ్యాధిని జయించి దేశాన్ని రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ గిరీష్ కుమార్, వైద్య సిబ్బంది ముస్తఫా, క్షయనివారణ విభాగం సూపర్ వైజర్లు గౌస్ పీర్, రవికుమార్ తోపాటు ఆరోగ్య కార్యకర్తలు పద్మలీల, గౌసియా, తిమ్మక్క, ఎర్రమ్మ, ఆశాకార్యకర్తలు కల్పన, జబీనా, బీబీజాన్, అనిత, రూపావతి తదితరులు పాల్గొన్నారు.

# గోమాతల పరిరక్షణలో దాతల సహకారం ప్రశంసనీయం : టిటిడి జేఈవో డా. ఎ. శరత్



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

టిటిడి ఎస్వీ గోశాలకు భక్తులు, దాతలు విరాళంగా అందించిన 180 లారీల ఎండుగడ్డిని అకాల వర్షాల నుండి రక్షించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని టిటిడి జేఈవో (వైద్యం - విద్య) డా. ఎ. శరత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అధికారులతో కలిసి ఎస్వీ గోశాలను పరిశీలించిన ఆయన, గోవుల సంరక్షణ, ఎండుగడ్డి నిల్వలు, మౌలిక సదుపాయాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గోమాతల సేవలో భాగంగా ఎండుగడ్డి దానాన్ని అందించిన టిటిడి బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ, నెహ్రూ ఫౌండేషన్, శ్రీనివాస సేవా ట్రస్ట్ ఛైర్మన్ టి. సత్య నారాయణలను జేఈవో ప్రత్యేకంగా అభినం దించారు. గోసంరక్షణ మహోన్నతమైన ధార్మిక సేవ అని పేర్కొంటూ,



గోవుల పరిరక్షణకు మరింత మంది దాతలు ముందుకు వస్తే టిటిడి సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు.గోశాలకు దానంగా వచ్చిన ఎండుగడ్డిని శాస్త్రీయ విధానంలో విభజించి నిల్వ చేయాలని, వర్షాల ప్రభావం లేకుండా టార్పాలిన్ కవర్లతో భద్రపరచాలని అధికారులకు సూచించారు. గోవులకు ఎటువంటి ఆహార కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు.టిటిడి ఆధ్వర్యంలో స్వదేశీ ఆవుల జన్యు పరిరక్షణ, అభివృద్ధి లక్ష్యంగా నిర్మాణంలో ఉన్న "సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్"లో పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జేఈవో సూచించారు. సెంటర్ పూర్తయిన అనంతరం పాలు ఇచ్చే ఆవుల సంఖ్య, భవిష్యత్తులో అవసరమయ్యే పాల ఉత్పత్తి సామర్థ్యం, పాలు సేకరణ, నెయ్యి తయారీ, పెరుగు--మజ్జిగ పంపిణీ, మానవ వనరుల వినియోగం తదితర అంశాలపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పూర్తయితే ప్రతి షెడ్లో 250 ఆవుల సామర్థ్యంతో గోవులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించవచ్చని తెలిపారు. అలాగే గోవుల మేటర్నిటీ షెడ్, ఆధునిక మిల్కింగ్ పార్లర్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

# వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

### - ఎస్సై లు తిరుపాల్ నాయక్, తాహీర్ హుసేన్

ప్రజాభూమి, వేంపల్లె

వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనం నడపాలని ఎస్సై లు తిరుపాల్ నాయక్, తాహీర్ హుసేన్ లు తెలిపారు. ఈ మేరకు వారు తమ సిబ్బందితో కలిసి శుక్రవారం స్థానిక పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో వాహనాల తనిఖీ నిర్వహించారు. లైసెన్స్ లేని వారికి, ఇన్సూరెన్సు లేని వాహనాలకు, హెల్మెట్ లేని వారికి జరిమానాలు విధించారు. అనంతరం వారు మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరూ లైసెన్స్ తో పాటు హెల్మెట్ కూడా తప్పనిసరిగా ధరించి వాహనం నడపాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుం దని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా



హెల్మెట్ ధరించడంతో పాటు అవసరమైన పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రజలు తమ ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. అలాగే మైనర్లు వాహనాలు నడపకూడదని, అతివేగం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై లు స్పష్టం చేశారు.

# బందరు అభివృద్ధికి జనసేన-కూటమి శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలి:ఎంపీ వల్లభనేని బాలశౌరి

**బందరు ఎంపీ కార్యాలయంలో డివిజన్ ఇంచార్జిలతో కీలక సమావేశం**

**పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్, జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం (బందరు) పట్టణ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, కూటమి ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జనసేన పార్టీ డివిజన్ ఇంచార్జిలు మరియు నాయకులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని మచిలీ పట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి పిలుపునిచ్చారు.స్థానిక బందరు ఎంపీ కార్యా లయంలో డీసీఎంఎస్ చైర్మన్ మరియు మచిలీ పట్నం జనసేన పార్టీ ఇన్చార్జ్ బండి రామకృష్ణతో కలిసి ఎంపీ బాలశౌరి జనసేన పార్టీ డివిజన్ ఇంచార్జిలతో ఒక ముఖ్యమైన సమీక్షా సమావే శాన్ని నిర్వహించారు.పట్టణ అభివృద్ధిపై సుదీర్ఘ చర్చఈ సమా వేశంలో బందరు పట్టణంలోని అన్ని డివిజన్లలో ఉన్న స్థానిక సమస్యలు, తాగునీరు, డ్రైనేజీ, రహదారుల పరిస్థితి మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రతి డివిజన్ ఇంచార్జ్ తమ పరిధిలోని సమస్యలను ఎంపీ మరియు జనసేన ఇంచార్జ్ దృష్టికి తీసుకెళ్లారు.సమావేశంలో ఎంపీ వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బందరు రూపు రేఖలు మార్చడానికి కట్టుబడి ఉంది. బందరు పోర్ట్, మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం. ఇందులో జనసేన నాయకుల, డివిజన్ ఇంచార్జిల పాత్ర అత్యంత కీలకం. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలిజనసేన శ్రేణుల్లో ఉత్సాహండీసీఎంఎస్ చైర్మన్, మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్చార్జ్ బండి రామకృష్ణ మాట్లాడుతూ, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా, ఎంపీ బాలశౌరి సహకారంతో బందరు నియోజకవ ర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా జనసేన సైనికులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బందరు పట్టణ జనసేన పార్టీ డివిజన్ ఇంచార్జిలు, ముఖ్య నాయకులు, జనసేన శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# కర్లపాటి ట్రస్ట్ సహకారంతో ఉన్నత విద్య అభ్యసించి , ఉన్నత ఉద్యోగం సాధించిన చరణ్ దీప్ గుప్తా

**కృతజ్ఞతలు తెలుపుతూ ట్రస్ట్ కు లేఖ రాసిన తల్లి కళ్యాణి**

**సేవే మార్గం సహకారమే ట్రస్ట్ లక్ష్యం అన్న కర్లపాటి ట్రస్ట్ నిర్వాహకులు కర్లపాటి శ్రీనివాసరావు**



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ సహకారం తో చదువును కొనసాగించి ఉన్నత శిఖరాలను అధిరోహించిన విద్యార్థి చరణ్ దీప్ గుప్తా ఎం.ఎస్.సి కంపెనీలో హార్డ్ వేర్ ఇంజనీర్‌గా ఉద్యోగాన్ని సాధిం చారు. సామాజిక సేవలో నిరంతరం ముందుండే కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ మరో అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకుందని ఆ సంస్థ వ్యవస్థాపకులు సామాజిక వేత్త కర్లపాటి వెంకట శ్రీనివాస రావు తెలిపారు. పేద విద్యార్థులకు అండగా నిలిచి, వారి చదువులకు ఆసరా కల్పించాలనే ధ్యేయంతో ట్రస్ట్ చేస్తున్న కృషికి నిదర్శనంగా నేడు చరణ్ దీప్ గుప్తా అనే విద్యార్థి ఘన విజయం అన్నారు. శుక్రవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూచ రణ్ దీప్ గుప్తా అనే విద్యార్థి ఆర్థిక ఇబ్బందుల వల్ల తన పైచదువులను కొనసాగించలేని స్థితిలో ఉన్నప్పుడు, విషయం తెలిసి కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ అతనికి చేయూతనిచ్చింది. బి.టెక్ పూర్తి చేయడానికి అవసరమైన పూర్తి ఆర్థిక సహాయాన్ని దాతల ద్వారా అందించి, అతనికి అండగా నిలిచింది. ట్రస్ట్ అందించిన ఈ ప్రోత్సా హంతో చరణ్ దీప్ తన చదువును విజయవంతంగా పూర్తి చేసి, నేడు ప్రతిష్టాత్మకమైన ఒక మల్టీ నేషనల్ కంపెనీ లో ఉద్యోగాన్ని సంపాదించాడని తెలిపారు. ఈ సందర్భంగా చరణ్ దీప్ గుప్తా మరియు అతని తల్లి కళ్యాణి లు ట్రస్ట్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియచేస్తూ పంపిన కృతజ్ఞతా లేఖను ప్రెస్ కి అంద జేశారు. "తమ కష్ట కాలంలో అండగా నిలిచి, చదువుకు ఆసరా ఇచ్చిన కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్‌కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాము" అని వారు తమ లేఖలో భావో ద్వేగంతో పేర్కొన్నారు.ట్రస్ట్ ప్రతినిధి కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ.. "ఒక విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగి, తన కుటుంబాన్ని ఆదుకునే స్థితికి రావడం మా ట్రస్ట్‌కు దక్కిన అతిపెద్ద గౌరవం అన్నారు . భవిష్యత్తులో కూడా పేద విద్యార్థులకు ఇలాంటి సహాయ సహకారాలు అందిస్తాం" అనితెలిపారు.

# పెద్ద తుమ్మిడి స్మశాన వాటికను ఆదర్శంగా తీర్చిదిద్దాలి : కలెక్టర్

**రూ. లక్షల సొంత నిధులతో ముందుకు వచ్చిన ప్రవాసాంధ్రుడు వీరంకి నరసింహస్వామి**

**సమస్యలపై తక్షణమే స్పందించిన కలెక్టర్.. పీఆర్ ఎస్ఈతో ఫోన్లో సంభాషణ**

**దహన వేదిక నిర్మాణ పనులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



పెడన/ప్రజాభూమి ప్రతినిధి

స్మశాన వాటికల అభివృద్ధికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. శుక్రవారం పెడన మండల కేంద్రంలో నిర్వహించిన 'మీకోసం' ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం ఆయన బంటుమిల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా కలెక్టర్ పెద్ద తుమ్మిడి గ్రామంలో నిర్మాణంలో ఉన్న 'ఆఖరి మజిలీ' స్మశాన వాటికను స్వయంగా పరిశీలించారు. ప్రస్తుతం అక్కడ జరుగుతున్న ప్రహరీ గోడ, రెండు ప్రధాన ద్వారాలు, దహన వేదిక నిర్మాణ పనుల పురోగతిని కన్సల్టెంట్ ఇంజనీర్ బసవేశ్వర బా బు కలెక్టర్‌కు వివరించారు.ప్రవాసాంధ్రుని ఉదారత – గ్రామస్తుల హర్షంగతంలో స్మశాన వాటి కకు వెళ్లే మార్గమంతా కంపచెట్లతో నిండిపోయి తీవ్ర ఇబ్బందులు పడేవారమని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన, ప్రస్తుతం ఆస్ట్రియాలో హెచ్ఆర్ కన్సల్టెంట్‌గా స్థిరపడిన వీరంకి నరసింహస్వామి తన సొంత నిధులతో స్మశాన వాటికను నిర్మించేందుకు ముందుకు రావడం పట్ల ఆయన సమీప బంధువు వీరంకి రమేష్, గ్రామస్తులు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యలపై కలెక్టర్ తక్షణ స్పందనప్రధాన రహదారి నుండి స్మశాన వాటిక వరకు 5 కిలోమీటర్ల మేర నూతన రహదారిని నిర్మించాలని, వర్షపు నీరు నిలవకుండా మట్టితో మెరక చేయాలని గ్రామస్తులు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తక్షణమే స్పం దించారు. పర్యటన స్థలం నుంచే పంచాయతీరాజ్ ఎస్.ఇ. రమణరావుతో సెల్‌ఫోన్ ద్వారా మా ట్లాడి, రహదారి నిర్మాణానికి వెంటనే తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.స్మశాన వాటికను ఎంతో ప్రశాంతమైన ప్రదేశంగా తీర్చిదిద్దాలని, ఆకర్షణీయమైన రంగులు వేయడంతో పాటు, లోపలి భాగంలో త్వరితగతిన మెరక పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనం తరం దహ న వేదిక నిర్మాణ పనులను కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ పర్యటనలో బంటు మిల్లి తహసిల్దారు పూర్ణచంద్రరావు, ఎంపీడీవో శివప్రసాద్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, మజిలీ ప్రచారకర్త భువనరాజుతో పాటు పలువురు అధికారులు, గ్రామ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోలీస్ బ్యాడ్మింటన్ పోటీల్లో కృష్ణాజిల్లాకు రజత పతకం

**డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ రెడ్డి అద్భుత ప్రతిభ.. జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణం**

**ఇన్‌స్పెక్టర్‌ను ప్రత్యేకంగా అభినందించిన జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విద్యాసాగర్ నాయుడు**



మచిలీపట్నం/ క్రైమ్ ప్రజాభూమి ప్రతినిధి

జాతీయ స్థాయిలో నిర్వహించిన పోలీస్ బ్యాడ్మింటన్ పోటీల్లో కృష్ణాజిల్లాకు చెందిన జిల్లా క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (డీసీఆర్‌బీ) ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ రెడ్డి అద్భుత ప్రతిభ చాటి రజత పతకం (వెండి పతకం) సాధించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో నగరంలో నిర్వహించిన రెండవ ఆల్ ఇండియా పోలీస్ బ్యాడ్మింటన్ క్లస్టర్ టోర్నమెంట్ పోటీల్లో ఆయన పాల్గొని, దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారుల గట్టి పోటీని తట్టుకుని ఈ ఘనత సాధించారు.ఈ ప్రతిష్టాత్మక పోటీల్లో లక్ష్మణ రెడ్డి తన క్రీడా నైపుణ్యం, క్రమశిక్షణ, పోరాట పటిమతో మెరిసి ఈ విజయాన్ని అందుకోవడం కృష్ణాజిల్లా పోలీస్ శాఖకే ఎంతో గర్వించదగిన అంశంగా నిలిచింది.ఇన్‌స్పెక్టర్‌కు పోలీస్ సూపరింటెండెంట్ ప్రశంసలుజాతీయ స్థాయిలో రజత పతకం సాధించి జిల్లాకు తిరిగి వచ్చిన ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ రెడ్డిని కృష్ణాజిల్లా పోలీస్ సూపరింటెం డెంట్ (ఎస్పీ) విద్యాసాగర్ నాయుడు ప్రత్యేకంగా కలిసి అభినందించారు. విధి నిర్వహణలోనే కాకుండా క్రీడల్లోనూ అసాధారణ ప్రతిభ కనబరిచి జిల్లా పోలీస్ శాఖకు దేశ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకువచ్చారని లక్ష్మణ రెడ్డిని ఆయన కొనియాడారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూపోలీస్ అధికారులు, సిబ్బంది తమ విధి నిర్వహణ ఒత్తిడిని అధిగమించడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉత్సాహాన్ని పెంపొందించుకోవడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయి. మన జిల్లాకు చెందిన అధికారి జాతీయ స్థాయిలో రజత పతకం సాధించడం ఎంతో గర్వకారణం. ఈ విజయం జిల్లాలోని యువ పోలీస్ సిబ్బందికి ఎంతగానో స్ఫూర్తినిస్తుంది.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది మరియు పలువురు పోలీస్ అధికారులు పాల్గొని లక్ష్మణ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావును కలిసిన టీడీపీ నేత కొత్త నాగబాబు

**పార్టీ సంస్థాగత బలోపేతం, నియోజక వర్గ పరిస్థితులపై సుదీర్ఘ చర్చ**

**పదవుల భర్తీలో 'సోషల్ ఇంజనీరింగ్' లోపాలను సరిదిద్దాలని విజ్ఞప్తి**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ (ఏలూరు, నర్సాపురం, రాజమండ్రి పార్లమెంట్ నియోజక వర్గాలు), మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావును ఉమ్మడి కృష్ణా జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, టీడీపీ మాజీ రాష్ట్ర కార్యదర్శి, కైకలూరు నియోజకవర్గ ముఖ్య నేత కొత్త నాగేంద్ర కుమార్ (నాగబాబు) శుక్రవారం మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు నూతన బాధ్యతల పట్ల శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.ఈ భేటీలో జోన్ కో-ఆర్డినే టర్‌గా సుదీర్ఘ రాజకీయ అవగాహన కలిగిన పత్తిపాటి పుల్లారావుతో ఏలూరు జిల్లాలో పార్టీ ప్రస్తుత పరిస్థితులు, కైకలూరు నియోజకవర్గంలో పార్టీ అంతర్గత విషయాలపై కొత్త నాగబాబు సుదీర్ఘంగా చర్చించారు. భవిష్యత్తులో పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేం దుకు తీసుకోవాల్సిన చర్యలను ఆయనకు వివరించారు.అధినాయకత్వం దృష్టికి 'సోషల్ ఇంజనీరింగ్' లోపాలు: ముఖ్యంగా పార్టీ పదవుల భర్తీ ప్రక్రియలో 'సోషల్ ఇంజనీరింగ్' (సామాజిక సమీకరణాల) పరంగా జరిగిన కొన్ని లోపాలను ఈ సందర్భంగా నాగబాబు కో-ఆర్డినేటర్ దృష్టికి తీసుకెళ్లారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం కష్టపడే అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా, ఈ లోపాలను సరిదిద్దడానికి తగిన సూచనలను అధినాయకత్వానికి అందజేయాలని పత్తిపాటి పుల్లారావుకు కొత్త నాగబాబు విజ్ఞప్తి చేశారు. దీనిపై మాజీ మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.



# ఎంపీ వల్లభనేని బాలశౌరికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ వినతి

**దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా మర్యాదపూర్వక భేటీ**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరే షన్ దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమంలో భాగం గా శుక్రవారం మచిలీపట్నం పార్లమెంట్ సభ్యు లు వల్లభనేని బాలశౌరిని ఫెడరేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ సిబ్బంది ఎదుర్కొంటున్న పలు దీర్ఘకాలిక సమస్యలపై ఎంపీ బాలశౌరికి ఒక సమగ్రమైన వినతి పత్రాన్ని అందజేశారు. తమ న్యాయపరమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తగిన చొరవ చూపాలని ఈ సందర్భంగా వారు ఎంపీని కోరారు.ఎంపీ బాలశౌరి సానుకూల స్పందనబ్యాంక్ ఉద్యోగుల నుంచి వినతి పత్రం అందుకున్న ఎంపీ వల్లభనేని బాలశౌరి వారి సమస్యలపై సానుకూలంగా స్పందించారు. బ్యాంక్ సిబ్బంది పడుతున్న ఇబ్బందులను, వారి డిమాండ్లను కేంద్ర ప్రభుత్వంలోని సంబంధిత ఆర్థిక శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ ప్రతినిధులు ఎల్. సుబ్రహ్మణ్యం, ఎస్. ఝాన్సీ, వాసుదేవ్, కే.డీ. శ్రీచరణ్, బీ. శశాంక్, వై. కృష్ణయ్య మరియు ఇతర ముఖ్య నేతలు, బ్యాంక్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దివిసీమ చిరకాల స్వప్నం.. మచిలీపట్నం-రేపల్లె రైల్వే లైన్

**డీపీఆర్ పూర్తి.. కేంద్ర కేబినెట్ ఆమోదమే తరువాయి: ఎంపీ వల్లభనేని బాలశౌరి**

**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవతో వేగవంత మైన ప్రక్రియ**

**కృష్ణా నదిపై భారీ బ్రిడ్జ్.. 47.5 కిలోమీటర్ల పొడవు, 6 స్టేషన్లు, 24 ఆధునిక వంతెనలు**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

దశాబ్దాలుగా దివిసీమ ప్రాంత ప్రజలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న మచిలీపట్నం–రేపల్లె రైల్వే లైన్ ప్రాజెక్టు సాకారం దిశగా అడుగులు వేస్తోందని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (DPR), మ్యాప్, మరియు సర్వే పనులు విజయవంతంగా పూర్తయ్యాయని, త్వరలోనే దీనిని కేంద్ర కేబినెట్ ముందుకు తీసుకెళ్లి తుది ఆమోదం పొందేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వ సమిష్టి కృషి.. ఈ ప్రాజెక్టు తొలి అడుగుల నుంచి నేడు రెండో దశకు చేరుకోవడానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన కృషి అమోఘమని ఎంపీ బాలశౌరి పేర్కొన్నారు. గతంలోనే పవన్ కళ్యాణ్ కేంద్ర రైల్వే మంత్రితో మాట్లాడి ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించారని, ఇందుకోసం దివిసీమ ప్రజలంతా ఆయనకు రుణపడి ఉంటారని అన్నారు. అలాగే, ఇటీవల జరిగిన సమావేశంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు స మక్షం లో కూడా ఈ అంశాన్ని ప్రస్తావించగా, సీఎం చంద్రబాబు సైతం ఈ ప్రాజెక్టును కేంద్ర రైల్వే శాఖ దృష్టికి తీసుకెళ్తున్నారని బాలశౌరి వెల్లడించారు.రూట్ మ్యాప్.. ప్రతిపాదిత ప్రాంతాలు ఇవేసర్వే ప్రకారం ఈ కొత్త రైల్వే లైన్ పశ్చిమ నందమూరు ప్రాంతం నుంచి ప్రారం భమై.. మట్ల మీదుగా అక్కిలిపట్నం, అక్కడి నుంచి రేపల్లె వరకు అనుసంధానించబడుతుం ది. ఈ ప్రాజెక్టులో భాగంగా కృష్ణా నదిపై ఒక భారీ రైల్వే బ్రిడ్జ్ నిర్మాణం కానుంది.మొత్తం పొడవు దాదాపు 47.5 కిలోమీటర్లు.పాత కృష్ణా – గుంటూరు జిల్లాల మధ్య వారధి.రైల్వే స్టేషన్లు: 6 కొత్త స్టేషన్ల ఏర్పాటు.24 ఆధునిక బ్రిడ్జిల నిర్మాణం.లబ్ధి పొందే ప్రధాన ప్రాంతాలు ఎర్రపాలెం, మాగి నిగడ్డ, రాముడుగడ్డ, మూకజీ వి, తల్లపల్లి, మాదేరు, రుద్రవరం, పెనుమూడి.విజయవాడ జంక్షన్‌పై తగ్గనున్న భారం.. ప్రయాణ దూరం కట్ప్రస్తుతం మచిలీపట్నం నుంచి చెన్నై లేదా తిరుపతి వైపు వెళ్లాలంటే గుడివాడ–విజయవాడ–తెనాలి–బాపట్ల మీదు గా పెద్ద చు ట్టుప్రయాణం చేయాల్సి వస్తోంది. కానీ, ఈ కొత్త లైన్ ద్వారా రేపల్లె–బాపట్ల కనెక్టివిటీ ఏర్పడి ప్రయాణ దూరం మరియు సమయం గణనీయంగా తగ్గుతుంది. తిరుపతి, చెన్నై వెళ్లే భక్తు లకు, ప్రయాణికులకు ఇది ఎంతో సౌకర్యవంతంగా మారు తుంది.దీనితో పాటు, దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే విజయవాడ జంక్షన్ రైల్వే స్టేషన్‌పై ట్రాఫిక్ భారం భారీగా తగ్గనుంది. విశాఖపట్నం వైపు నుంచి వచ్చే గూడ్స్ రైళ్లను, కొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ కొత్త మార్గం గుండా డైవర్ట్ చేసే అవకాశం ఉం టుందని ఎంపీ బాలశౌరి వివరించారు. ఈ అంశాన్ని తాను ఇప్పటికే పార్లమెంట్‌లో కూడా ప్రస్తావించినట్లు ఆయన గుర్తుచేశారు.పోర్ట్ అభివృ ద్ధికి సరికొత్త ఊతంమచిలీపట్నం పోర్ట్ (బందరు పోర్ట్) కార్గో రవాణా ప్రారంభమైన తర్వాత ఈ రైల్వే మార్గం ప్రాధాన్యత మరింత రెట్టింపు కానుంది. వేల కోట్ల రూపాయల వ్యయంతో కేంద్ర స్థాయిలో త్వరలోనే ఈ ప్రాజెక్టుకు లభించనున్న ఆమోదం దివిసీమ ప్రాంత ఆర్థిక, పారిశ్రామిక రంగాన్నే మార్చేయబోతోందని ఎంపీ బాలశౌరి ఆశాభావం వ్యక్తం చేశారు ఈ ప్రెస్ మీట్ లోడిసిఎంఎస్ చైర్మన్, మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ, జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎక్కడా లేని విద్యుత్, మంచినీటి కోతలు మచిలీపట్నంలోనే ఎందుకు



**15 ఏళ్లుగా మారని బందరు ప్రజల కష్టాలు లంకిశెట్టి బాలాజీ ఆవేదన**

**సీఎం, డిప్యూటీ సీఎం, మున్సిపల్ శాఖ మంత్రులకు ఫ్యాక్స్ ద్వారా ఫిర్యాదు**

**రోజు విడిచి రోజు 40 నిమిషాలే నీటి సరఫరా.. ఉదయాన్నే గంటపాటు కరెంట్ కట్**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా గత 15 సంవత్సరాలుగా మచిలీపట్నం నగరంలో ఉదయం పూట గంటసేపు విద్యుత్ కోతలు విధించడం, రోజు విడిచి రోజు కేవలం 40 నిమిషాలు మాత్రమే మంచినీరు సరఫరా చేస్తుండటంతో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్య క్షులు లంకిశెట్టి బాలాజీ ధ్వజమెత్తారు. ఈ దీర్ఘకాలిక సమస్యలపై ఆయన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మున్సిప ల్ శాఖ మంత్రి పి. నారాయణలకు శుక్రవారం ఫ్యాక్స్ ద్వారా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.శుక్రవారం మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో లంకిశెట్టి బాలా జీ మాట్లాడుతూ, నగరంలో పాలకులు, అధికా రులు మారుతున్నా ప్రజల తలరాతలు మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.నెలం తా పన్ను వసూలు.. 15 రోజులే నీటి సరఫరానగర కార్పొరేషన్ అధికారులు ప్రజల నుంచి ప్రతి నెల 30 రోజులకు సరిపడా మంచినీటి పన్ను వసూలు చేస్తున్నారని, కానీ వాస్తవానికి నెలకు 15 రోజులు మాత్రమే, అది కూడా రోజు విడిచి రోజు కేవలం 40 నిమిషాలే నీరిస్తూ ప్రజలను వంచిస్తున్నారని బాలాజీ ఆరో పించారు. కమిషనర్లు, కలెక్టర్లు మారు తున్నా ఈ నీటి అవస్థలపై గానీ, ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు విధిస్తున్న అప్రకటిత విద్యుత్ కోతలపై గానీ నివారణ చర్య లు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని విమర్శిం చారు.బాలాజీ లేవ నెత్తిన ప్రధానాంశాలు: సరిపోని తరకటూరు ట్యాంక్: 40 సంవత్సరాల క్రితం అప్పటి ఎమ్మెల్యే పేర్ని కృష్ణమూర్తి ఏర్పాటు చేసిన తరకటూరు మంచినీటి స్టోరేజ్ ట్యాంక్ నేటి నగర జనాభా అవసరాలకు ఏమాత్రం సరిపోవడం లేదు. మళ్లింపుతో అన్యా యం: తరకటూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుండి పెడన మరియు మచిలీపట్నం రూరల్ ప్రాంతాలకు కూడా నీటిని సరఫరా చేయడం వల్లే బందరు నగర ప్రజలు నీటి కొరతకు, విద్యుత్ కోతలకు బలవుతున్నారు. రాజకీయాలకే సమయం: నాయకులకు వ్యక్తిగత రాజకీయాలకే సమయం సరిపోతోంది కానీ, ప్రజల ప్రాథమిక అవసరాలు తీర్చే నాయకుడే కరువయ్యారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఈ సమస్యలపై పెదవి విప్పకపోవడం శోచనీయం. పోర్టు కంటే ముందే నీటి సమస్య తీర్చాలి: బందరు పోర్టును అభివృద్ధి పరచడానికి కంటే ముందే, ఇక్కడి స్థానిక ప్రజల తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.సీఎం, డిప్యూటీ సీఎంలకు డిమాండ్లు..మచిలీపట్నం ప్రజల దశాబ్దాల కష్టాలను పరిగణనలోకి తీసుకుని ముఖ్య మంత్రి, ఉప ముఖ్యమంత్రి తక్షణమే జోక్యం చేసుకోవాలని లంకిశెట్టి బాలాజీ డిమాండ్ చేశారు.గత 15 ఏళ్లుగా ఉదయం 6 నుండి 7 గంటల వరకు విధిస్తున్న విద్యుత్ కోతలను తక్షణమే రద్దు చేయాలి.ప్రజల నుంచి వసూలు చేసే 30 రోజుల పన్నుకు గాను, నెలలో అన్ని రోజులూ మంచినీరు అందించేలా మున్సిపల్ అధికారులను ఆదేశించాలి.మచిలీపట్నంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తక్షణమే అదనపు వాటర్ స్టోరేజ్ ట్యాంకును (సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్) ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

అవనిగడ్డ / మోపిదేవి ప్రజాభూమి ప్రతినిధి

రోడ్డు ప్రమాదంలో యువకుడు తీవ్ర గాయాలతో మృతి చెందిన ఘటన మోపిదేవి మండల పరిధిలోని పెదప్రోలు పంచాయతీలో గల కప్తానుపాలెం వద్ద జాతీయ రహదారిపై చోటుచేసుకుంది.సేకరించిన వివరాల మేరకు పచ్చా ర్లంక గ్రామానికి చెందిన కొప్పుల అరవింద్ ఏసీ మెకానిక్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తన వృత్తిలో భాగంగా శుక్రవారం మోపిదేవి వైపు నుంచి చల్లపల్లి వెళుతున్నాడు. ఈ నేప థ్యంలో అవనిగడ్డ నుండి విజయవాడ వెళుతున్న ఆర్టీసీ కరకట్ట బస్సును కప్తానుపాలెం వద్ద కొప్పుల అరవింద్ క్రాస్ చేసే పరిస్థితులలో ఎదురుగా వస్తున్న మరో వాహనాన్ని తన ద్విచక్ర వాహనంతో ఢీకొన్నాడు. ఈ రెండు వాహనాలు కలిసి అవనిగడ్డ నుండి మొవ్వ కోర్టుకు వెళుతున్న ప్రభుత్వ న్యాయవాది బొప్పన సుబ్రహ్మణ్యేశ్వర రావు కారును ఢీకొట్టాయి. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణి స్తున్న కొప్పుల అరవింద్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. న్యాయవాది సుబ్రహ్మణ్యేశ్వరరావు కారులో ఎయిర్ బెలూన్స్ ఓపెన్ కావడంతో, సుబ్రహ్మణ్యేశ్వరరావుకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. సంఘటనా స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది మృతుడు అరవింద్ మరణించినట్లు నిర్ధారించారు. కాగా న్యాయవాది సుబ్రహ్మణ్యంను చికిత్స నిమిత్తం చల్లపల్లి ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు.మోపిదేవి ఎస్ఐ పామర్తి గౌతమ్ కుమార్ ఘటన స్థలాన్ని పరిశీలించి, వివరాలుసేకరించారు.22 సంవత్సరాలు గల అరవింద్ ఆకస్మికంగా మృతి చెందడంతో, కుటుంబ సభ్యులు, బంధువుల రోదనతో ఘటనా స్థలం కన్నీటి సంద్రం అయింది.ఇదే ప్రదేశంలో ఇప్పటి వరకు పలు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. పోలీసు అధికారులు ప్రమాద జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నా, జాతీయ రహదారి అధికారుల సహకారం లేకపోవడంతో ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయంటూ గ్రామస్తులు, వాహనదారులు వాపోతున్నారు.






Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

# ప్రజాభూమి

## జనరల్ 13

శనివారం 16, మే 2026


## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

శనివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2 గం"ల వరకు ఎంపి ట్రాన్స్ కో గొల్లపాలెం పరిధి లో గల 132 కేవీ లైన్ల మరమత్తుల భాగంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ .ఉదయభాస్కర్ పేర్కొన్నారు. ఈ మేరకు విషయాన్ని ఆయన శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.కాజులూరు,కరప ,తాళ్లరేవు,పెదపూడి మండల్లో గల సంపర సబ్ స్టేషన్ పరిధి లో గల గ్రామములకు , ఇండస్ట్రియల్ , ఆక్వా సర్వీసులకు అవసరాన్నిబట్టి అత్యవరస పరిస్థితిలో సరఫరా నిలిపివేయుదురని పేర్కొన్నారు.కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఉదయ భాస్కర్ పేర్కొన్నారు

## ఘనంగా ఎమ్మెల్యే బండారు జన్మదిన వేడుకలు

- దివ్యాంగులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ
- మదర్ థెరిసా ఆశ్రమంలో సేవా కార్యక్రమాలు.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలోని ర్యాలి గ్రామంలో కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ర్యాలి గ్రామ టీడీపీ అధ్యక్షులు పెండం వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామంలోని పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను నిర్వహించి కేక్ కట్ చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలకు కేక్ పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్ పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం ఊబలంకలోని మదర్ థెరిసా మనో వికాస కేంద్రం ను సందర్శించిన నాయకులు అక్కడ ఉన్న మానసిక వికలాంగులు, దివ్యాంగులకు భోజనాలు అందజేశారు. వారికి స్వయంగా భోజనం వడ్డన చేసి, వారి చేత ఎమ్మెల్యే జన్మదిన కేక్ కట్ చేయించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. గ్రామాభివృద్ధి, రహదారుల అభివృద్ధి, తాగునీటి సదుపాయాలు, సంక్షేమ పథకాల అమలులో ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆయన ప్రత్యేకత అని తెలిపారు. ఎమ్మెల్యే సత్యానందరావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మద్దూరి సుబ్బారావు, పాలంగి రవిచంద్ర, మెర్ల నాగేశ్వరరావు, గుడెల్ల నాగేంద్ర, గార్లపాటి గోపి, గూడపాటి శ్రీను, మద్దూరు సత్యనారాయణ, నామల శ్రీను, బందెల శ్రీను, మండపాక సత్తిబాబు, షేక్ గౌస్, రామకృష్ణ, రమేష్, అత్తిలి వెంకట్ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- 11 ఎంఎస్ఎంఈ యూనిట్లకు రూ. 71.86 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాల జారీకి కమిటీ ఆమోదం
- జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పారదర్శకంగా త్వరితగతిన అనుమతులు మంజూరుకు చర్యలు.
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్





ప్రజాభూమి బ్యూరో – కాకినాడ

జిల్లాలో వివిధ నియోజకవర్గ స్థాయిలో చేపట్టిన ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులు వేగవంతం చేసి నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ(డీఐఈపీసీ) సమావేశం జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. అధ్యక్షతన జరిగింది. ఏక గవక్ష విధానం క్రింద గడచిన త్రైమాస కాలంలో అందిన ధరఖాస్తుల పరిష్కారం, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి వివిధ రాయితీల మంజూరు, ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ల నిర్మాణ పురోగతి వంటి అంశాలపై జిల్లా కలెక్టర్.. పరిశ్రమలు, ఫ్యాక్టరీస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, గ్రౌండ్ వాటర్, అగ్నిమాపక, ఏపీఐఐసీ, ట్రాన్స్పోర్ట్ తదితర శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో గత త్రైమాస కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతులు కోరుతూ మొత్తం 175 దరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానంలో ఆయా శాఖల ద్వారా 151 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మిగిలిన 24 దరఖాస్తులు వివిధ శాఖల వద్ద పరిశీలనలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. పరిశీలనలో ఉన్న దరఖాస్తులు అన్నిటిపైన నిర్థిష్ట గడువు లోపు తగిన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు నుంచి అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) ప్రోత్సాహం కొరకు పెట్టుబడి రాయితీ, పావలవడ్డీ, విద్యుత్, తదితర రాయితీల క్రింద జిల్లాలో ఉత్పాదన, సేవా రంగాల్లోని 11 యూనిట్లకు సుమారుగా రూ. 71,86,191 విలువైన రాయితీ ప్రయోజనాల జారీకి కమిటీ ఆమోదించిందన్నారు. జిల్లాలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ నిర్మాణ పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, నిర్దేశించిన గడువులోపు నిర్మాణాలకు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ) కింద రుణాల మంజూరుకు 2026–27 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం జిల్లా లక్ష్యం, విధి విధానాలు ఖరారు చేయాల్సి ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్.గణపతి ఏడీ ఎస్.విజయ్ కుమార్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎ.రమణా రెడ్డి, గ్రౌండ్ వాటర్ డీడీ రాధాకృష్ణ, జిల్లా అగ్నిమాపక అధికారి సీహెచ్. కృపావరం, డీటీసీ ఎన్.శ్రీధర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ సీహెచ్ఎస్వి ప్రసాద్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇతర శాఖల జిల్లా అధికారులు, పరిశ్రమల శాఖ సిబ్బంది మరియు వివిధ అసోసియేషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్‌క్యూఏఎస్ సేవలపై వైద్య సిబ్బందికి శిక్షణ



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో శుక్రవారం నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్‌క్యూఏఎస్) కార్యక్రమం పై వైద్య సిబ్బందికి ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఏలూరు నుండి వచ్చిన దుర్గాప్రసాద్ పాల్గొని పీహెచ్‌సీ సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు నాణ్యమైన వైద్య సేవల అమలు విధానాలపై అవగాహన కల్పించారు.అవుట్‌పేషెంట్, ఇన్‌పేషెంట్, ప్రసూతి సేవలు, ప్రయోగశాల పరీక్షలు, ఫీల్డ్ వర్క్, ఫార్మసీ సేవలు తదితర విభాగాల్లో రోగులకు అందించాల్సిన సేవల ప్రమాణాలు, నిర్వహణ విధానాలు, రికార్డు సంరక్షణ, సేవల మెరుగుదలపై వివరించారు. ప్రభుత్వ ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించేందుకు ఎన్‌క్యూఏఎస్ ప్రమాణాలు కీలకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జగన్‌మోహన్‌రావు, డాక్టర్ టీనా, హెచ్ఏఎస్ రమణ, శంకర్‌తో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లాడి కృష్ణారావు విజయం పట్ల అన్నవరం పాదయాత్ర



ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ

బి.సి.ల పక్షపాతి అయిన మల్లాడి కృష్ణరావు ఆరు సార్లు ఎమ్మెల్యే గాను, నాలుగు సార్లు మంత్రిగా బాధ్యతలు చేపట్టే నేడు యానాం వస్తు న్న సందర్భంగా అన్నవరం శ్రీవీరవెంకట సత్యనారాయణస్వామి వారిని దర్శించుకునేందుకు బి.సి. సంఘాల తరపున పాద యాత్రను నిర్వహించినట్లు బి.సి. జె.ఎ.సి. రాష్ట్ర అధ్యక్షులు చొల్లం గి వేణుగోపాల్, 93 బి.సి. కులాల ఐక్య వేధిక రాష్ట్ర అధ్యక్షులు మాకిరెడ్డి భాస్కరగణేష్ బాబు తెలిపారు. కాకినాడ భానుగుడి సెంటర్లోగల శ్రీభానులింగేశ్వరస్వామివారి ఆలయం వద్ద బి.సి సంఘాల నాయకులు చొల్లంగి వేణుగోపాల్, మాకిరెడ్డి భాస్కర గణేష్ బాబు, నక్కా కిషోర్, పొన్నగంటి సత్యనారాయణ, ఇతర నాయకులు స్వామివారిని దర్శించుకుని కొబ్బరి కాయలు కొట్టి పాద యాత్రను ప్రారంబించారు. ఈసందర్భంగా చొల్లంగి వేణుగోపాల్, మాకిరెడ్డి భాస్కరగణేష్ బాబు, మల్లాడి రాజు, షేక్ అమీర్ జానీ మాట్లాడుతూ బి.సి.ల పక్షపాతి యానాం ఎమ్మెల్యేగా 6 సార్లు గెలిచిన మల్లాడి కృష్ణరావు గెలిచిన సందర్భంగా అన్నవరం పాదయాత్రను నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర కార్యదర్శి నక్కా కిషోర్, విశ్వబ్రహ్మణ సంఘం రాష్ట్ర ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సీనియర్ నాయకులు ఆవుపాటి ఉమాశంకర్, అగ్నికుల క్షత్రియ రాష్ట్ర అధ్యక్షులు మల్లాడి రాజు, షేక్ అమీర్ జానీ, శ్రీరామ్, వి.సత్తిబాబు, అగ్నికుల షేరు వీరబాబు, బి.సి. సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## 6నెలలుగా జీతాలు రాక పంచాయతీ సిబ్బంది ఇబ్బందులు

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా వేలాది గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి గత ఆరు నెలలుగా జీతాలు రాక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నెల ఏప్రిల్ 2వ తేదీతో రాష్ట్రవ్యాప్తంగా 13, 321 పంచాయతీలలో సర్పంచులు పదవులు ముగిసిన విషయం తెలిసిందే. వారి స్థానంలో ప్రత్యేక అధికారులను నియమించారు. వారికి చెక్కు పవర్ ఇవ్వడంలో జాప్యం జరుగుతుందని విమర్శలు వెలువెత్తుతున్నాయి. దీంతో సిబ్బందికి జీతాలు ఆలస్యం అవుతుందని, అప్పులు చేసి బ్రతకాల్సి వస్తోందని పలువురు సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చే చెక్ పవర్ కూడా నేరుగా ఇవ్వకుండా డీఎల్పిఒ లాగిన్ ద్వారా జీవితంలు చేసి, నేరుగా సిబ్బంది అకౌంట్లో లోనే వేయాల్సి రావడం, ఇబ్బందికరంగా మారిందని పలువురు అంటున్నారు. ఇక జీతాలు వరకు చెల్లిస్తే, శానిటేషన్, మంచి నీరు, డ్రైనేజ్ నిర్వహణ తదితర బిల్లులు ఇంకా చెల్లించకపోవడంతో పెద్ద ఎత్తున విమర్శలు వెల్లు వెత్తు తున్నాయి.

కొందరు గ్రామ కార్య దర్శి లు కూడా అప్పులు చేసి వడ్డీలకు తెచ్చి, గ్రామ అభివృద్ధి కోసం పెట్టుబడులు పెట్టినా చెల్లింపులకు నోచుకోక పో వడం దురదృష్టకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. కొందరు పెట్టుబడులు పెట్టిన మాజీ సర్పంచులు కూడా గ్రామ కార్యదర్శులు పై ఒత్తిడి తెచ్చి ఇబ్బందులు గురి చేస్తున్నట్లు సమాచారం. దీంతో స్పెషల్ ఆఫీసర్లు వచ్చాక డబ్బులు వస్తాయనుకున్న గ్రామపంచాయతీ పెట్టుబడిదారులు ఆశపై ఆశలపై నీళ్లు చెల్లినట్లు అయింది. కూటమి ప్రభుత్వంలో గ్రామ కార్యదర్శులకు, సిబ్బందికి ఇబ్బందులు తప్పుతాయనుకున్నప్పటికీ ఏమాత్రం తప్ప లేదని మరికొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున గ్రామపంచాయతీలో జీతాలతో పాటు, అన్ని బిల్లులు చెల్లించి ఆదుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడుని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరుతున్నారు.

## మాజీ ఎమ్మెల్సీ అంగర

## సర్ ఆర్థర్ కాటన్ ఆశయాల బాటలో రైతులు నడవాలి

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

రైతాంగమంతా సర్ ఆర్థర్ కాటన్ ఆశయాల బాటలో నడవాలని మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ అన్నారు. పాలకొల్లులో ఇరిగేషన్ ఏఈ కార్యాలయ ప్రాంగణంలో సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సర్ ఆర్థర్ కాటన్ 266వ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అందరు మాట్లాడుతూ ధవలేశ్వరం ప్రాజెక్టు సృష్టికర్త కాటన్ మహాసేయుడని పేర్కొన్నారు. ఆయన చేసిన మేలువల్లనే నేడు ఉభయ గోదావరి జిల్లాలో పాడిపంటలు సస్యశ్యామలంగా మారడంతో పాటు దాహార్తిని తీర్చుకోగలుగుతున్నామన్నారు. జనసేన జిల్లా కార్యదర్శి బోనం చిన బాబు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు, నాగరికత అభివృద్ధి చెందడానికి కాటన్ పుణ్యమే అన్నారు.

పాలకొల్లు డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షులు పెనుమత్స రాంభద్రరాజు మాట్లాడుతూ డెల్టా ప్రాంతంలో ప్రతి ఎకరానికి సాగు నీర్ అంది అధిక దిగుబడులు సాధించడానికి మంత్రి నిమ్మల రామానాయుడు కృషి అని అన్నారు. డెల్టా ఆధునీకరణకు మంత్రి



రామానాయుడు కృషి చేస్తున్నారంటూ ఏఎంసీ మాజీ చైర్మన్ ఉన్నమట్ల కబర్ది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, నాయకులు గండేటి వెంకటేశ్వరరావు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు,పెన్మెత్స రాంభద్రరాజు,ఆరుమిల్లి రామ శ్రీనివాస్, ఇంటి శ్రీరాములు,పులఖండం వీర రాఘవులు,మాతా రత్నం రాజు, జక్కంపూడి కుమార్, పాముల రజనీ కుమార్, దేవళ్ల శ్రీరామ కోటి మోహన్, సెడగం సురేంద్ర, గోపి, చిట్టూరి సీతారామాంజనేయులు, బందెల భాస్కరరావు, కాపిశెట్టి జయరాం, ఇరిగేషన్ డిఈ వెంకటనారాయణ, ఏఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ మంత్రికి విక్రమాదిత్య కృతజ్ఞతలు

– అన్నదేవరపేట రామాలయానికి రూ 80 లక్షలు మంజూరు.



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

స్వగ్రామం అన్నదేవరపేట రామాలయం పునర్నిర్మాణానికి దేవాదాయ శాఖ ద్వారా టీడీపీ యువనేత అల్లూరివిక్రమాదిత్య రూ 80 లక్షలు నిధులు మంజూరు చేయించారు. తాళ్లపూడి మండలంలోని అన్నదేవరపేట గ్రామంలో వంద సంవత్సరాలకు పైగా చరిత్రతో నిత్య ధూపదీప నైవేద్యాలతో వర్ధిల్లే శ్రీ సీతారామస్వామి ఆలయం శిధిలావస్థకు చేరుకోవడంతో పునర్నిరాణం చేపట్టాలని గ్రామస్తులు భావించారు. బాల్యం నుంచి ఆలయంతో విశేష అనుబంధం కలిగిన అల్లూరి విక్రమాదిత్య ఆలయ పునర్నిర్మాణ నిధుల కోసం విశేష కృషి చేసారు. పలుసార్లు దేవాదాయ శాఖామంత్రిని కలిసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదయ శాఖ నుంచి రూ 80 లక్షల రూ నిధులను మంజూరు చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదా య శాఖ మంత్రి వర్యులు ఆనం రామనారాయణ రెడ్డిని స్వయంగా కలిసి విక్రమాదిత్య ధన్యవాదాలు తెలిపారు. అన్నదేవరపేటలో గల వివిధ దేవాలయాల విశిష్టతను వివరించి అభివృద్ధికి సహకరించాలని చేసిన విజ్ఞప్తికి చేసినట్టు మంత్రి సానుకూలంగా స్పందించారని విక్రమాదిత్య తెలిపారు.ఈ కార్యక్రమంలో సీతారామస్వామి ఆలయ అర్చకులు పెద్దింటి శ్యామ్, పెద్దింటి భార్గవ్ పాల్గొన్నారు.

## జిల్లా బిజెపి యువమోర్చా ఉపాధ్యక్షులుగా మల్లిపూడి రాజేష్



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

తాళ్లపూడి మండలం పైడిమెట్ట గ్రామానికి చెందిన మల్లిపూడి రాజేష్ తూర్పుగోదావరి జిల్లా బీజేపీ యువ మోర్చ ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. గతంలో బూత్ అధ్యక్షుడుగా, శక్తి కేంద్ర ప్రముఖ్, మండల ప్రధాన కార్యదర్శిగా,హర్ ఘర్ తిరంగ్ జిల్లా కన్వీనర్ గా, ఆత్మ నిర్భర్ భారత్ జిల్లా కో– కన్వీనర్, ఏక్ పేడ్ మాకే నామ్, గుర్రం జాషువా జయంతి , వాజ్పేయి క్రికెట్ టోర్నమెంట్ నియోజకవర్గం కన్వీనర్గా, అనేక కార్యక్రమాలకు కన్వీనర్ ఙ కో కన్వీనర్ గా రాజేష్ పనిచేశారు. భారతీయ జనతా పార్టీలో కష్టపడే సామాన్య కార్యకర్తకు గుర్తింపు ఉం టుందని తెలిపారు. భారతీయ జనతా పార్టీ తూర్పుగోదావరి జిల్లా యువ మోర్చ ఉపాధ్య క్షులుగా నియమించినందుకు ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి , రాష్ట్ర బిజెపి నాయకులు కోడూరి లక్ష్మీనారాయణ ,జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, రాష్ట్ర యువ మోర్చ ప్రధాన కార్యదర్శి బేతిరెడ్డి ఆదిత్య, జిల్లా యువ మోర్చ అధ్యక్షులు పెరుమాళ్ళ పవన్ కుమార్ తదితరులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కోలంక సొసైటీని సందర్శించిన తూర్పు దిల్టా ప్రాజెక్టు చైర్మన్ మురాల శెట్టి.



ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ కోలంక సొసైటీ భవనాన్ని సందర్శించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన కాజులూరు మండలం కాలంక గ్రామంలో శిధిలావస్థలో ఉన్న కోలంక సొసైటీ భవనాన్ని తొలగించనున్న నేపథ్యంలో సొసైటీ ఆఫీస్ ను కోలంక మెయిన్ రోడ్ లో గల కరూర్ వైశ్య ఏటీఎం సెంటర్ పక్కన బిల్డింగ్ లోకి మార్చటంతో ఈ సొసైటీ బిల్డింగ్ ని గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ సందర్శించి నూతన సొసైటీ భవనం త్వరగా నిర్మించి రైతులకు మరింత మెరుగు అయిన సేవలు అందించాలని ఆయన అన్నారు .నూతన భవనం నిర్మాణం కొరకు తమ సహకారం ఉంటుందని చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ అన్నట్లుగా కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహా నాయుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాజులూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొండా వెంకన్న,కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు, నీటి వియోదారుల సంఘం సభ్యుడు బొండా సముద్రయ్య, కోలంక సొసైటీ ఎకౌంటెంట్ బాలాంత్రపు గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

## మీరు వినే వరకు చెప్తూనే ఉంటాం

–కాకినాడ జిల్లా పోలీసుల వినూత్నంగా అవగాహన



ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ

కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నిబంధనలపై విస్తృత అవగాహన సదస్సులు, ఫుట్పాతుల అక్రమణదారులకు ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. రహదారి భద్రతలో భాగంగా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, అలాగే పాదచారుల హక్కులకు భంగం కలిగిస్తూ ఫుట్పాత్‌లను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. వాహనదారులు, వ్యాపారులలో మార్పు వచ్చేంత వరకు ఈ ప్రచారాన్ని నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. వీటితో పాటు సమాజంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఏ చిన్న సమస్య ఉన్నా తక్షణమే పోలీసులను ఆశ్రయించాలని లేదా శక్తి యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం నింపారు. కొంతమంది వాహనదారులు అక్కడికక్కడే హెల్మెట్లను కొనుగోలు చేసి ధరించారు. జరిమానా సొమ్ముతో హెల్మెట్ కొనుక్కునేందుకు అవకాశం కల్పించిన కాకినాడ జిల్లా పోలీసుల వినూత్న పంథాను నగరవాసులు కొనియాడారు.

ప్రజాభూమి

జనరల్

శనివారం, మే 16, 2026 12

# బందరు అభివృద్ధికి జనసేన-కూటమి శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలి:ఎంపీ వల్లభనేని బాలశౌరి

**బందరు ఎంపీ కార్యాలయంలో డివిజన్ ఇంచార్జిలతో కీలక సమావేశం**

**పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్, జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ**





మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం (బందరు) పట్టణ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, కూటమి ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జనసేన పార్టీ డివిజన్ ఇంచార్జిలు మరియు నాయకులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని మచిలీ పట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి పిలుపునిచ్చారు.స్థానిక బందరు ఎంపీ కార్యా లయంలో డీసీఎంఎస్ చైర్మన్ మరియు మచిలీ పట్నం జనసేన పార్టీ ఇన్చార్జ్ బండి రామకృష్ణతో కలిసి ఎంపీ బాలశౌరి జనసేన పార్టీ డివిజన్ ఇంచార్జిలతో ఒక ముఖ్యమైన సమీక్షా సమావే శాన్ని నిర్వహించారు.పట్టణ అభివృద్ధిపై సుదీర్ఘ చర్చఈ సమా వేశంలో బందరు పట్టణంలోని అన్ని డివిజన్లలో ఉన్న స్థానిక సమస్యలు, తాగునీరు, డ్రైనేజీ, రహదారుల పరిస్థితి మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై సుదీర్ఘంగా చర్చిం చారు. ప్రతి డివిజన్ ఇంచార్జ్ తమ పరిధిలోని సమస్యలను ఎంపీ మరియు జనసేన ఇంచార్జ్ దృష్టికి తీసుకెళ్లారు.సమావేశంలో ఎంపీ వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బందరు రూపు రేఖలు మార్చడానికి కట్టుబడి ఉంది. బందరు పోర్ట్, మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం. ఇందులో జనసేన నాయకుల, డివిజన్ ఇంచార్జిల పాత్ర అత్యంత కీలకం. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలిజనసేన శ్రేణుల్లో ఉత్సాహండీసీఎంఎస్ చైర్మన్, మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్చార్జ్ బండి రామకృష్ణ మాట్లాడుతూ, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా, ఎంపీ బాలశౌరి సహకారంతో బందరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా జనసేన సైనికులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బందరు పట్టణ జనసేన పార్టీ డివిజన్ ఇంచార్జిలు, ముఖ్య నాయకులు, జనసేన శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కర్లపాటి ట్రస్ట్ సహకారంతో ఉన్నత విద్య అభ్యసించి , ఉన్నత ఉద్యోగం సాధించిన చరణ్ దీప్ గుప్తా

**కృతజ్ఞతలు తెలుపుతూ ట్రస్ట్ కు లేఖ రాసిన తల్లి కళ్యాణి**

**సేవే మార్గం సహకారమే ట్రస్ట్ లక్ష్యం అన్న కర్లపాటి ట్రస్ట్ నిర్వాహకులు కర్లపాటి శ్రీనివాసరావు**



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ సహకారం తో చదువును కొనసాగించి ఉన్నత శిఖరాలను అధిరోహించిన విద్యార్థి చరణ్ దీప్ గుప్తా ఎం.ఎన్.సి కంపెనీలో హార్ట్ వేర్ ఇంజనీర్ గా ఉద్యోగాన్ని సాధించారు. సామాజిక సేవలో నిరంతరం ముందుండే కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ మరో అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకుందని ఆ సంస్థ వ్యవస్థాపకులు సామాజిక వేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. పేద విద్యార్థులకు అండగా నిలిచి, వారి చదువులకు ఆసరా కల్పించాలనే ధ్యేయంతో ట్రస్ట్ చేస్తున్న కృషికి నిదర్శనంగా నేడు చరణ్ దీప్ గుప్తా అనే విద్యార్థి ఘన విజయం అన్నారు. శుక్రవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ చరణ్ దీప్ గుప్తా అనే విద్యార్థి ఆర్థిక ఇబ్బందుల వల్ల తన పైచదువులను కొనసాగించలేని స్థితిలో ఉన్నప్పుడు, విషయం తెలిసి కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ అతనికి చేయూతనిచ్చింది. బి.టెక్ పూర్తి చేయడానికి అవసరమైన పూర్తి ఆర్థిక సహాయాన్ని దాతల ద్వారా అందించి, అతనికి అండగా నిలిచింది. ట్రస్ట్ అందించిన ఈ ప్రోత్సాహంతో చరణ్ దీప్ తన చదువును విజయవంతంగా పూర్తి చేసి, నేడు ప్రతిష్టాత్మకమైన ఒక మల్టీ నేషనల్ కంపెనీ లో ఉద్యోగాన్ని సంపాదించాడని తెలిపారు. ఈ సందర్భంగా చరణ్ దీప్ గుప్తా మరియు అతని తల్లి కళ్యాణి లు ట్రస్ట్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియచేస్తూ పంపిన కృతజ్ఞతా లేఖను ప్రెస్ కు అంద జేశారు. "తమ కష్ట కాలంలో అండగా నిలిచి, చదువుకు ఆసరా ఇచ్చిన కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని" అని వారు తమ లేఖలో భావో ద్వేగంతో పేర్కొన్నారు. ట్రస్ట్ ప్రతినిధి కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ.. "ఒక విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగి, తన కుటుంబాన్ని ఆదుకునే స్థితికి రావడం మా ట్రస్ట్ కు దక్కిన అతిపెద్ద గౌరవం అన్నారు . భవిష్యత్తులో కూడా పేద విద్యార్థులకు ఇలాంటి సహాయ సహకారాలు అందిస్తాం" అనితెలిపారు.

# పెద్ద తుమ్మిడి స్మశాన వాటికను ఆదర్శంగా తీర్చిదిద్దాలి : కలెక్టర్

**రూ. లక్షల సొంత నిధులతో ముందుకు వచ్చిన ప్రవాసాంధ్రుడు వీరంకి నరసింహస్వామి**

**సమస్యలపై తక్షణమే స్పందించిన కలెక్టర్.. పీఆర్ ఎస్ఈతో ఫోన్లో సంభాషణ**

**దహన వేదిక నిర్మాణ పనులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



పెడన/ప్రజాభూమి ప్రతినిధి

స్మశాన వాటికల అభివృద్ధికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. శుక్రవారం పెడన మండల కేంద్రంలో నిర్వహించిన 'మీకోసం' ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం ఆయన బంటుమిల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా కలెక్టర్ పెద్ద తుమ్మిడి గ్రామంలో నిర్మాణంలో ఉన్న 'ఆఖరి మజిలీ' స్మశాన వాటికను స్వయంగా పరిశీలించారు. ప్రస్తుతం అక్కడ జరుగుతున్న ప్రహరీ గోడ, రెండు ప్రధాన ద్వారాలు, దహన వేదిక నిర్మాణ పనుల పురోగతిని కన్సల్టెంట్ ఇంజనీర్ బసవేశ్వర బా బు కలెక్టర్‌కు వివరించారు.ప్రవాసాంధ్రుని ఉదారత – గ్రామస్తుల హర్షంగతంలో స్మశాన వాటి కకు వెళ్లే మార్గమంతా కంపచెట్లతో నిండిపోయి తీవ్ర ఇబ్బందులు పడేవారమని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన, ప్రస్తుతం ఆస్ట్రియాలో హెచ్‌ఆర్ కన్సల్టెంట్‌గా స్థిరపడిన వీరంకి నరసింహస్వామి తన సొంత నిధులతో స్మశాన వాటికను నిర్మించేందుకు ముం దుకు రావడం పట్ల ఆయన సమీప బంధువు వీరంకి రమేష్, గ్రామస్తులు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలి పారు. సమస్యలపై కలెక్టర్ తక్షణ స్పందనప్రధాన రహదారి నుండి స్మశాన వాటిక వరకు 5 కిలో మీటర్ల మేర నూతన రహదారిని నిర్మించాలని, వర్షపు నీరు నిలవకుండా మట్టితో మెరక చేయాలని గ్రామస్తులు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తక్షణమే స్పం దించారు. పర్యటన స్థలం నుంచే పంచాయతీరాజ్ ఎస్.ఇ. రమణరావుతో సెల్‌ఫోన్ ద్వారా మా ట్లాడి, రహ దారి నిర్మాణానికి వెంటనే తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.స్మశాన వాటికను ఎంతో ప్రశాం తమైన ప్రదేశంగా తీర్చిదిద్దాలని, ఆకర్షణీయమైన రంగులు వేయడంతో పాటు, లోపలి భాగంలో త్వరితగతిన మెరక పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనం తరం దహ న వేదిక నిర్మాణ పనులను కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ పర్యటనలో బంటు మిల్లి తహ సిల్దారు పూర్ణచంద్రరావు, ఎంపీడీవో శివప్రసాద్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, మజిలీ ప్రచారకర్త భువనరాజుతో పాటు పలువురు అధికారులు, గ్రామ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోలీస్ బ్యాడ్మింటన్ పోటీల్లో కృష్ణాజిల్లాకు రజత పతకం

**డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ రెడ్డి అద్భుత ప్రతిభ.. జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణం**

**ఇన్‌స్పెక్టర్‌ను ప్రత్యేకంగా అభినందించిన జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విద్యాసాగర్ నాయుడు**



మచిలీపట్నం/ క్రైమ్ ప్రజాభూమి ప్రతినిధి

జాతీయ స్థాయిలో నిర్వహించిన పోలీస్ బ్యాడ్మింటన్ పోటీల్లో కృష్ణాజిల్లాకు చెందిన జిల్లా క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (డీసీఆర్‌బీ) ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ రెడ్డి అద్భుత ప్రతిభ చాటి రజత పతకం (వెండి పతకం) సాధించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో నగరంలో నిర్వహించిన రెండవ ఆల్ ఇండియా పోలీస్ బ్యాడ్మింటన్ క్లస్టర్ టోర్నమెంట్ పోటీల్లో ఆయన పాల్గొని, దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారుల గట్టి పోటీని తట్టుకుని ఈ ఘనత సాధించారు.ఈ ప్రతిష్టాత్మక పోటీల్లో లక్ష్మణ రెడ్డి తన క్రీడా నైపుణ్యం, క్రమశిక్షణ, పోరాట పటిమతో మెరిసి ఈ విజయాన్ని అందుకోవడం కృష్ణాజిల్లా పోలీస్ శాఖకే ఎంతో గర్వించదగిన అంశంగా నిలిచింది.ఇన్‌స్పెక్టర్‌కు పోలీస్ సూపరింటెండెంట్ ప్రశంసలుజాతీయ స్థాయిలో రజత పతకం సాధించి జిల్లాకు తిరిగి వచ్చిన ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ రెడ్డిని కృష్ణాజిల్లా పోలీస్ సూపరింటెం డెంట్ (ఎస్పీ) విద్యాసాగర్ నాయుడు ప్రత్యేకంగా కలిసి అభినందించారు. విధి నిర్వహణలోనే కాకుండా క్రీడల్లోనూ అసాధారణ ప్రతిభ కనబరిచి జిల్లా పోలీస్ శాఖకు దేశ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకువచ్చారని లక్ష్మణ రెడ్డిని ఆయన కొనియాడారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూపోలీస్ అధికారులు, సిబ్బంది తమ విధి నిర్వహణ ఒత్తిడిని అధిగమించడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉత్సాహాన్ని పెంపొందించుకోవడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయి. మన జిల్లాకు చెందిన అధికారి జాతీయ స్థాయిలో రజత పతకం సాధించడం ఎంతో గర్వకారణం. ఈ విజయం జిల్లాలోని యువ పోలీస్ సిబ్బందికి ఎంతగానో స్ఫూర్తినిస్తుంది.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది మరియు పలువురు పోలీస్ అధికారులు పాల్గొని లక్ష్మణ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావును కలిసిన టీడీపీ నేత కొత్త నాగబాబు

**పార్టీ సంస్థాగత బలోపేతం, నియోజక వర్గ పరిస్థితులపై సుదీర్ఘ చర్చ**

**పదవుల భర్తీలో 'సోషల్ ఇంజనీరింగ్' లోపాలను సరిదిద్దాలని విజ్ఞప్తి**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ (ఏలూరు, నర్సాపురం, రాజమండ్రి పార్లమెంట్ నియోజక వర్గాలు), మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావును ఉమ్మడి కృష్ణా జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, టీడీపీ మాజీ రాష్ట్ర కార్యదర్శి, కైకలూరు నియోజకవర్గ ముఖ్య నేత కొత్త నాగేంద్ర కుమార్ (నాగబాబు) శుక్రవారం మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు నూతన బాధ్యతల పట్ల శుభాకాంక్షలు, అభినం దనలు తెలియజేశారు.ఈ భేటీలో జోన్ కో-ఆర్డినే టర్‌గా సుదీర్ఘ రాజకీయ అవగాహన కలిగిన పత్తిపాటి పుల్లారావుతో ఏలూరు జిల్లాలో పార్టీ ప్రస్తుత పరిస్థితులు, కైకలూరు నియోజకవ ర్గంలో పార్టీ అంతర్గత విషయాలపై కొత్త నాగ బాబు సుదీర్ఘంగా చర్చించారు. భవిష్యత్తులో పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేం దుకు తీసుకోవాల్సిన చర్యలను ఆయనకు వివరించారు.అధినాయకత్వం దృష్టికి 'సోషల్ ఇంజనీరింగ్' లోపాలు: ముఖ్యంగా పార్టీ పదవుల భర్తీ ప్రక్రియలో 'సోషల్ ఇంజనీరింగ్' (సామాజిక సమీకరణాల) పరంగా జరిగిన కొన్ని లోపాలను ఈ సందర్భంగా నాగబాబు కో-ఆర్డినేటర్ దృష్టికి తీసుకెళ్లారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం కష్టపడే అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా, ఈ లోపాలను సరిదిద్దడానికి తగిన సూచనలను అధినాయకత్వానికి అందజేయాలని పత్తిపాటి పుల్లారావుకు కొత్త నాగబాబు విజ్ఞప్తి చేశారు. దీనిపై మాజీ మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.



# ఎంపీ వల్లభనేని బాలశౌరికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ వినతి

**దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా మర్యాదపూర్వక భేటీ**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరే షన్ దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమంలో భాగం గా శుక్రవారం మచిలీపట్నం పార్లమెంట్ సభ్యు లు వల్లభనేని బాలశౌరిని ఫెడరేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ సిబ్బంది ఎదుర్కొంటున్న పలు దీర్ఘకాలిక సమస్యలపై ఎంపీ బాలశౌరికి ఒక సమగ్రమైన వినతి పత్రాన్ని అందజేశారు. తమ న్యాయపరమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తగిన చొరవ చూపాలని ఈ సందర్భంగా వారు ఎంపీని కోరారు.ఎంపీ బాలశౌరి సానుకూల స్పందనబ్యాంక్ ఉద్యోగుల నుంచి వినతి పత్రం అందుకున్న ఎంపీ వల్లభనేని బాలశౌరి వారి సమస్యలపై సానుకూలంగా స్పందించారు. బ్యాంక్ సిబ్బంది పడుతున్న ఇబ్బందులను, వారి డిమాండ్లను కేంద్ర ప్రభుత్వంలోని సంబంధిత ఆర్థిక శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ ప్రతినిధులు ఎల్. సుబ్రహ్మణ్యం, ఎస్. ఝాన్సీ, వాసుదేవ్, కే.డీ. శ్రీచరణ్, బి. శశాంక్, వై. కృష్ణయ్య మరియు ఇతర ముఖ్య నేతలు, బ్యాంక్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దివిసీమ చిరకాల స్వప్నం.. మచిలీపట్నం-రేపల్లె రైల్వే లైన్

**డీపీఆర్ పూర్తి.. కేంద్ర కేబినెట్ ఆమోదమే తరువాయి: ఎంపీ వల్లభనేని బాలశౌరి**

**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవతో వేగవంత మైన ప్రక్రియ**

**కృష్ణా నదిపై భారీ బ్రిడ్జ్.. 47.5 కిలోమీటర్ల పొడవు, 6 స్టేషన్లు, 24 ఆధునిక వంతెనలు**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

దశాబ్దాలుగా దివిసీమ ప్రాంత ప్రజలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న మచిలీపట్నం–రేపల్లె రైల్వే లైన్ ప్రాజెక్టు సాకారం దిశగా అడుగులు వేస్తోందని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (DPR), మ్యాప్, మరియు సర్వే పనులు విజయవం తంగా పూర్తయ్యాయని, త్వరలోనే దీనిని కేంద్ర కేబినెట్ ముందుకు తీసుకెళ్లి తుది ఆమోదం పొందేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వ సమిష్టి కృషి.. ఈ ప్రాజెక్టు తొలి అడుగుల నుంచి నేడు రెండో దశకు చేరుకోవడానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన కృషి అమోఘమని ఎంపీ బాల శౌరి పేర్కొన్నారు. గతంలోనే పవన్ కళ్యాణ్ కేంద్ర రైల్వే మంత్రితో మాట్లాడి ఈ ప్రాజెక్టు ప్రాధా న్యతను వివరించారని, ఇందుకోసం దివిసీమ ప్రజలంతా ఆయనకు రుణపడి ఉంటారని అన్నా రు. అలాగే, ఇటీవల జరిగిన సమావేశంలో ము ఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు స మ క్షం లో కూడా ఈ అంశాన్ని ప్రస్తావించగా, సీ ఎం చంద్రబాబు సైతం ఈ ప్రాజెక్టును కేంద్ర రైల్వే శాఖ దృష్టికి తీసుకెళ్తున్నారని బాలశౌరి వెల్ల డించారు.రూట్ మ్యాప్.. ప్రతిపాదిత ప్రాంతాలు ఇవేసర్వే ప్రకారం ఈ కొత్త రైల్వే లైన్ పశ్చిమ నందమూరు ప్రాంతం నుంచి ప్రారం భమై.. మ ట్ల మీదుగా అక్కిలిపట్నం, అక్కడి నుంచి రేపల్లె వరకు అనుసంధానించబడుతుం ది. ఈ ప్రాజె క్టులో భాగంగా కృష్ణా నదిపై ఒక భారీ రైల్వే బ్రిడ్జ్ నిర్మాణం కానుంది.మొత్తం పొడవు దాదాపు 47.5 కిలోమీటర్లు.పాత కృష్ణా – గుంటూరు జి ల్లాల మధ్య వారధి.రైల్వే స్టేషన్లు: 6 కొత్త స్టేషన్ల ఏర్పాటు.24 ఆధునిక బ్రిడ్జిల నిర్మాణం.లబ్ధి పొందే ప్రధాన ప్రాంతాలు ఎర్రపాలెం, మాగి నిగడ్డ, రాముడుగడ్డ, మూకజీ వి, తల్లపల్లి, మాదే రు, రుద్రవరం, పెనుమూడి.విజయవాడ జంక్షన్ పై తగ్గనున్న భారం.. ప్రయాణ దూరం కట్ప్ర స్తుతం మచిలీపట్నం నుంచి చెన్నై లేదా తిరుపతి వైపు వెళ్లాలంటే గుడివాడ–విజయ వాడ–తెనాలి–బాపట్ల మీదు గా పెద్ద చు ట్టుప్రయాణం చేయాల్సి వస్తోం ది. కానీ, ఈ కొత్త లైన్ ద్వారా రేపల్లె–బాపట్ల కనెక్టివిటీ ఏర్పడి ప్రయాణ దూరం మరియు సమయం గణనీయంగా తగ్గుతుంది. తిరుపతి, చెన్నై వెళ్లే భక్తు లకు, ప్రయాణికులకు ఇది ఎంతో సౌకర్యవంతంగా మారు తుంది.దీనితో పాటు, దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే విజయవాడ జంక్షన్ రైల్వే స్టేషన్‌పై ట్రాఫిక్ భారం భారీగా తగ్గనుంది. విశాఖపట్నం వైపు నుంచి వచ్చే గూడ్స్ రైళ్లను, కొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ కొత్త మార్గం గుండా డైవర్ట్ చేసే అవకాశం ఉం టుందని ఎంపీ బాలశౌరి వివరించారు. ఈ అం శాన్ని తాను ఇప్పటికే పార్లమెంట్‌లో కూడా ప్రస్తావించినట్లు ఆయన గుర్తుచేశారు.పోర్ట్ అభి వృ ద్ధికి సరికొత్త ఊతంమచిలీపట్నం పోర్ట్ (బం దరు పోర్ట్) కార్గో రవాణా ప్రారంభమైన తర్వాత ఈ రైల్వే మార్గం ప్రాధాన్యత మరింత రెట్టింపు కానుంది. వేల కోట్ల రూపాయల వ్యయంతో కేంద్ర స్థాయిలో త్వరలోనే ఈ ప్రాజెక్టుకు లభించనున్న ఆమోదం దివిసీమ ప్రాంత ఆర్థిక, పారిశ్రామిక రంగాన్నే మార్చేయబోతోందని ఎంపీ బాలశౌరి ఆశాభావం వ్యక్తం చేశారు ఈ ప్రెస్ మీట్ లోడిసిఎంఎస్ చైర్మన్, మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ, జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎక్కడా లేని విద్యుత్, మంచినీటి కోతలు మచిలీపట్నంలోనే ఎందుకు



**15 ఏళ్లుగా మారని బందరు ప్రజల కష్టాలు లంకిశెట్టి బాలాజీ ఆవేదన**

**సీఎం, డిప్యూటీ సీఎం, మున్సిపల్ శాఖ మంత్రులకు ఫ్యాక్స్ ద్వారా ఫిర్యాదు**

**రోజు విడిచి రోజు 40 నిమిషాలే నీటి సరఫరా.. ఉదయాన్నే గంటపాటు కరెంట్ కట్**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా గత 15 సంవత్సరాలుగా మచిలీపట్నం నగరంలో ఉద యం పూట గంటసేపు విద్యుత్ కోతలు విధిం చడం, రోజు విడిచి రోజు కేవలం 40 నిమిషాలు మాత్రమే మంచినీరు సరఫరా చేస్తుండటంతో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మచిలీపట్నం బార్ అసోసియే షన్ మాజీ అధ్య క్షులు లంకిశెట్టి బాలాజీ ధ్వజమెత్తారు. ఈ దీర్ఘకాలిక సమస్యలపై ఆయన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మున్సిప ల్ శాఖ మంత్రి పి. నారాయ ణలకు శుక్రవారం ఫ్యాక్స్ ద్వారా లిఖితపూర్వ కంగా ఫిర్యాదు చేశారు.శుక్రవారం మచిలీప ట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో లంకిశెట్టి బాలా జీ మాట్లాడుతూ, నగ రంలో పాలకులు, అధికా రులు మారుతున్నా ప్రజల తలరాతలు మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.నెలం తా పన్ను వసూలు.. 15 రోజులే నీటి సరఫరానగర కార్పొరేషన్ అధికారులు ప్రజల నుంచి ప్రతి నెల 30 రోజులకు సరిపడా మంచినీటి పన్ను వసూలు చేస్తున్నారని, కానీ వాస్తవానికి నెలకు 15 రోజులు మాత్రమే, అది కూడా రోజు విడిచి రోజు కేవలం 40 నిమిషాలే నీరిస్తూ ప్రజలను వంచిస్తున్నారని బాలాజీ ఆరో పించారు. కమిష నర్లు, కలెక్టర్లు మారు తున్నా ఈ నీటి అవస్థలపై గానీ, ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు విధిస్తున్న అప్రకటిత విద్యుత్ కోతలపై గానీ నివారణ చర్య లు తీసుకోకపో వడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని విమర్శిం చారు.బాలాజీ లేవ నెత్తిన ప్రధా నాంశాలు: సరిపోని తరకటూరు ట్యాంక్: 40 సంవత్సరాల క్రితం అప్పటి ఎమ్మెల్యే పేర్ని కృష్ణమూర్తి ఏర్పాటు చేసిన తరకటూరు మంచినీటి స్టోరేజ్ ట్యాంక్ నేటి నగర జనాభా అవసరాలకు ఏమాత్రం సరిపోవడం లేదు. మళ్లింపుతో అన్యా యం: తరకటూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుండి పెడన మరియు మచి లీపట్నం రూరల్ ప్రాంతాలకు కూడా నీటిని సర ఫరా చేయడం వల్లే బందరు నగర ప్రజలు నీటి కొరతకు, విద్యుత్ కోతలకు బలవుతున్నారు. రాజకీయాలకే సమయం: నాయకులకు వ్యక్తిగ త రాజకీయాలకే సమయం సరిపోతోంది కానీ, ప్రజల ప్రాథమిక అవసరాలు తీర్చే నాయకుడే కరువయ్యారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఈ సమస్యలపై పెదవి విప్పకపోవడం శోచనీయం. పోర్టు కంటే ముందే నీటి సమస్య తీర్చాలి: బందరు పోర్టును అభివృద్ధి పరచడానికి కంటే ముందే, ఇక్కడి స్థానిక ప్రజల తాగునీటి సమ స్యను శాశ్వతంగా పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.సీఎం, డిప్యూటీ సీఎంలకు డిమాండ్లు..మచిలీపట్నం ప్రజల దశాబ్దాల కష్టాలను పరిగణనలోకి తీసుకుని ముఖ్య మంత్రి, ఉప ముఖ్యమంత్రి తక్షణమే జోక్యం చేసుకోవాలని లంకిశెట్టి బాలాజీ డిమాండ్ చేశారు.గత 15 ఏళ్లుగా ఉదయం 6 నుండి 7 గంటల వరకు విధిస్తున్న విద్యుత్ కోతలను తక్షణమే రద్దు చేయాలి.ప్రజల నుంచి వసూలు చేసే 30 రోజుల పన్నుకు గాను, నెలలో అన్ని రోజులూ మంచినీరు అందించేలా మున్సిపల్ అధికారులను ఆదేశించాలి.మచిలీపట్నంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తక్షణమే అదనపు వాటర్ స్టోరేజ్ ట్యాంకును (సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్) ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

అవనిగడ్డ / మోపిదేవి ప్రజాభూమి ప్రతినిధి

రోడ్డు ప్రమాదంలో యువకుడు తీవ్ర గాయాలతో మృతి చెందిన ఘటన మోపిదేవి మండల పరిధిలోని పెదప్రోలు పంచాయతీలో గల కప్తానుపాలెం వద్ద జాతీయ రహదారిపై చోటుచేసుకుంది.సేకరించిన వివరాల మేరకు పచ్చా ర్లంక గ్రామానికి చెందిన కొప్పుల అరవింద్ ఏసీ మెకానిక్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తన వృత్తిలో భాగంగా శుక్రవారం మోపిదేవి వైపు నుంచి చల్లపల్లి వెళుతున్నాడు. ఈ నేప థ్యంలో అవనిగడ్డ నుండి విజయవాడ వెళుతున్న ఆర్టీసీ కరకట్ట బస్సును కప్తానుపాలెం వద్ద కొప్పుల అరవింద్ క్రాస్ చేసే పరిస్థితులలో ఎదురుగా వస్తున్న మరో వాహనాన్ని తన ద్విచక్ర వాహనంతో ఢీకొన్నాడు. ఈ రెండు వాహనాలు కలిసి అవనిగడ్డ నుండి మొవ్వ కోర్టుకు వెళుతున్న ప్రభుత్వ న్యాయవాది బొప్పన సుబ్రహ్మణ్యేశ్వర రావు కారును ఢీకొట్టాయి. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణి స్తున్న కొప్పుల అరవింద్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. న్యాయవాది సుబ్రహ్మణ్యేశ్వరరావు కారులో ఎయిర్ బెలూన్స్ ఓపెన్ కావడంతో, సుబ్రహ్మణ్యేశ్వరరావుకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. సంఘటనా స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది మృతుడు అరవింద్ మరణించినట్లు నిర్ధారించారు. కాగా న్యాయవాది సుబ్రహ్మణ్యంను చికిత్స నిమిత్తం చల్లపల్లి ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు.మోపిదేవి ఎస్ఐ పామర్తి గౌతమ్ కుమార్ ఘటన స్థలాన్ని పరిశీలించి, వివరాలుసేక రించారు.22 సంవత్సరాలు గల అరవింద్ ఆకస్మికంగా మృతి చెందడంతో, కుటుంబ సభ్యులు, బంధువుల రోదనతో ఘటనా స్థలం కన్నీటి సంద్రం అయింది.ఇదే ప్రదేశంలో ఇప్పటి వరకు పలు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. పోలీసు అధికారులు ప్రమాద జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నా, జాతీయ రహదారి అధికారుల సహకారం లేకపోవ దంతో ప్రమాదాలు తరచూ జరుగు తున్నాయంటూ గ్రామస్తులు, వాహనదారులు వాపోతున్నారు.





Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677